fb.com/vaartha Digital
epaper.vaartha.com
WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, , Srikakulam

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

1-11-2025
శనివారం
సంపుటి: 31
సంచిక: 270
పేజీలు: 10+4
వెల: 6.50



శుక్రవారం సర్దార్ పటేల్ జయంతి సందర్భంగా గుజరాత్ కేవడియాలోని స్టాట్యూ ఆఫ్ యూనిటీ వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తున్న ప్రధాని మోడీ

## శత్రువుల ఇళ్లలోకి చొరబడి కొడతాం

### పాక్‌కు ప్రధాని మోడీ హెచ్చరిక

2లో


## పొలాల నుంచి వరద తోడండి

### శాటిలైట్ చిత్రాలతో గుర్తించి 24గంటల్లో పూర్తి కార్యాచరణ

### ఆస్తి నష్టంపై కేంద్రానికి ప్రాథమిక నివేదిక

### తుఫాన్ విధుల్లో ప్రతిభ చూపిన 100 మందికి సన్మానం

### టెలికాన్ఫరెన్స్‌లో అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశం



**విజయవాడ, అక్టోబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** మొంథా తుఫాన్‌తో రైతులు నష్టపోకుండా రాష్ట్రంలో నీట మునిగిన పంట పొలాలను యుద్ధప్రాతిపదికన కాపాడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. తుఫాన్ తదనంతర చర్యలపై శుక్రవారం ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. శాటిలైట్ చిత్రాల ఆధారంగా ఎక్కడెక్కడ పొలాలు నీట మునిగాయో గుర్తించి శనివారం కల్లా మొత్తం నీటిని మళ్లించాలని సీఎం స్పష్టం చేశారు. నియోజకవర్గం వారీగా శాటిలైట్ చిత్రాలను విడుదల చేసి ఎక్కడైతే నీళ్లు నిలిచిపోయాయో అక్కడకి స్థానిక ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు, అధికారులు వెళ్లి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర చాలన్నారు. అందరూ కలిసి సమన్వయంతో పని చేయడం ద్వారా క్షేత్ర స్థాయిలో ఫలితాలు రాబట్టాలని సీఎం సూచించారు. శాస్త్రవేత్తల సూచనలు తీసుకుని పంటలు నీట మునగడం వల్ల దిగుబడి తగ్గకుండా తగు విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కన్నా ఎక్కువగా 60 శాతం మేర బాపట్ల జిల్లాలోని వ్యవసాయ క్షేత్రాల్లో నీరు నిలిచిపోయిందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. బాపట్ల జిల్లాలో మాత్రం ఆదివారం నాటికి నీటి నిల్వలు లేకుండా చేస్తామని విన్నవించారు. ఇక తుఫాన్ సమర్ధవంతంగా ఎదుర్కొన్న అంశాన్ని సీఎం చంద్రబాబు కీలకంగా ప్రస్తావిస్తూ తుఫాన్ విషయంలో అవేర్2.0 వ్యవస్థకు స్టేట్ డేటాలేక్ ద్వారా అన్ని విభాగాలను అనుసంధానం చేశామన్నారు. దీని ద్వారా రియల్ టైములో నిర్ణయాలు తీసుకోవడానికి వీలు ఉంటుంది. వర్షపాతం, గాలి, పిడుగుల వంటి వాటిపై హెచ్చరికలు చేసేలా అవేర్2.0 వ్యవస్థ పని చేస్తుంది. ఈ వ్యవస్థ ద్వారా విపత్తు నిర్వహణను సమర్ధవంతంగా చేపట్టవచ్చు. అలాగే రిజర్వాయర్ స్థాయిలు, ఇన్‌ఫ్లోలు, భూగర్భ జలాలు చెరువులకు సంబంధించిన రియల్ టైమ్ డేటా అందుబాటులో ఉంటుంది. దీంతో శాటిలైట్ ద్వారా వివిధ ప్రమాదాలకు సంబంధించిన హెచ్చరికలు జారీ చేసే అవకాశముంది. అవేర్2.0 వ్యవస్థ ద్వారా వచ్చే సమాచారాన్ని క్రోడీకరించుకుని ఏఐ ద్వారా విశ్లేషించి మొంథా తుఫాన్ కదలికలను కచ్చితంగా తెలుసుకోగలిగింది రాష్ట్రప్రభుత్వం. తద్వారా సహాయక చర్యలనూ వేగంగా చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్న వ్యవస్థ ద్వారా 72 గంటల ముందే తుఫాన్ కదలికల్లో వచ్చిన మార్పులను గుర్తించగలిగారు. దీనికి అనుగుణంగా చర్యలు తీసుకోగలిగారు. అలాగే ఆయా ప్రాంతాల్లోని ప్రజలనూ అలెర్ట్ చేయగలి గారు. గాలుల వేగాన్ని అంచనా విషయంలో >>2



చింటూ — వెంకటాచలపతి — జయప్రకాష్ రెడ్డి — మంజునాథ్ తోటి — వెంకటేష్

### చిత్తూరు మేయర్ దంపతుల హత్య కేసు

## దోషులకు ఉరిశిక్ష

### దశాబ్ద కాలం తర్వాత చిత్తూరు కోర్టు సంచలన తీర్పు

### రూ.70 లక్షలు పరిహారం చెల్లించాలని ఆదేశం

**చిత్తూరు, అక్టోబరు 31 ప్రభాతవార్త:** చిత్తూరు మేయర్ కఠారి అనురాధ, ఆమె భర్త కఠారి మోహన్‌లను నగరపాలకసంస్థ కార్యాలయంలోనే 2015 హత్య కేసులో ఐదుగురు హంతకులకు ఉరిశిక్ష విధిస్తూ చిత్తూరుజిల్లా కోర్టు న్యాయమూర్తి సంచలనం తీర్పువెలువడించారు. ఈ హత్య కేసులో ఇప్పటికే మిగిలిన 18 మంది నిందితుల పాత్ర లేదని కోర్టు భావించి వారిని విడుదల చేసింది. దశాబ్ధకాలంపాటు కోర్టులో విచారణ సాగిన హత్యకేసులో శుక్రవారం ఉదయం చిత్తూరు 9వ అదనపు జిల్లా కోర్టు తుదితీర్పు వెలువడించడంతో సంచలనంగా మారింది. చిత్తూరు నగరపాలక మేయర్ కఠారి అనురాధ, ఆమె భర్త కఠారి మోహన్‌లను హత్య చేసిన కేసులో ఐదు మంది నిందితులకు ఒకేసారి ఉరిశిక్ష విధిస్తూ జడ్జి శ్రీనివాసరావు తీర్పు ఇచ్చారు. 2015లోనే ఈ కేసులో చిత్తూరు వన్‌టౌన్ పోలీసులు మొత్తం 23 మంది నిందితులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి కోర్టులో ఛార్జీషీటు దాఖలు చేసింది. పదేళ్ళపాటు జరిగిన ఈ విచారణలో ఈ నెల 24వ తేదీన మేయర్ దంపతుల హత్య కేసులో మొదటి ఐదు మంది నిందితులు మాత్రమే ఈ హత్యలు చేశారని మిగిలిన 18 మంది నిందితుల పాత్ర ఈ హత్యల్లో లేదని కోర్టు భావించి వారిని విడుదల చేసింది. ఆపై శిక్ష ఖరారుకు ఈ కేసును మూడు సార్లు వాయిదా వేసినప్పటికీ శుక్రవారం మేయర్ దంపతుల హత్య కేసు శిక్షను జడ్జి శ్రీనివాసరావు ఖరారు చేసి ఈ కేసులో మొదటి ఐదు మంది నిందితులకు ఉరిశిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ మేరకు మేయర్ దంపతులహత్య కేసులో ప్రధాన నిందితుడిగా వున్న శ్రీరామ్ చంద్రశేఖర్ అలియాస్ చింటూతో పాటు వెంకటాచలపతి అలియాస్ ముల్బాగల్ వెంకటేష్, జయప్రకాష్‌రెడ్డి అలియాస్ రెడ్డి, తోటి మంజునాథ్, వెంకటేష్‌లకు ఉరిశిక్ష విధిస్తూ కోర్టు తీర్పు ఇచ్చింది. అలాగే >>2

## వచ్చే మూడేళ్లలో అమరావతి తొలిదశ పూర్తి

3లో

## సతీమణితో కలిసి రేపు లండన్‌కు సిఎం పయనం

**అమరావతి, అక్టోబరు 31 ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యక్తిగత పర్యటన నిమిత్తం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, సతీమణి భువనేశ్వరితో కలిసి శనివారం రాత్రి హైదరాబాద్ నుంచి లండన్ కు బయల్దేరి వెళ్లనున్నారు. నవంబరు 4 తేదీన ఎన్టీఆర్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ, హెరిటేజ్ ఫుడ్స్ ఎండీ నారా భువనేశ్వరికి ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ సంస్థ లండన్ లో డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ 2025 అవార్డు అందించనుంది. అలాగే, హెరిటేజ్ ఫుడ్స్‌కు ఎక్స్ లెన్స్ ఇన్ కార్పోరేట్ గవర్నెన్సు విభాగంలో లభించిన గోల్డెన్ పీకాక్ అవార్డును భువనేశ్వరి అదే వేదికపై అందుకోనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరు అవుతారు.

**హెరిటేజ్ ఫుడ్స్‌కు గోల్డెన్ పీకాక్ అవార్డు**

ఎక్స్ లెన్స్ ఇన్ కార్పోరేట్ గవర్నెన్సులో హెరిటేజ్ ఫుడ్స్ ఎండీ హోదాలోనూ భువనేశ్వరి గోల్డెన్ పీకాక్ అవార్డు అందుకోనున్నారు. ఎఫ్‌ఎంసీజీ విభాగంలో హెరిటేజ్ ఫుడ్స్‌కు జాతీయ స్థాయిలో ఎక్స్ లెన్స్ ఇన్ కార్పోరేట్ గవర్నెన్సు విభాగంలో గోల్డెన్ పీకాక్ అవార్డుకు ఐఒడీ ఎంపిక చేసింది.

**పారిశ్రామిక వేత్తలతో సీఎం భేటీలు:** లండన్‌లో వ్యక్తిగత పర్యటన అనంతరం పలు కార్యక్ర మాల్లో ముఖ్యమంత్రి చంద్ర >>2

## గీత దాటితే వేటు తథ్యం

### ఎంతటి వారైనా సహించేదిలేదు..

### తిరువూరు విభేదాలపై సిఎం చంద్రబాబు ఆగ్రహం

### పార్టీ కార్యకర్తలు, నాయకులతో భేటీ

**విజయవాడ,అక్టోబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** పార్టీ ప్రజాప్రతినిధులపైనే టీడీపీ కార్యకర్తలు వర్గాలుగా విడివిడిపోయి ఆరోపణలు చేస్తూ రోడ్డుకు ఎక్కడవంటి చర్యలను ఎంత మాత్రం సహించేది లేదని తెలుగుదేశం పార్టీ జాతీయ నేత,ఏపీ సీఎం చంద్రబాబు హెచ్చరించారు. ఈ వర్గాలను ప్రజాప్రతినిధులు ప్రోత్స హించడాన్ని ఉపేక్షించేది లేదన్నారు. టీడీపీ నేతలకి సంబంధించిన తిరువూరు విభేదాల పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ లైన్ ఎవరూ దాటినా సహించేది లేదని హెచ్చరించారు. టీడీపీ తిరువూరు విభేదాలకి కారణమైన ఇరువురు నేతలు ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే కొలికపుడి శ్రీనివాసరావులతో తాను కూడా మాట్లాడుతానని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు. ఆ తర్వాత కూడా పరిస్థితి చక్కబడకపోతే చర్యలు తప్పవని వార్నింగ్ ఇచ్చారు. ఈ మేరకు క్రమశిక్షణ కమిటీ ఈ విషయాన్ని ఇరువురు నేతలకి చెప్పాలని సూచించారు. శుక్రవారం టీడీపీ నేతలతో చంద్రబాబు సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పార్టీకి సంబంధించిన పలు కీలక అంశాలపై అధినేత చర్చించారు. అనంతరం పార్టీ నేతలతో తిరువూరు విభేదాల గురించి మాట్లాడారు. ఈ నేపథ్యంలో తిరువూరు వివాదాన్ని పార్టీ క్రమశిక్షణ కమిటీకి అప్పగించారు, ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే కొలికపుడి శ్రీనివాసరావులని పిలిపించి మాట్లాడాలని ఆదేశాలు జారీ చేశారు. ఇరువురు అభిప్రాయాలను ఓ లేఖ రూపంలో తనకు ఇవ్వాలని ఆదేశించారు. తాను లండన్ పర్యటన నుంచి వచ్చిన తర్వాత ఇరువురిని పిలిపించి మాట్లాడుతానని అధినేత స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వైసీపీ నెగెటివ్, ఫేక్ ప్రచారం చేస్తోందని చంద్రబాబు దృష్టికి పార్టీ నేతలు తీసుకువచ్చారు. ఈ విషయంపై నిజాలు ఏమిటో ప్రజలకు టీడీపీ శ్రేణులు వివరించాలని చెప్పారు. అవసరమైతే సోషల్ మీడియాలో ఈ విషయంలో అవగాహన ఉన్నవారిని తీసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. అయితే, వచ్చే వారం తర్వాత నుంచి వారంలో ఒకరోజు మొత్తం టీడీపీ కేంద్ర కార్యాలయంలోనే ఉండాలని నిర్ణయం తీసుకున్నారు కొంతమంది టీడీపీ ఎమ్మెల్యేలు సీఎంఆర్‌ఎఫ్ లేఖలు ఇవ్వడం లేదని సీఎంకు పార్టీ కేంద్ర కార్యాలయం సిబ్బంది చెప్పారు. ఆ ఎమ్మెల్యేలు ఎవరో తనకు వెంటనే నివేదిక ఇవ్వాలని ఆదేశించారు సీఎం. అంత సమయం లేకుండా ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఆ ఎమ్మెల్యేల జాబితా తయారు చేసి తనకు టెలికాన్ఫరెన్స్‌లో అందరిని కలపాలని ఆజ్ఞాపించారు. తన లండన్ పర్యటన ముగించుకొని వచ్చిన వెంటనే టీడీపీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కమిటీలను నియమిస్తామని చెప్పుకొచ్చారు. జాబితాలు సిద్ధంగా ఉన్నాయని, వాటిని తీసుకొని రావాలని టీడీపీ ఏపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకు ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయంపై తాను ఒక గంట సమయం కేటాయిస్తే చాలని చెప్పుకొచ్చారు. మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాలకు ఎమ్మెల్యేలు నవంబరు 2వ తేదీన మళ్లీ వెళ్లాలని సీఎం ఆదేశాలు జారీచేశారు. పంటల నష్టం అంచనా సరిగా జరిగిందా?లేదా? అనే అంశంపై టీడీపీ నేతలు అధ్యయనం చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. పార్టీ కేడర్, ఎమ్మెల్యేలు క్రమశిక్షణ పాటించాల్సిన అవసరం ఉంది. పార్టీ కేడర్‌కు క్షేత్రస్థాయిలో వాస్తవాలు బాగా తెలుస్తాయి. పార్టీ సిద్ధాంతాలుపై అవగాహనలేని వారికి టిక్కెట్లు ఇవ్వడం పొరపాటు. ప్రస్తుతం జరుగుతున్న గొడవలకు ఇదే ప్రధాన కారణమేమోననిఅనిపిస్తుంది.
పార్టీ టికె ట్‌పై గెలిచినవాళ్లు పార్టీలైన్ >>2

### ప్రైవేట్ ఆస్పత్రులతో

## చర్చలు సఫలం

### బకాయిల మంజూరుకు ప్రభుత్వం అంగీకారం

### ఇక ఎన్టీఆర్ వైద్యసేవల పునరుద్ధరణ



శుక్రవారం ప్రైవేట్ ఆస్పత్రుల సంఘంతో చర్చిస్తున్న మంత్రి సత్యకుమార్

**విజయవాడ,అక్టోబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రైవేటు ఆస్పత్రుల అసోసియేషన్‌తో కూటమి ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. ఆందోళన విరమించిన యాజమాన్యాలు రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ వైద్య సేవల పునరుద్ధరణకు అంగీకరించాయి.
వెంటనే మరో రూ. 250కోట్ల బకాయిల >>2

### బాధితులందరికి

## పూర్తి న్యాయం



### ఆస్తినష్టం అంచనాలు పకడ్బందీగా రూపొందించాలి

### అధికారులతో డి.సిఎం పవన్

**అమరావతి, అక్టోబరు 31 ప్రభాతవార్త ప్రతినిధి:** మొంథా తుపాను ప్రభావంతో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ స్వాంతన కలిగించి, న్యాయం చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కాకినాడ జిల్లా అధికారులను ఆదేశించారు. పంట నష్టం, ఆస్తి నష్టం అంచనాలు పకడ్బందీగా రూపొందించాలని సూచించారు. ప్రభుత్వం నుంచి ప్రకటించిన సాయం నష్టపోయిన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని తెలిపారు. పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని తీర ప్రాంత గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీటికి ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు. సముద్రానికి ఆనుకుని ఉన్న మత్స్యకార గ్రామాల్లో పరిస్థితులపై ఎప్పటికప్పుడు నివేదికలు పంపాలని ఆదేశించారు. శుక్రవారం కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పీ, డిఆర్‌ఓ, ఆర్డీవోలు, పడా ప్రాజెక్ట్ డైరెక్టర్, పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖ, వ్యవసాయ, విద్యుత్ శాఖలతోపాటు వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తుపాను అనంతర పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. కాకినాడ జిల్లా పరిధిలో మొంథా తుపాను ప్రభావంతో జరిగిన నష్టం వివరాలపై ఆరా తీశారు. పిఠాపురం నియోజకవర్గంలో ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తుపాను అనంతరం తీసుకుంటున్న ఉపశమన చర్యలు, ఆస్తి, పంట నష్టం అంచనాలపై దిశా నిర్దేశం చేశారు. కాకినాడ జిల్లా పరిధిలో మొత్తం 21 మండలాలు, ఏడు మున్సిపాలిటీలు ప్రభావితం అయినట్టు కలెక్టర్ షాన్‌మోహన్ వివరించారు. మొత్తం 61 ఇళ్లు దెబ్బ తినగా, 41,932 కుటుంబాలపై మొంథా ప్రభావంచూపినట్టు తెలిపారు. అందులో 27,624 మత్స్యకార, 313 చేనేత కుటుంబాలు ఉన్నట్టు చెప్పారు. 21,711 హెక్టార్లలో పంటకు నష్టం వాటిల్లిందని, 668 ఎకరాల్లో అరటి, బొప్పాయి తదితర ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయని వివరించారు. మొత్తం 33,596 మంది రైతులు తుపాను కారణంగా నష్టపోయినట్టు తెలిపారు. విద్యుత్ పరికరాలు, రోడ్లు కూడా పెద్ద ఎత్తున దెబ్బతిన్నట్టు వివరించారు. ఒక్క పిఠాపురం నియోజకవర్గంలోనే వరి, ఉద్యాన పంటలు కలిపి 2,500 మంది రైతులు వరకు పంటలు నష్టపోయినట్టు చెప్పారు. ముఖ్యంగా పంట నష్టం అంచనాలు రూపొందించే సమయంలో రైతులపక్షాన నిలచి పక్కాగా నివేదికలు రూపొందించాలి. దీంతోపాటు ఆస్తి నష్టం వివరాలు కూడా రూపొందించాలని అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించారు.

## మొంథా నష్టం ఇదీ..

### వెంటనే రూ.5,244 కోట్లు సాయం చేయాలని కేంద్రాన్ని కోరిన రాష్ట్ర ప్రభుత్వం

**విజయవాడ,అక్టోబరు 31, ప్రభాతవార్తప్రతినిధి:** మొంథా తుఫాన్ నష్టంపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రాథమిక నివేదిక సమర్పించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ కేంద్ర హోం శాఖ కార్యదర్శికి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రాథమిక నివేదికను పంపారు. ఇప్పటి వరకు ఉన్న అంచనాల ప్రకారం 17శాఖలు, రంగాలకు సంబంధించి మొత్తం రూ. 5,244 కోట్లు నష్టం వాటిల్లినట్టు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం దృష్టికి తీసుకువెళ్లింది. ప్రస్తుతం ప్రాథమిక అంచనాల ప్రకారమే నివేదిక సమర్పించామని, పూర్తి స్థాయిలో వివరాలు వస్తే నష్టం మరింత పెరిగే అవకాశం ఉందని వెల్లడించింది. రాష్ట్రానికి తక్షణ ఆర్థిక సాయం చేయాలని కేంద్రాన్ని కోరింది. ప్రాథమిక నివేదికలో అంశాలవారీగా ఏయే శాఖలు, ఏయే రంగాల వారీగా ఎంతమేర నష్టం వాటిల్లిందన్న సమాచారాన్ని రాష్ట్ర ప్రభుత్వం పొందుపర్చింది. అలాగే, తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న సహాయక చర్యలను పేర్కొంది. ఆర్టీజీఎస్ నుంచి తుఫాన్ ప్రభావాన్ని గమనిస్తూ ఎప్పటికప్పుడు ముందస్తు జాగ్రత్తలు ప్రభుత్వం ఏ విధంగా తీసుకుందో వివరించింది. 19జిల్లాలకు ప్రత్యేక అధికారులను కూడా నియమించినట్టు తెలిపింది. ప్రకాశం, నెల్లూరు, బాపట్ల, నంద్యాల జిల్లాల్లో తుఫాన్ ప్రభావం ఎక్కువుగా ఉందని నివేదికలో వెల్లడించింది. రాష్ట్రంలోని 249 మండలాల పరిధిలోని 1,434 గ్రామాలు, 48 పట్టణాలపై తుఫాన్ ప్రభావం పడింది. 161 మండలాల్లో అత్యధిక వర్షపాతం నమోదైందని స్పష్టం చేసింది. తుఫాన్ వల్ల సంభవించిన నష్టాన్ని >>2

### లిక్కర్ స్కాం కేసు

## నిందితుల ఆస్తుల జప్తుకు అనుమతి

**విజయవాడ,అక్టోబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితులుగా ఉన్న వారి ఆస్తుల అటాచ్‌మెంట్‌కు ఏసీబీ కోర్టు అనుమతిని ఇచ్చింది. నిందితుల ఆస్తుల అటాచ్‌మెంట్‌కు అనుమతిస్తూ ఏపీ ప్రభుత్వం ఇప్పటికే 111, 126 జీవోలు జారీచేసింది. ఏసీబీ కోర్టు అనుమతి ఇవ్వడంతో ఆస్తుల అటాచ్‌మెంట్ కోసం 11 మంది నిందితులకు వారెంట్లు జారీ చేయనున్నట్లు సమాచారం.

## పరకామణి కేసులో రవికుమార్ ఆస్తులపై దర్యాప్తు!



### కౌంటర్‌దాఖలుకు దేవాదాయశాఖ, టిటిడి ఇఒకు హైకోర్టు నోటీసులు

### ఎసిబి డిజి రాకతో వేడెక్కిన వాతావరణం

**తిరుమల,అక్టోబరు 31ప్రభాతవార్తప్రతినిధి:** వడ్డీకాసుల వెంకన్న పరకామణిలో 2023లో అమెరికన్ డాలర్లు చోరీ కేసులో నిందితుడుగా ఉన్న సివి రవికుమార్ ఆస్తులపై విచారణ చేయడానికి రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ కేసులో అక్రమాలు అవకతవకలు జరిగాయనేది స్పష్టమైందని, సమగ్ర దర్యాప్తు జాప్యం జరిగిందని, త్వరగా విచారణ చేపట్టి డిసెంబర్ 2కి పూర్తిచేయాలని ఐదురోజుల క్రిందట హైకోర్టు న్యాయమూర్తి ఆదేశాలిచ్చారు. ఈ ఆదేశాల్లో రవికుమార్‌కు అతని కుటుంబసభ్యులకు సంబంధించి ఆస్తులు ఎక్కడెక్కడ ఉన్నాయి?ఏ మేరకు ఆస్తులు సంపాదించారు అనే కోణంలో విచారణ చేయాలని హైకోర్టు ఆదేశించిన విషయం విదితమే. తాజాగా శుక్రవారం ఉదయం ఏసిబి డిజి అతుల్‌సింగ్ తిరుమలకు రావడంతో ఈ కేసులో దర్యాప్తు మొదలైందని టిటిడి వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉండగా ఈ కేసులో శుక్రవారం కీలకపరిణామం చోటుచేసుకుంది. పరకామణి చోరీకేసులో కౌంటర్‌దాఖలుచేయాలని దేవాదాయశాఖ ముఖ్యకార్యదర్శి, టిటిడి ఇఒకు హైకోర్టు నోటీసులిచ్చింది. లోక్‌అదాలత్‌ఇచ్చిన ఉత్తర్వులను చట్టబద్ధత తేల్చే వ్యవహారాన్ని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రఘునందనరావు, జస్టిస్ సుభేందులకు అప్పగించారు. తదుపరి రానున్న నెలలో 17వతేదీకి వాయిదా పడింది. 140కోట్ల రూపాయలకుపైగా విలువైన ఆస్తులు నిందితుడు పేరున, అతని కుటుంబసభ్యుల పేరున ఉన్నాయనే ఆరోపణలు పిటిషనర్‌పేర్కొన్నారు. అందులో నిందితుడి నుండి అప్పటి టిటిడి పెద్దలు కేవలం 14కోట్ల రూపాయలు విలువైన ఆస్తులను దేవుడికి విరాళంగా ఇప్పించేయడం వెనుక కుట్ర ఉందనే అంశంపై ఏసిబి ఆరా తీయనుంది. అయితే 2023 ఏప్రిల్‌లో పరకామణినుండి అతను చేసిన చోరీ కేవలం 72వేల రూపాయలు విలువమాత్రమేనని అప్పటి టిటిడి బోర్డు పెద్దలు తేల్చి కేసును లోక్‌అదాలత్‌ద్వారా రాజీచేయడం పెద్ద సంచలనం రేకెత్తించింది. ఈ కేసులో శ్రీనివాసులు హైకోర్టును ఆశ్రయించి, పిటిషన్ వేయడంతో విచారణ చేపట్టిన న్యాయమూర్తి ఐదురోజుల క్రిందట నిందితుడు ఆస్తులు ఎంత >>2



శుక్రవారం ఇందిరాగాంధీ వర్థంతి సందర్భంగా న్యూఢిల్లీలోని శక్తిస్థల్ వద్ద నివాళి అర్పిస్తున్న సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ఖర్గే తదితరులు

# శక్తిస్థల్ వద్ద ఇందిరా గాంధీకి ఘన నివాళులు!

**న్యూఢిల్లీ, అక్టోబరు 31:** స్వర్గీయ ప్రధాని ఇందిరాగాంధీ వర్థంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు దివంగతప్రధాని సమాధి వద్ద ఘన నివాళులర్పించారు. న్యూఢిల్లీలోని శక్తిస్థల్‌వద్ద ఉన్న ఇందిర సమాధి వద్ద కాంగ్రెస్ నేత సోనియా, ఎంపిలు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా తదితర అగ్రనేతలందరూ నివాళి అర్పించి ఇందిరాగాంధీ సేవలను స్మరించుకున్నారు. అలాగే సఫ్దర్‌జంగ్ రోడ్డులో ఉన్న దివంగత ప్రధాని స్మారకం వద్దకూడా అగ్రనేతలువెళ్లి నివాళి అర్పించారు. భారత్ ఆత్మగౌరవంతో నిలిచేవిధంగా స్వర్గీయ ఇందిర కృషిచేసారని, తనకు ఆత్మనిర్భర్‌కంటే ఏదీ ముఖ్యంకాదని ఇందిర చాటిచెప్పారని కాంగ్రెస్‌నేతలు ఈసందర్భంగా గుర్తుచేసుకున్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడుమల్లిఖార్జున్‌ఖర్గే సైతం సమాధివద్ద ఘననివాళులర్పించి ఆమెతో ఉన్న సాన్నిహిత్యాన్ని గుర్తుచేసుకున్నారు. భారత మొట్టమొదటి మహిళా ప్రధాని మనందరికీ రోల్‌మోడల్ అని ఆమె వర్థంతిరోజున దేశ అభివృద్ధి, సర్వతోముఖాభివృద్ధికి స్వర్గీయ ఇందిరచేసిన సేవలు ప్రతి ఒక్కరూ గుర్తుచేసుకోవాలని సూచించారు. సమైక్యత, సమగ్రతలతోనే భారత్ మరింతగా రాణిస్తుందని స్వర్గీయ ప్రధాని విశ్వసించేవారని, ఆమెచూపించిన అడుగుజాడలే నేటి తరానికి మార్గదర్శకమని ఖర్గే ఆకాంక్షించారు. ఎఐసిసి ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేష్ మాట్లాడుతూ ధైర్యసాహసాలకు ప్రతీక స్వర్గీయ ఇందిర అని కొనియాడారు. 1977లో ఆమె బీహార్ పర్యటనలో ముందు కారు, తర్వాత జీపు, ఆపై ట్రాక్టర్ ఆ తర్వాత బెల్చి ప్రాంతానికి ఒక ఏనుగుపైనా ప్రయాణంచేసారని, ప్రజలకు చేరువ కావాలన్న ఆమె ఆకాంక్షకు ఈ సంఘటన నిదర్శనమని పేర్కొన్నారు.

## రేపు లండన్‌కు సిఎం పయనం

>> బాబు పాల్గొననున్నారు. విశాఖలో నవంబర్ 14, 15 తేదీల్లో జరుగనున్న సిఐఐ భాగస్వామ్య సదస్సుకు అక్కడి పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించనున్నారు. దీనికి సంబంధించి లండన్‌లోని పారిశ్రామికవేత్తలు, పలువురు ప్రవాసాంధ్రులతోనూ సీఎం భేటీ కానున్నారు. నవంబరు 6 తేదీన సీఎం తిరిగి రానున్నారు.

## గీత దాటితే వేటు తథ్యం

>> తీసుకోవాలి. వ్యక్తిగత ఇమేజ్ కోసం కొందరు పాకులాడుతున్నారు. అందరూ వ్యక్తిగత ఇమేజ్ కోసం ప్రయత్నం చేస్తే వాళ్లు వెళ్లి వ్యక్తిగతంగా పోటీ చేస్తే బాగుంటుంది. ఎవరూ రిలీజియస్ సెంటిమెంట్లను టచ్ చేయెద్దు. ఒక ఎమ్మెల్యేగా ఒక మాట మాట్లాడేటప్పుడు చాలా జాగ్రత్తగా మాట్లాడాలి. పార్టీ కేడర్ ఎంపవర్‌మెంట్‌పై పూర్తి స్థాయి చర్చ ఉంది. వాళ్లకు ఎటువంటి శిక్షణ ఇవ్వాలనే అంశంపై చర్చించాం. రాజకీయం డబ్బులు సంపాదించడం కోసం అనే భావన నుంచి నేతలు బయటకు రావాల్సి అని సూచించారు. సంపాదనకు వేరే మార్గాలు చూసుకోవాలి. కొంతమంది లిక్కర్ వ్యాపారం చేస్తున్నారు. ఆ వ్యాపారం ద్వారా వచ్చే డబ్బు ఎప్పుడూ నిలబడదు. ఎన్నికల ముందు రూ.4వేల పెన్షన్ ఇస్తామని చెప్పాను. అందుకనే నేను పార్టీ వాళ్లను సచివాలయ సిబ్బందితో వెళ్లి పక్కన నుంచొని ఉండమని చెప్పాను. పార్టీ ఓనర్ షిప్ తీసుకోవాలి. పార్టీ ఇక ఎప్పుడూ ప్రతిపక్షంలో ఉండదు. ఎప్పుడు అధికారంలో ఉంటుంది అని ధీమా వ్యక్తం చేశారు.



శుక్రవారం సర్దార్ పటేల్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న సిఎం చంద్రబాబు

# జాతీయ ఐక్యతకు పునాది వేసిన సర్దార్ పటేల్: సిఎం చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు 31,ప్రభాతవార్త ప్రతినిధి:** సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళులర్పించారు. తన కార్యాలయంలోని సర్దార్ వల్లబాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. భారత రాజ్యాంగంతో పౌరులకు ప్రాథమిక హక్కులు మాత్రమే కాదు. వాటిని కాపాడే భాధ్యత కూడ ప్రతి పౌరుడిదని భోధించిన దార్శనికుడు ఆయనని కొనియాడారు. ఉక్కు సంకల్పంతో దేశాన్ని ఏకత్రాటిపైకి తీసుకువచ్చి జాతీయ ఐక్యతకు పునాది వేసిన సుస్థిర జాతి శిల్పి అని అన్నారు. దేశ సమగ్రతకు మార్గదర్శకమైన ఆ మహనీయుని ఆత్మసూర్తికి నివాళులర్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

**పటేల్ వ్యక్తిత్వం నేటి తరానికి స్ఫూర్తి: డీసీం పవన్**

సర్దార్ వల్లభాయిపటేల్‌కు భారత దివంగత మాజీ ఉప ప్రధానికి ఆయన 150వ జయంతి సందర్భంగా డీ సీఎం పవన్ కల్యాణ్ ఘన నివాళిని అర్పించారు. సర్దార్ వల్లభాయిపటేల్ వ్యక్తిత్వం నేటి తరానికి స్ఫూర్తిదాయమని పవన్ 'ఎక్స్'వేదికగా పేర్కొన్నారు. పటేల్ దేశ సమగ్రత, సమైక్యతకు చేసిన కృషి మరువలేనిదన్నారు.

**ధృఢ సంకల్పం పటేల్ సొంతం:లోకేష్**

సర్దార్ వల్లభాయిపటేల్‌కు ఏపీ మంత్రి నారా లోకేష్ నివాళులర్పించారు. దేశ ఐక్యతకు కృషి చేసిన వ్యక్తి సర్దార్ వల్లభాయిపటేల్ అని కొనియాడారు.

దేశ తొలి హోంమంత్రిగా, ఉప ప్రధానిగా విశేష సేవలు అందించారన్నారు. ధృఢమైన సంకల్పం, అచంచల నాయకత్వం ఆయన స్వంతమని చెప్పారు. జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకొని దేశానికి సర్దార్ వల్లభాయి పటేల్ అందించిన సేవలను స్మరించుకుందామని పిలుపునిచ్చారు.

## వారం - వర్జ్యం

01-11-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
దశమి ఉ.9.09
శతభిషం సా.6.14, స్వాతి కార్తె
వర్జ్యం : రా.9.17-10.02
దు.ఉ.6.06-7.40
శుభసమయం:ఉ.8.15-8.45
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** అనుకున్న వనులు పూర్తి అవుతాయి. నూతన ఉద్యోగా వకాశాలు లభిస్తాయి. ఆర్థికపరిస్థితి బాగుంటుంది.

**వృషభం :** మొండి పట్టుదల మాట తీరు వల్ల మీ సహాయసహకారాలకు రావలసిన పేరు రాదు. వస్త్రలాభం

**మిథునం:** తల్లిదండ్రులు, వృద్ధుల పట్ల సేవా తత్పరత కలిగి వుంటారు. క్రయ విక్రయాలకు దూరంగా వుండండి.

**కర్కాటకం:** వృత్తి వ్యాపారాలలో నూతన పద్ధతుల వల్ల లాభపడతారు. ధనలాభం కల్గుతుంది. శుభకార్యాలలో పాల్గొంటారు.

**సింహం:** కుటుంబంలో ఏర్పడిన కొద్ది పాటి విభేదాలు తొలగుతాయి. ఓర్పు, నేర్పు, నైపుణ్యం అవసరమవుతాయి.

**కన్య :** చేపట్టిన కార్యక్రమాలలో జాప్యం జరిగినా చివరికి పూర్తిచేస్తారు. అంతర్గత రాజకీయాలు కొంత బాధిస్తాయి.

**తుల :** వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండండి. అరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం. శుభ వార్తలు అందుకుంటారు. వస్త్రలాభం.

**వృశ్చికం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది. వాహనాలు కొనుగోలు చేస్తారు.

**ధనుస్సు:** ముఖ్యమైన వ్యవహారాలు సకాలంలో పూర్తి చేస్తారు. వ్యాపారాలలో లాభాలు గడిస్తారు. ప్రయాణాలు అనుకూలం.

**మకరం:** అవకాశాలు అంచులవరకూ వచ్చి చేజారిపోకుండా జాగ్రత్తలు పాటించండి. వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**కుంభం:** భూ, స్థలాలకు సంబంధించిన కోర్టు కేసులు పరిష్కార దశకు చేరుకుంటాయి. బంధువులు కలుస్తారు.

**మీనం:** ఆర్థిక లావాదేవీలలో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం మంచిది. ఇంటా బయటా ప్రోత్సాహం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పొలాల నుంచి వరద తోడండి

>> ఖచ్చితమైన సమాచారం రావడంతో ఆయా ప్రాంతాల్లో ముందస్తుగానే చర్యలు తీసుకోవడానికి ఆస్కారం లభించింది. దీని ద్వారా ప్రాణనష్టం, ఆస్తి నష్టాన్ని తగ్గించగలిగించడంలో ప్రభుత్వం సఫలమైంది. ఇక వివిధ వ్యవస్థల ద్వారా రియల్ టైములో సేకరించిన సమాచారాన్ని విశ్లేషించడం... ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడంతో పాటు ప్రజలకు కచ్చితమైన సమాచారాన్ని ఇవ్వాలి. విపత్తులకు సంబంధించిన సమాచారం ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలి. ఈ విషయంలో ప్రభుత్వం టెక్నాలజీని పూర్తిగా వినియోగించుకుంది. వాస్తవాలను ప్రజలకు నేరుగా చేరవేయగలిగింది. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు అధికారులకు 1.1 కోట్లకు పైగా సందేశాలను ప్రభుత్వం పంపింది. ఫిర్యాదులు స్వీకరించడం.. ఫీడ్ బ్యాక్ తీసుకోవడానికి కూడా ప్రత్యేక వ్యవస్థలు పని చేశాయి. మనమిత్ర సుమారు 12,000కు పైగా ఫిర్యాదులు అందాయి. వీటిని క్షేత్రస్థాయిలో ఉన్న ప్రభుత్వ యంత్రాంగం పరిష్కరించింది.

సర్వేలు, మీడియా, సోషల్‌మీడియా మానిటరింగ్ ద్వారా అధికారులు ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. ఇదే సమయంలో తప్పుడు సమాచారం వ్యాప్తిని నివారించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఏరియల్ సర్వేలు, వరద మ్యాపింగ్, రియల్ టైమ్ డేటా సేకరణ కోసం 602 డ్రోన్‌లను అందుబాటులో ఉంచారు. 14,770 సీసీటీవీ కెమెరాలను ఫైబర్‌నెట్ నెట్‌వర్క్‌కు అనుసంధానించారు. 24 గంటల పాటు క్షేత్ర స్థాయిలో ఉన్న పరిస్థితులను అంచనా వేయగలిగారు. అలాగే ఎక్కడైనా సమస్యలు ఉత్పన్నమైతే.. వాటిని త్వరగా గుర్తించగలిగారు. ఇక మెషినరీ ట్రాకింగ్ యాప్ ద్వారా క్రేన్‌లను లైవ్ ట్రాక్ చేయడానికి వీలు కలిగింది. అలాగే రోడ్‌బ్లాక్‌లు, వరద ప్రభావిత ప్రాంతాల్లో సమస్యలు ఉన్న చోట జేసీబీలు, క్రేన్లను తరలించేలా చర్యలు తీసుకోగలిగారు. ఇక అన్ని విభాగాల నుంచి వచ్చిన లైవ్ డేటాను అనుసంధానిస్తూ. సైక్లోన్ మానిటరింగ్ డాష్‌బోర్డ్ ఏర్పాటు చేశారు. ఇంటిగ్రేటెడ్ మ్యాపింగ్ ద్వారా రోడ్లు, ఆసుపత్రులు, సహాయక కేంద్రాలు కీలకమైన మౌలిక సదుపాయాలు ఎక్కడున్నాయనే సమాచారాన్ని సేకరించగలిగారు. 5,803 గ్రామ, వార్డు స్థాయిలో కూడా కమాండ్ సెంటర్‌లను ప్రభుత్వం ఏర్పాటు చేసుకోగలిగింది. క్షేత్ర స్థాయి సిబ్బంది ద్వారా 2 కోట్లకు పైగా ప్రజలకు సేవలందించే ఏర్పాట్లను ముందుగానే చేసుకోగలిగింది. ఈ క్షేత్ర స్థాయి వ్యవస్థ ద్వారా బ్యాకప్ పవర్, సహాయక సామాగ్రిని ఆయా కేంద్రాల్లో ముందుగానే ఉంచారు. ముఖ్యంగా 1,742మంది గర్భిణిలను సురక్షితంగా ఆసుపత్రులకు తరలించడంలో గ్రౌండ్ లెవల్ నెట్ వర్క్ బాగా ఉపయోగపడింది. తుఫాను అంతటా అంతర్‌ఏజెన్సీ సమన్వయాన్ని బలోపేతం చేస్తూ, ఒక బలమైన కమ్యూనికేషన్ నెట్‌వర్క్ కొనసాగింది. 2,973 పోర్టబుల్ వైర్‌లెస్ సెట్‌లు, డీబి సెట్‌లు మౌంటెడ్ రేడియోలతో ఆర్టీజీ సెంటర్ నిరంతరం సమన్వయం చేసుకుంటూ ఉంది.

**కేంద్రాన్ని తక్షణ సాయం కోరండి:** మొంథా తుఫాన్‌తో రాష్ట్రానికి జరిగిన నష్టంపై కేంద్రానికివెనువెంటనే ప్రాథమిక నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పరిశీలనకు కేంద్ర బృందాన్ని ఆహ్వానించాలన్నారు. తుది నివేదిక సమర్పించేలోగా తక్షణ సాయం అందించేలా కేంద్రాన్ని కోరాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ఈ విషయమై తాను ప్రధాని నరేంద్ర మోదీతో మాట్లాడతానని ముఖ్యమంత్రి చెప్పారు. అలాగే కృష్ణా నదిలో ప్రస్తుతం కొనసాగుతున్న నీటి నిల్వల వివరాల గురించి ముఖ్యమంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అయితే కృష్ణాలో వరదఉధృతి తగ్గిందని ఈ సందర్భంగా అధికారులు వెల్లడించారు. అలాగే మొంథా తుఫాన్ రక్షణ చర్యల్లో అత్యుత్తమంగా పనిచేసిన వారిని సన్మానించాలనిముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు. శనివారం ఉదయం 10 గంటలకు సుమారు 100 మందిని గౌరవించుకునేలా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించాలని చెప్పారు.

# మొంథా నష్టం ఇదీ..

>> శాస్త్రీయంగా మదింపు చేసినట్టు పేర్కొంది. ఈ మేరకు తుఫాన్ తీవ్రతను అద్దం పట్టేలా ఫోటోలను లేఖతో జతపరిచి తుఫాన్ నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు రాష్ట్రానికి కేంద్ర బృందాలను పంపాల్సిందిగా కోరింది.

**దెబ్బతిన్న 4,794 కి.మీ. ఆర్ అండ్ బీ రహదారులు:** అధికారులు రూపొందించిన ప్రాథమిక నివేదిక ప్రకారం అత్యధికంగా రహదారులు, వ్యవసాయం అనుబంధ రంగాల్లో నష్టం సంభవించినట్టు పేర్కొన్నారు. తుఫాన్ వల్ల ముగ్గురు మరణించినట్టు వెల్లడించారు. 4,794 కి.మీ. మేర ఆర్ అండ్ బీ రహదారులు, 311 కల్వర్టులుబ్రిడ్జిలు దెబ్బతిన్నాయని స్పష్టం చేశారు. ఈ నష్టం రూ.2,774 కోట్ల మేర ఉందని వివరించారు. 18 జిల్లాల్లోని 862 కి.మీ.మేర పంచాయతీ రాజ్ రోడ్లు, కల్వర్టులు, బ్రిడ్జిలు కూడా దెబ్బతిన్నాయి. దీంతో ఈ శాఖకు రూ.454 కోట్ల నష్టం జరిగింది. 48 పట్టణ ప్రాంతాల్లోని రోడ్లు,భవనాలు, ఇతర మౌలిక వసతులు విధ్వంసమయ్యాయి. వీటి పునరుద్ధరణకు రూ.109 కోట్లు వ్యయం కానుందని నివేదికలో చెప్పారు.

**1.38 లక్షల హెక్టార్లలో పంట నష్టం:** వ్యవసాయ రంగానికి సంబంధించి 1.38 లక్షల హెక్టార్లలోని 2.96 లక్షల మెట్రిక్ టన్నుల పంట ఉత్పత్తులు దెబ్బతిన్నాయని... దీంతో రూ.829 కోట్ల వరకు రైతులు నష్టపోయినట్టు నివేదిక చెబుతోంది. మొత్తం 1.74లక్షల మంది రైతులపై తుఫాన్ ప్రభావం చూపించింది. 12,215 హెక్టార్లలోని రూ.40 కోట్ల విలువైన ఉద్యానపంటలు దెబ్బతినగా 23,979 మంది ఉద్యాన రైతులకు నష్టం జరిగింది. ఆక్వారంగంలో 32 వేల ఎకరాల్లోని రూ.514 కోట్ల విలువైన పంటను రైతులు కోల్పోయారు. మరోవైపు 2,261 పశు సంపదను నష్టపోయారు.

**విరిగిపడ్డ 2,817 విద్యుత్ స్తంభాలు:** రాష్ట్రంలోని 2,817 విద్యుత్ స్తంభాలు నేలకొరగ్గా, 26,575 డీటీఆర్‌లు ధ్వంసమయ్యాయి. 429 కి.మీ. మేర విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. దీని వల్ల విద్యుత్ శాఖకు రూ.19 కోట్ల వరకు నష్టం జరిగింది. ఇక, రూ.234 కోట్ల మేర నష్టం నీటిపారుదల శాఖకు కలిగింది. అలాగే, 23 జిల్లాల పరిధిలోని 3,045 ఇళ్లు ధ్వంసమైనట్టు ప్రాథమిక నివేదికలో గుర్తించారు. అంగన్వాడీలు, పాఠశాలలు, సీహెచ్‌సీలు, పీహెచ్‌సీలు, చేనేత మగ్గాలు అన్నీ కలిపి రూ.122 కోట్ల నష్టం వాటిల్లింది. మరోవైపు, 1,464 చోట్ల రిలీఫ్ క్యాంపులు ఏర్పాటు చేయగా 1,36,907 మందికి పునరావాసం కల్పించారు. సహాయక చర్యల కోసం ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం సుమారుగా రూ.32 కోట్లు ఖర్చు పెట్టినట్టు అధికారులు ప్రాథమిక నివేదికలో పేర్కొన్నారు.

# పరకామణి కేసులో రవికుమార్ ఆస్తులపై దర్యాప్తు!

>> మేరకు విలు వచేస్తాయనే అంశంపై విచారణ చేయాలని ఏసిబి డిజికి ఆదేశాలతో ఇప్పుడు రంగంలోకి దిగుతున్నారు. శుక్రవారం తిరుమలకు వచ్చిన అతుల్‌సింగ్ శ్రీవారి దర్శనానంతరం తిరుపతికి ఏసిబి కార్యాలయం చేరుకున్నారు. అక్కడ ఏసిబి అధికారులతో టిటిడిలో పరకామణిలో వ్యవహారంపై ఆరాతీసినట్లు సమాచారం. అక్కడ రోజువారీగా జరిగే కరెన్సీ నోట్లు, చిల్లరనాణేలు లెక్కింపు ప్రక్రియపై పరిశీలించి తదుపరి 2023ఏప్రిల్‌లో ఏం జరిగింది,ఎలా దొంగతనం చేశాడనే కోణంలో ఎంతకాలంగా అతను పరకామణిలో పనిచేశాడనే విషయాలపై తొలినుండి విచారణ చేపట్టి ఆస్తులు కూడబెట్టిన అంశంపై ఏసిబి రంగంలోకి దిగనుంది. ఇంకా అతని బ్యాంకు ఖాతాల లావాదేవీలపై కూడా సమాచారం సేకరించే అవకాశం లేకపోలేదననేది తెలుస్తోంది. 2023 ఏప్రిల్ నెలలో 920 అమెరికన్ డాలర్లు చోరీచేస్తూ పటుబడిన రవికుమార్ పై తిరుమల వన్‌టౌన్ పోలీసులు 24/2023లోనే కేసు కూడా నమోదు చేశారు. ఆ తరువాత సమగ్ర విచారణ చేయాల్సిన పోలీసులను టిటిడి పెద్దలు ఎవరు నీరుగార్చేలా ప్రోద్భలం చేశారనేది పూర్తిస్థాయి విచారణ తరువాత డిసెంబర్ 2వతేదీకి సిఐడి డిజి, ఏసిబి డిజి అందించే సీల్డ్‌కవర్ నివేదికల్లో వెల్లడికానుంది. ఇదిలా ఉండగా ఇప్పటికే పరకామణి కేసుకు సంబంధించి గతంలోనే హైకోర్టు న్యాయమూర్తి ఆదేశాలతో సిఐడి డిజి రవిశంకర్ అయ్యన్నార్ రెండువారాల క్రిందట తిరుమలకు చేరుకుని తిరుమల పోలీసుల నుండి పరకామణి చోరీ కేసుకు సంబంధించి రికార్డులను, సిడిలను, ఫైళ్ళను ,సిసికెమెరా పుటేజీలను స్వాధీనం చేసుకుని న్యాయమూర్తి ముందుంచిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఎఫ్ఐఆర్ నమోదు అయినప్పటి నుండి ఆ తరువాత చోటుచేసుకున్న పరిణామాలపై, లోక్‌అదాలత్‌లో రాజీ చేసుకోవడం వరకు అన్ని కోణాల్లోనూ చివరకు లోక్‌అదాలత్ న్యాయమూర్తి అంశంపై కూడా పూర్తిస్థాయిలో విచారణ జరగనుండటంతో ఎక్కడకు దారితీస్తుందనేది హాట్‌టాపిక్‌గా మారింది.

# దోషులకు ఉరిశిక్ష

>> ఉరిశిక్ష పడ్డ నిందితులు నష్టపరిహారంగా రూ.70 లక్షలు చెల్లించాలని ఇందులో రూ.50 లక్షలు హత్యకు గురైన మేయర్ కఠారి అనురాధ కుటుంబసభ్యులకు, ఈ కేసు ఫిర్యాదుదారుడైన సతీష్‌కుమార్ నాయుడుకు రూ.20 లక్షలు చెల్లించాలని కోర్టు ఆదేశించింది. అలాగే ఈ కేసు నేర విచారణ సమయంలో కేసును తప్పు ద్రోవ పట్టించడానికి అబద్దపు సాక్ష్యాలు చెప్పిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోర్టు ఆదేశించింది. ఈ కేసుకు సంబంధించిన వివరాలిలా వున్నాయి. 2015 నవంబర్ 17వ తేదీ చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్‌లో అప్పటి మేయర్ కఠారి అనురాధ, ఆమె భర్త కఠారి మోహన్‌లు దారుణ హత్యకు గురయ్యారు. మున్సిపల్ కార్యాలయంలోనే మేయర్ దారుణ హత్యకు గురికావడంతో ఈ హత్య రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కల్గించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు మేయర్ కఠారి అనురాధకు సమీప బంధువు అయిన శ్రీరామ్ చంద్రశేఖర్ అలియాస్ చింటూ ప్రధాన నిందితుడు అని, అలాగే వెంకటాచలపతి అలియాస్ ముల్బాగల్ వెంకటేష్, జయప్రకాష్‌రెడ్డి అలియాస్ రెడ్డి, తోటి మంజునాథ్, వెంకటేష్‌లతో పాటు మురుగన్, వెంకటయోగానందం, పరంధామలతో పాటు మొత్తం 23 మంది నిందితులని చిత్తూరు వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి కోర్టుకు ఛార్జ్‌షీటు దాఖలు చేశారు. మేయర్ దంపతుల హత్య జరిగిన రోజు ఉదయం ప్రధాన నిందితుడు చంద్రశేఖర్ అలియాస్ చింటూ కార్యాలయంలో ఈ కేసులో నిందితులుగా వున్న మొదటి 8 మంది సమావేశమై మేయర్ దంపతుల హత్యకు స్కెచ్ వేశారు. ఈ మేరకు అప్పటికే మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం చేరుకున్న మురుగన్ కార్యాలయంలో మేయర్ కఠారి అనురాధ ఆమె భర్త కఠారి మోహన్‌లు వున్నారని చంద్రశేఖర్ అలియాస్ చింటూకు ఫోన్ ద్వారా సమాచారం అందించాడు. చంద్రశేఖర్ అలియాస్ చింటూ, వెంకటాచలపతిలో తమ కదలికలను ఎవ్వరు గుర్తుపట్టకూడదని భావించి ముస్లీం మహిళలు ధరించి నల్లటి బురుఖాలు ధరించారు. చంద్రశేఖర్ ఒక లేడీస్ హ్యాండ్‌బ్యాగ్, వెంకటాచలపతి కూరగాయలు, కరివేపాకు వున్నట్లు ఒక స్టిక్ హ్యాండిల్ బ్యాగ్‌లు పట్టుకుని కార్యాలయంకి వచ్చి ప్రజలతో కలసిపోయారు. మిగిలిన ముగ్గురు నిందితులు వీరికి కొంత దూరంగా వుండి వీరిని అనుసరించారు. మురుగా మాత్రం కార్యాలయం బయట కారులో వుండి ఎదైనా అత్యవసర పరిస్థితి వస్తే అక్కడి నుండి నిందితులను అక్కడి నుండి తీసుకెళ్ళడానికి సిద్ధంగా వున్నాడు. మేయర్ ఛాంబర్ వద్దకు వెళ్ళిన వెంకటాచలపతి తన బ్యాగులో వున్న మూడు వేట కొడవళ్ళు తీసి జయప్రకాష్‌రెడ్డి అలియాస్ రెడ్డి, తోటి మంజునాథ్, వెంకటేష్‌లకు అందజేశాడు. ఆపై చంద్రశేఖర్ అలియాస్ చింటూ, వెంకటాచలపతిలు మేయర్ గది వైపు అడుగులు వేశారు. నేరుగా మేయర్ కఠారి అనురాధ దగ్గరకు వెళ్ళిన చంద్రశేఖర్ పిస్టల్‌ను మేయర్ తలకు గురిపెట్టి కాల్పులు జరుపడంతో ఆమె అక్కడికక్కడే కుప్పకూలిపోయింది. ఆపై చంద్రశేఖర్, వెంకటాచలపతిలో కఠారి మోహన్‌పై దాడికి ప్రయత్నించగా అక్కడే వున్న సతీష్‌కుమార్ నాయుడు కఠారి మోహన్‌ను రక్షించడానికి ప్రయత్నించగా నిందితులు అతని వెనుకవైపు వీపు భాగంను నరికి గాయపరిచారు. అదే సమయంలో వెంకటాచలపతి కఠారి మోహన్‌పై తన ఎయిర్ పిస్టల్‌తో కాల్పులు జరుపడంతో కఠారి మోహన్ ప్రాణభయంతో పరిగెత్తగా చంద్రశేఖర్, వెంకటాచలపతి, జయప్రకాష్‌రెడ్డి, మంజునాథ్, వెంకటేష్‌లు ఆయను వెంబడించి వేటకొడవళ్ళతో దాడి చేశారు. హత్యలు చేసిన నిందితులు అక్కడి నుండి తప్పుకున్నారు. కుప్పకూలిన మేయర్ కఠారి అనురాధ, ఆమె భర్త కఠారి మోహన్‌లను చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మేయర్ కఠారి అనురాధ మృతి చెందడంతో కఠారి మోహన్ పరిస్థితి ఆందోళనకరంగా వుండటంతో మెరుగైన చికిత్స కోసం వేలూరు సిఎంసి ఆసుపత్రికి తరలించగా ఆయన అక్కడ మృతి చెందారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో అప్పటి ఎస్పీ ఘట్టమనేని శ్రీనివాస్ ఆదేశాల మేరకు చిత్తూరు డిఎస్పీ లక్ష్మీ నాయుడు ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో కోర్టు 59మంది సాక్షులను విచారించింది.

## బాలికపై పలుమార్లు అఘాయిత్యం

**కోనసీమ బ్యూరో, అక్టోబరు 31 ప్రభాత వార్త:** మైనర్ బాలికపై తునిలో జరిగిన ఘటన మరువకముందే అంబేద్కర్ కోనసీమజిల్లాలో అలాంటి ఘటనే ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఐ.పోలవరం మండలంలోని బాణాపురమునకు చెందిన 10ఏళ్ళ (ఆరవ తరగతి చదువుతున్న) బాలికపై బాబిఅనే వ్యక్తి పలుమార్లు అఘాయిత్యంకి పాల్పడినట్లు తెలియ వచ్చింది. స్కూలుకు సమీపంలో ఉన్న ఒక భవనంలోకి తీసుకువెళ్లి బాలిక బట్టలు విప్పి వికృతి చేష్టలు చేశాడని బాలిక తల్లి పేర్కొన్నారు. బిల్డింగ్ లోంచి బయటికి రావడం చూసి బాలిక తల్లి నిలదీయడంతో బయటకు ఈ విషయం వెల్లడైంది. దీనిపై జిల్లా ఎస్పీకి బాలిక తల్లి బంధువులు ఫిర్యాదు చేశారు. ఎస్పీ ఆదేశాలతో బాలిక తల్లి నుండి పిర్యాదు తీసుకుని 6ఎ ఫోక్సో, సెక్షన్ 725 కేసు పోలీసులు నమోదు చేశారు.

# చర్చలు సఫలం

>> చెల్లింపునకు ప్రభుత్వం అంగీకరించింది. వచ్చేనెల బకాయిలు మొత్తం ఒకే విడతలో చెల్లిస్తామని ఏపీ ప్రైవేటు ఆస్పత్రుల అసోషియేషన్(ఆశ) ప్రతినిధులకు మంత్రి సత్యకుమార్ యాదవ్ హామీ ఇచ్చారు. బకాయిల చెల్లింపుపై మంత్రి స్పష్టమైన హామీ ఇవ్వడంతో వైద్యసేవల పునరుద్ధరణకు యాజమాన్యాలు అంగీకరించాయి. రాష్ట్ర సచివాలయంలోని మంత్రి సత్యకుమార్ ఛాంబరులో మంత్రి, అసోసియేషన్ ప్రతినిధుల మధ్య చర్చలు జరిగాయి. ప్రభుత్వ బకాంఖలను వన్ టైం కింద చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి వారికి హామీ ఇచ్చారు. ఆశా ప్రతినిధులనుద్దేశించి మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో సమస్యల పరిష్కారం గురించి ఎప్పటికప్పుడు చర్చించాను. వన్ టైం చెల్లింపు విధానంలో సమస్య శాశ్వత పరిష్కారానికి సిఎం సిద్ధంగా ఉన్నారు. వన్ టైం చెల్లింపు విధానం అమల్లోకొచ్చేలోగా మరో రూ.250 కోట్లు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటా. యూనివర్సల్ హెల్త్ పాలసీ కింద తీసుకునే నిర్ణయాల్లో సంఘం ప్రతినిధులను భాగస్వాములను చేస్తా. పెండింగులో ఉన్న ఆసుపత్రుల బిల్లుల పరిశీలనలకు యుద్ధప్రతిపాదికన సుమారు 50 మంది వైద్యులను నియమిస్తున్నాం. డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉన్నందున రోగుల ఆరోగ్య సంరక్షణను దృష్టిలో ఉంచుకుని వెంటనే వైద్య సేవలను కొనసాగించాలి "అని తెలిపారు. రెండువిడతల్లో ఇప్పటికే రూ.488 కోట్లు చెల్లింపు..బకాయిలను వెంటనే వెల్లించాలని కోరుతూ అక్టోబరు 10 నుంచి డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు నెట్వర్క్ ఆసుపత్రుల యాజమాన్యాలు సేవలు నిలిపివేశాయి. అప్పటి నుంచి ఇప్పటివరకు మంత్రి సత్యకుమార్ చొరవతో ప్రభుత్వం రెండు విడతల్లో కలిపి రూ.488 కోట్లు విడుదలచేసింది. మరో విడత కింద రూ.250 కోట్లు చెల్లించేందుకు చర్యలు మొదలయ్యాయి మిగిలిన బకాయిలను నెట్వర్క్ ఆసుపత్రులకు ప్రభుత్వం బ్యాంకుల నుండి పొందిన రుణాల ద్వారా వన్ టైం విధానంలో చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది..కూటమి ప్రభుత్వం చెల్లించిన మొత్తం రూ. 4,143 కోట్లు. ఇందులో గత వైకాపా ప్రభుత్వ బకాయిలు రూ.2,403.92 కోట్లున్నాయి. అలాగే కూటమి ప్రభుత్వం హయంలో ట్రస్టు ద్వారా జరిగిన వైద్య సేవలకైన మొత్తంలో రూ. 1739.28 కోట్లు చెల్లించింది. ప్రస్తుతానికి చెల్లించాల్సిన బకాయిల విలువ రూ.2,500 కోట్ల వరకు ఉంది. మంత్రితో ఆశా ప్రతినిధులు జరిపిన చర్చల్లో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు సిఇఓ దినేష్ కుమార్‌పాల్గొన్నారు. నవంబర్ 15లోపు 250 కోట్ల రూపాయలు విడుదల చేసేందుకు ప్రభుత్వంఅంగీకరించిందని అసోషియేషన్ వెల్లడించింది. ఈమేరకు ఏపీ స్పెషాలిటీ ఆసుపత్రుల అసోసియేషన్ ప్రకటనను విడుదల చేసింది.

# శత్రువుల ఇళ్లలోకి చొరబడి కొడతాం

## కాంగ్రెస్ వల్లే కాశ్మీర్‌లో సమస్యలు

## సర్దార్ పటేల్‌ను పట్టించుకోలేదని విమర్శలు

## ప్రత్యేక నాణెం, పోస్టల్ స్టాంపు విడుదల

**అహ్మదాబాద్, అక్టోబరు 31:** శత్రువులకు భారత్ ఇచ్చే సమాధానం ఇప్పుడు చాలా స్పష్టంగా, బలంగా ప్రపంచానికి కనిపించేలా ఉంది... ఎవరైనా భారత్ వైపు కన్నెత్తి చూసే సాహసం చేస్తే, భారత్ వారి ఇంట్లోకి చొరబడి మరీ దెబ్బకొడతాం అని ప్రధానమంత్రి నరేంద్రమోడీ పరోక్షంగా పాకిస్తాన్‌ను హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్‌తో భారత్ శక్తి ఏమిటో ప్రపంచమంతా చూసింది. నేడు పాకిస్తాన్‌కు, ఉగ్రవాద నిర్వాహకులకు భారత్ అసలైన శక్తి ఏంటో బాగా తెలుసు అని పేర్కొన్నారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం గుజరాత్‌లోని "స్టాట్యూ ఆఫ్ యూనిటీ" వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. "ఆపరేషన్ సిందూర్" ద్వారా శత్రు భూభాగంలోకి ప్రవేశించి మరీ దాడులు చేయగలమని భారత్ నిరూపించిందని ఆయన స్పష్టం చేశారు. దేశ భద్రత విషయంలో తమ ప్రభుత్వ దృఢవైఖరి, సర్దార్ పటేల్ ఆశయాలకు అనుగుణంగానే ఉందని ఆయన పేర్కొన్నారు. అలాగే కాంగ్రెస్‌పై ప్రధాని తీవ్ర విమర్శలుచేశారు.

**కశ్మీర్‌పై పటేల్ ఆకాంక్షలు**

కశ్మీర్ పూర్తిగా భారత్‌లో కలవాలని పటేల్ కోరుకున్నారని, అయితే ఆ సమయంలో నెహ్రూ ఆ అభిప్రాయాన్ని గౌరవించలేదని ప్రధాని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ పటేల్ ఆశయాలను పూర్తిగా మరిచిపోయిందని ఆరోపించారు. పటేల్ దూరదృష్టిని కాంగ్రెస్ మరచిపోయిందన్న ప్రధాని, ఆయన అభిప్రాయాలను నెహ్రూ గౌరవించలేదని చెప్పారు. కాంగ్రెస్ తప్పు వల్ల కశ్మీర్‌లో కొంతభాగాన్ని పాకిస్థాన్ ఆక్రమించిందని వివరించారు. ఇప్పుడు చొరబాటుదారులతో కలిసి విపక్షాలు రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. "గత ప్రభుత్వాలు ఓటు బ్యాంకుల కోసం దేశ భద్రతను పణంగా పెట్టాయి. దేశం బలహీనపడినా చొరబాటుదారుల కోసం పోరాడేవారు పట్టించుకోరు. కానీ దేశ భద్రత, గుర్తింపు ప్రమాదంలో పడితే ప్రతి పౌరుడూ ప్రమాదంలో పడినట్లే. అందుకే, చట్టవిరుద్ధంగా నివసిస్తున్న ప్రతి చొరబాటుదారుడిని దేశం నుంచి తొలగించాలని మనం సంకల్పించుకోవాలి" అని ఆయన పిలుపునిచ్చారు. కేవలం బాహ్యాశత్రువులకే కాకుండా నక్సలిజం, చొరబాట్లు వంటి అంతర్గత సవాళ్లను ఎదుర్కోవడంలో కూడా తమ ప్రభుత్వానికి పటేల్ ఆదర్శాలే మార్గనిర్దేశం చేస్తున్నాయని తెలిపారు. చొరబాట్లు దేశ ఐక్యతకు పెను ముప్పుగా పరిణమించాయని ప్రధాని హెచ్చరించారు. దేశ సమగ్రతకు నక్సలిజం ముప్పుగా పరిణమించిందని, దాన్ని అంతం చేస్తున్నామని వివరించారు. దేశ ప్రజలంతా ఐక్యంగా ఉండాలని, విభజన శక్తుల కుట్రలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. పటేల్ జయంతి సందర్భంగా ఆయన స్మారకార్థం ప్రత్యేక నాణెం, పోస్టల్ స్టాంపును విడుదల చేసినట్టు మోడీ వెల్లడించారు. ఈ వేడుకల్లో సైనిక దళాల కవాతు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



# వచ్చే మూడేళ్లలో అమరావతి తొలి దశ పూర్తి

## - నిర్దేశిత సమయానికి పనులు పూర్తవ్వాలి - పెండింగ్‌లోని రిటర్నబుల్ ప్లాట్లను త్వరగా రిజిస్ట్రేషన్ చేయాలి - సిఆర్‌డిఎ సమీక్షలో సిఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబర్ 31,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని నిర్మాణ పనులు జాప్యం లేకుండా జరగాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నిర్దేశించుకున్న లక్ష్యానికి నిర్మాణాలు పూర్తి కావాలని చెప్పారు. రాజధాని నిర్మాణ పనుల పురోగతి, బ్యూటిఫికేషన్, రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ వంటి అంశాలపై శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో సీఎం చంద్రబాబు సమీక్షి ంచారు. ఏయే నిర్మాణాలను ఎంత వరకు పూర్తి చేశారు..? వర్క్ ఫోర్స్ ఏ మేరకు ఉంది..? నిర్మాణాలకు అవసరమైన మెటీరియల్, మెషినరీని ఆయా సంస్థలు ఏ మేరకు సమకూర్చుకున్నాయనేదానిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏయే భవనాలను ఎప్పటిలోగా పూర్తి చేయాలో నిర్దిష్ట సమయాన్ని నిర్దేశించుకున్నామని... ఆ మేరకు పనులను పూర్తి చేయాల్సిందేనని సీఎం స్పష్టం చేశారు. నిర్మాణాల్లో వేగంతో పాటు.. నాణ్యత ప్రమాణాలను పక్కాగా పాటించాలని ఆదేశించారు. పనుల పురోగతిపై ప్రతి 15 రోజులకోసారి సమీక్షి స్తానని చెప్పారు. ప్రస్తుతం వర్షాల కారణంగా నిర్మాణ పనుల్లో కొంత మేర జాప్యం జరిగినా.. రానున్న రోజుల్లో దాన్ని భర్తీ చేసేలా నిర్మాణాల్లో వేగం పెంచాలని చంద్రబాబు సూచించారు. ఇంకా కొన్ని నిర్మాణ సంస్థలు వర్క్ ఫోర్స్, మెషీనరీని పూర్తి స్థాయిలో కేటాయించలేదని... ఇలా ఉన్న సంస్థలు తమ పనితీరు మెరుగుపరుచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇక రాజధాని భవనాల నిర్మాణాలకు అవసరమైన గ్రావెల్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని అన్నారు. ఈ మేరకు గనుల శాఖతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి చెప్పారు. రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఎంతవరకు పూర్తైందని సీఎం ఆరా తీశారు. రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ల విషయంలో రైతులకు ఏ మాత్రం ఇబ్బందులు రానివ్వొద్దని మంత్రి నారాయణ, అధికారులను సీఎం ఆదేశించారు. ఈ సందర్భంగా రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లకు సంబంధించిన వివరాలు అధికారులు అందించారు. ఇంకా 2,471 మంది రైతులకు రిటర్నబుల్ ప్లాట్లను రిజిస్ట్రేషన్లు చేయాల్సి ఉందని.. ఇవి కూడా చిన్నపాటి సాంకేతిక, రైతుల వ్యక్తిగత అంశాల కారణంగా పెండింగులో ఉన్నాయని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. తాను కూడా త్వరలోనే రాజధాని రైతులతో సమావేశమవుతానని ముఖ్యమంత్రి తెలిపారు. రాజధానిలో నిర్మాణాలకు ఎంతటి ప్రాధాన్యమిస్తున్నామో..గ్రీనరీ, సుందరీకరణ, పరిశుభ్రతకు కూడా అంతే ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం స్పష్టం చేశారు. రాజధానుల గార్డెనింగ్, బ్యూటిఫికేషన్ వంటి వాటిల్లో ఎలాంటి రాజీపడొద్దని సూచించారు. ఇక ప్రైవేట్ సంస్థలు చేపట్టే నిర్మాణాలు కూడా ఐకానిక్ మోడల్లో ఉండేలా చూడాలని ఆయా సంస్థల ప్రతినిధులను కోరాలని అధికారులకు సూచించారు. అమరావతికి వరల్డ్ క్లాస్ సిటీ లుక్ రావాలంటే హైరెయిజ్ బిల్డింగులు ఉండాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

## రైతుల కష్టాలు తీర్చడంలో చంద్రబాబు ప్రభుత్వం విఫలం: సిపిఐ రామకృష్ణ

**విజయవాడ,అక్టోబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** మొంథా తుఫానున వల్ల తీవ్ర పటం నష్టం జరిగింది అని సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ అన్నారు. గిట్టుబాటు ధరలు లేక అనేక ఇబ్బందులు పడుతున్న రైతులకు తుఫాను శాపం...రైతుల కష్టాలు తీర్చడంలో చంద్రబాబు సర్కార్ విఫలం...బుడమేరు వరద సమయంలో చంద్రబాబు ఇచ్చిన హామీలు బుట్ట దాఖలయ్యాయి. చంద్రబాబు ప్రభుత్వం రైతులకు భరోసా ఇవ్వలేదన్నారు. సత్యసాయి జయంతి ఉత్స వాలకు మంత్రుల కమిటీ ఏర్పాటు హాస్యాస్పదంగా ఉందన్నారు. బాబా జయంతి వేడుకల కోసం సత్యసాయి ట్రస్ట్ ఏర్పాట్లు చేస్తోంది...మంత్రులకు పనిపాటా లేనట్లు ఉందని సిపిఐ రామకృష్ణ అన్నారు.అయితే,చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే తుఫాను భాధితులను ఆదుకోండి అని సిపిఐ రామకృష్ణ సవాల్ చేశారు. టీడీపీ ఎంఎల్ఏలు కబ్జాకోరులుగా మారిపోయారు...ఎంఎల్ఏల కబ్జాలపై ముఖ్యమంత్రి ఎందుకు చర్యలు తీసుకోలేదు అని డిమాండ్ చేశారు. చంద్రబాబు పబ్లిసిటీ పిచ్చి పట్టిందని ఆయన విమర్శలు గుప్పించారు. నారా లోకేష్ రెడ్‌బుక్‌లో టీడీపీ నేతల దాష్టీకాలు కనబడవా?...రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టడంలో పవన్‌కళ్యాణ్ విఫలం అయ్యారు. సీజ్ ది షిప్ అన్నారు...కనీసం ఒక్క ఆటో కూడా సీజ్ చేయలేకపోయారని రామకృష్ణ మండిపడ్డారు.

# కల్తీనెయ్యి కేసు అక్రమాలు వైవి చుట్టూనే!

## - కదులుతున్న టిటిడి గత పెద్దల గుట్టు - ఎసిబి కోర్టులో అప్పన్న కస్టడి పిటిషన్



**తిరుమల,అక్టోబర్ 31ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూల తయారీలో కల్తీనెయ్యి సరఫరాచేసిన పాపంలో సూత్రధారులైన గత టిటిడి పెద్దల అవినీతిగుట్టు రట్టయ్యే సమయం ఆసన్నమైంది. ఇందులో ముఖ్యంగా 2022లో అప్పటి టిటిడి బోర్డు ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి అక్రమాలు భారీగానే ఉన్నాయని సిబిఐ సిట్ అధికారులు ఆధారాలు సేకరించారు. ఈ కీలకమైన సంచలన కేసులో వైవి సుబ్బారెడ్డి అంతరంగికుడు వ్యక్తిగత సహాయకుడుగా (పిఎ)గా వ్యవహరించిన కె.చిన్నఅప్పన్నను సిట్ అధికారులు అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కల్తీనెయ్యి గుట్టులో కీలకంగా సిట్ సుబ్బారెడ్డిని భావిస్తోంది. ఇంకా మరింత కీలక సమాచారం సేకరించడానికి అప్పన్నను కస్టడీకి తీసుకునేందుకు సిబిఐ సిట్ అధికారులు నెల్లూరు ఏసిబి కోర్టులో శుక్రవారం కస్టడీ పిటిషన్ దాఖలు చేశారనేది తెలుస్తోంది. న్యాయమూర్తి నేడు విచారణ చేసి కస్టడీకి ఇచ్చే అవకాశం ఉందని సిట్ అధికారులు భావిస్తున్నారు. కల్తీ నెయ్యి వ్యవహారంలో 2022లోనే అప్పన్న సుబ్బారెడ్డి వద్ద పనిచేస్తూ భారీగా కుట్రలకు తెరలేపారని, బోలేబాబాడెయిరీతోబాటు ఏఆర్ డెయిరీ,వైష్ణవి డెయిరీ, ప్రీమియర్‌అగ్రిఫుడ్స్‌తో ఒప్పందంతో భారీగా కమీషన్లు 50లక్షల వరకు రాబట్టారనేది సిట్ విచారణలో వెలుగుచూసిన అంశాలు.అంతేగాక అప్పన్న బ్యాంకు లావాదేవీలోల్ల 4.50కోట్ల రూపాయలు నిల్వ ఉండటం, ఆయనపేరున కొన్ని చోట్ల 14వరకు స్థలాలు, ప్లాట్లు ఉన్నాయని సిట్ సేకరించిన సమాచారం. ఈ సమాచారంతో మరింత కీలకంగా ఆధారాలు రాబట్టేందుకు మాజీ ఛైర్మన్, రాజ్యసభసభ్యుడు వైవి సుబ్బారెడ్డికి నోటీసులు జారీచేసి విచారణ చేయాలని సిట్ నిర్ణయించింది. అప్పన్నను కస్టడీకి తీసుకునే ముందు వైవి కి నోటీసులు జారీకానున్నాయి. కల్తీనెయ్యి బాగోతంలో ఇప్పటికే కొనుగోళ్ళ జిఎంను పూర్తిగా విచారణ చేసిన సిట్ ఆ సమాచారంతో సుబ్బారెడ్డిని విచారణ చేయాలని ఏసిబి న్యాయమూర్తికి వివరించినట్లు తెలుస్తోంది. 2019లో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అప్పటి సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాబాయి వైవి సుబ్బారెడ్డిని టిటిడి బోర్డు ఛైర్మన్‌గా నియమించింది, 2022లోనూ ఆయనకు మళ్ళీ ఛైర్మన్ పదవిని కట్టబెట్టారు. ఆ సమయంలో ఆయన తన అనుచరులకు పెత్తనం ఇచ్చారనేది సిబిఐ సేకరించిన సమాచారం. 2020నుండే నెయ్యిసరఫరా టెండర్లు దక్కించుకుని చివరకు కల్తీనెయ్యి పంపిన కేసు విచారణలో కీలక పరిణామాలు ఇప్పుడు చోటుచేసుకుంటున్నాయి. కల్తీనెయ్యి పాపంలో అసలు సూత్రధారులు ఎవరున్నారనే విషయం ఇప్పుడు తేల్చేపనిలో నిమగ్నమైంది. ఇప్పటికే కల్తీనెయ్యి పాపంలో పాత్రధారులైన ఏఆర్ డైరీ ఎండి రాజశేఖరన్‌తోబాటు సరఫరా దారులు ఉత్తరప్రదేశ్‌కు, ఉత్తరాఖండ్ రూర్కే బోలేబాబాడైరీకి చెందిన అప్పటి డైరెక్టర్లు విపిన్‌జైన్, పోమిల్‌జైన్, వైష్ణవీడైరీ (పెనుబాక)సిఇఒఅపూర్వవినయ్‌కాంత్‌చావ్దాలను అరెస్టుచేసింది. తాజాగా అప్పన్న అరెస్ట్‌తో కల్తీనెయ్యి గుట్టులో విస్తుబోయే విషయాలు వెల్లడయ్యాయి.

# పెహల్గాం సైనికులు, సిఆర్‌పిఎఫ్ సిబ్బందికి కేంద్రం అవార్డులు

## తెలుగు రాష్ట్రాల నుంచి ఏడుగురి ఎంపిక

## మొత్తం 1,463 మందికి ఏక్తా అవార్డులు

**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** ఈ యేడాది ఏప్రిల్‌లో పెహల్గాంలో పర్యాటకులపై పాక్ ప్రేరేపిత ఉగ్ర వాదులు జరిపిన దాడి తరువాత ఉగ్రవాద ఆపరేషన్‌లో పాల్గొన్న 40 మంది సైనికులతో పాటు పారా మిలటరీ అధికారులకు కేంద్రం ప్రత్యేక అవార్డులను ప్రకటించింది. వీరిలో కా శ్మీర్ రేంజి ఐజి వికె బిర్ది, శ్రీనగర్ ఎస్‌పి సందీప్ చక్రవర్తి, జమ్మూ కాశ్మీర్ పోలీసు విభాగంలోని 19 మంది పోలీసులతో పాటు సిఆర్‌పిఎఫ్‌కు చెందిన 21 మంది అధికారులు, సిబ్బంది కూడా ఉన్నారు. దివంగత కేంద్ర హోంమంత్రి సర్దార్ వల్లభ్‌భాయి పటేల్ జన్మదినం సందర్భంగా అక్టోబరు 31న ప్రతీయేటా నిర్వహించే ఏక్తాదివస్ రోజున ఈ అవార్డులను కేంద్ర హోంశాఖ ప్రకటించింది. దీంతోపాటు దేశవ్యాప్తంగా నక్స లిజంతో పాటు ఉగ్రవాదం విషయంలో ఆయా రాష్ట్రాల పోలీసులతో కలిసి పోరాడుతున్న పారా మిలటరీ బలగాలు, ఆయా రాష్ట్రాల పోలీసులు మరో 1463 మందికి ప్రత్యేక ఆపరేషన్ అవార్డులను కేంద్రం ప్రకటించింది.
ఇందులో తెలంగాణ నుంచి హెడ్ కానిస్టేబుల్ ఎ. లక్ష్మణ్ రావు వున్నారు. దీంతోపాటు దేశవ్యాప్తంగా కీలక కేసుల విచారణలో ఉత్తమ ప్రతిభ కనబరచిన ఆయా రాష్ట్రాల అధికారులు మరో 93 మందికి కూడా కేంద్రం అవార్డులను ప్రకటించింది. ఇందులో తెలుగు రాష్ట్రాల నుంచి ఒక ఎస్‌పి, మరో అదనపు ఎస్‌పిసహా ఏడుగురు అధికారులున్నారు. ఎపి నుంచి ఐపిఎస్ అధికారి అద్నాం నయీం హాష్మీ, అదనపుఎస్‌పి భీమారావు, డిఎస్‌పి జయసూర్య, ఎస్ఐ నసీరుల్లా వున్నారు. తెలంగాణ నుంచి ఇన్‌స్పెక్టర్లు నగరి చంద్రబాబు, ఉపేంద్రరావు, తిరుపతి ఉన్నారు. వీరితోపాటు ఫోరెన్సిక్ లాబ్ విభాగంలో విచారణాధికారులకు కీలక ఆధారాలు అందించడంలో విశేష ప్రతిభ కనబర చిన మరో తొమ్మిది మంది అధికారులకు కేంద్రం అవార్డులు ప్రకటించింది. వీరిలో ఎపి నుంచి అసిస్టెంట్ డైరెక్టర్ ఫణిభూషణ్ ఉన్నారు. వీరంతా కేంద్ర హోంశాఖ మంత్రి దక్షతా పథక్ అవార్డులను అందుకోనున్నారు.

## 'లై డిటెక్టర్ టెస్టుకు, సిబిఐ విచారణకు, చివరికి నార్కో టెస్టుకైనా సిద్ధం

### - మాజీ మంత్రి జోగి రమేష్

**విజయవాడ,అక్టోబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ పై వైసీపీ నేత జోగి రమేశ్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేసారు.తాను నారా వారి సారా వ్యవహారాన్ని బయటపెట్టినందుకే తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, తనను ఓ కేసులో ఇరికించి పార్టీని దెబ్బతీయాలని చూస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు.
జోగి రమేశ్ మాట్లాడుతూ, "రాష్ట్రంలో నారా వారి సారా దందాను ఇబ్రహీంపట్నం కేంద్రానికి వెళ్లి మరీ ప్రజల ముందు ఉంచాను. అప్పటి నుంచే నాపై కుట్రలు మొదలుపెట్టారు. ఈ అంశాన్ని రాజకీయంగా పక్కదారి పట్టించేందుకే నన్ను లక్ష్యంగా చేసుకున్నారు. చంద్రబాబు, లోకేశ్ నన్ను బద్నాం చేసి, వైసీపీని డ్యామేజ్ చేయాలని దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు" అని విమర్శించారు. ఈ క్రమంలో తాను ఏ విచారణకైనా సిద్ధమని ఆయన స్పష్టం చేశారు. "లై డిటెక్టర్ టెస్టుకు, సీబీఐ విచారణకు, చివరికి నార్కో టెస్టుకైనా నేను సిద్ధం. తిరుమల వెంకన్న సన్నిధిలో ప్రమాణం చేస్తానని చెప్పాను. విజయవాడ దుర్గమ్మ వద్ద నా కుటుంబంతో సహా ప్రమాణం చేశాను. అయినా ఎవరూ స్పందించడం లేదు" అని జోగి రమేశ్ తెలిపారు. చంద్రబాబు తన హృద యాన్ని, వ్యక్తిత్వాన్ని



సంఘటిత ర్యాలీ దృశ్యం

## సర్దార్ పటేల్ 150వ జయంతి సందర్భంగా విజయవాడలో సంఘటిత యాత్ర

**విజయవాడ, అక్టోబర్ 31,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలంతా సంఘటితంగా ఉంటే దేశం,రాష్ట్రం అభ్యున్నతిని సాధిస్తాయని పలువురు వక్తలు అన్నారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా విజయవాడలో సంఘటిత యాత్ర(ర్యాలీ )నిర్వహించారు. శుక్రవారంఇందిరాగాంధీ స్టేడియం నుంచి బెంజిసర్కిల్ వరకు ర్యాలీ సాగింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ , ఎంపీ కేశినేని శివనాథ్ ఇతర నాయకులు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ... దేశాన్ని ఒక్కటిగా చేసిన మహనీయుడు సర్దార్ పటేల్ అని కొనియాడారు. ఆయన కలలు సాకారం చేసేలా ఆయన జయంతి రోజు సమైక్యత పరుగు నిర్వహిస్తున్నామని తెలిపారు. భారత దేశ తొలి హోమ్ మినిస్టర్‌గా పనిచేసిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ కారణంగా భారతదేశమంతా సమైక్యంగా ఉందన్నారు. స్వేచ్ఛతో ముందుకు వెళుతున్నామని తెలిపారు. ఆయన 150వ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా పటేల్‌ను స్మరిస్తూ కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. దేశంలో ఉన్న 560 సంస్థానాలను కలిపి భారతదేశం అంతా ఒకటిగా చేసిన వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని పేర్కొన్నారు. స్వాతంత్రం తర్వాత కూడా ఆయన నిరంతర కృషితో ప్రజల కోసం, దేశం కోసం పనిచేశారన్నారు. నిజాంలు స్వయం ప్రతిపత్తి కోరితే దేశమంత సమైక్యంగా ఉండాలని దేశంలో అందరూ భాగస్వామ్యం కావాలని వారికి గట్టిగా చెప్పిన వ్యక్తి పటేల్ అని చెప్పుకొచ్చారు. ఆయన నేతృత్వంలో జమ్మూకాశ్మీర్ సమస్యను పరిష్కరించేందుకు కూడా కృషి చేశారని తెలిపారు. ఆనాడు నెహ్రూ తొందర పాటు నిర్ణయం వల్ల నాటి నుంచి 2019 వరకు ఆ సమస్య అలాగే ఉందన్నారు. ప్రధాని మోడీ రెండోసారి అధికారంలోకి రాగానే 370 అధికరణ కింద జమ్ము కాశ్మీర్‌ను భారత్‌లో విలీనం చేశారన్నారు. భారతదేశ ప్రజలందరూ స్వదేశీ వస్తువుల్ని కొనుగోలు చేయాలని కోరారు. లోకల్ ఫర్ వోకల్ నినాదాన్ని అందుకొని మనవారిని మనమే ప్రోత్స హించుకోవాలని సూచించారు.

## వివేకా హత్యపై సిబిఐ కోర్టులో సునీతారెడ్డి పిటిషన్

### నాలుగో తేదీకి విచారణ వాయిదా

**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** మాజీమంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసుపై విచారణను కొనసాగించాలని నాంపల్లి సిబిఐ కోర్టులో ఆ యన తనయ సునీతారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ నవంబరు నాలుగవ తేదీకి వాయిదా పడింది. సునీతా రెడ్డి పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరి గింది. ఈ కేసులో నిందితులుగా వున్న అవినాష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, దేవిరెడ్డి శంకర్‌రెడ్డిపాటు ఇతర నిందితులు కౌంటర్ దాఖలు చేయగా ఏ2గా వున్న సునీల్‌యాదవ్ ఇందుకు సమయం కోరారు. దీనిని పరిగణలోకి తీసు కున్న సిబిఐ కోర్టు తదుపరి విచారణను వాయిదా వేసింది.

# మాగాణి రైతులను ఆదుకుంటాం

## - పంట నష్టాన్ని తగ్గించేందుకు రైతులు శాస్త్రీయ పద్ధతులు పాటించాలి : మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ అక్టోబర్ 31,ప్రభాతవార్తప్రతినిధి:** మొంథా తుఫాన్ ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో వరి పంటలకు నష్టం వాటిల్లిన నేపథ్యంలో, పంట రక్షణ చర్యలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు జాయింట్ డైరెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రైతుల కష్టానికి ప్రతిఫలం లభించేలా ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి అచ్చెన్న తెలిపారు. పంట నష్టం తగ్గించేందుకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యవసాయ, హార్టికల్చర్, గ్రౌండ్ వాటర్ మరియు మెట్రోలాజికల్ అధికారులతో సమన్వయం కలిగి పనిచేయాలని సూచించారు. ప్రతి మండల వ్యవసాయాధికారి స్థాయిలో పంట నష్టం అంచనాలు ఖచ్చితంగా సేకరించి, రైతులకు తక్షణ ఉపశమనం కల్పించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో శాస్త్రవేత్తల సహాయంతో పంట రక్షణ పద్ధతులు అమలు చేయాలని సూచించారు. రైతుల సమస్యలు, నష్టాలపై అధికారుల నుంచి సమగ్ర నివేదిక అందించాలని, వాటిని త్వరగా ప్రభుత్వానికి సమర్పించి సాయం అందించే దిశగా చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. రైతు భవిష్యత్తు మనకు ప్రాధాన్యం. ప్రతి ధాన్యపు గింజ విలువైనది. రైతుకు నష్టం రాకుండా ప్రతి అధికారి నిబద్ధతతో వ్యవహరించాలి అని పేర్కొన్నారు. కృష్ణా జిల్లాలో పంట ముంపు ప్రాంతాలు పర్యటించినప్పుడు రైతులు తమ పంట నష్టం క్రింద నమోదు చేసుకుంటే ఆ భూమిపై పండిన వరి అమ్ముకోడానికి అవ్వదు.

# విధి నిర్వహణలో మహిళా ఉద్యోగుల పాత్ర కీలకం

## - సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ ఎల్.స్వర్ణలత

**విజయవాడ,అక్టోబరు 31,ప్రభాత వార్తప్రతినిధి:** ప్రభుత్వ కార్యాలయా లలో పనిచేసే మహిళా ఉద్యోగులు అధికారులు విధి నిర్వహణలో అం దించే సేవలు ఎంతో కీలకం అని ప్రజ లకు ప్రభుత్వానికి వారధి అయిన సమా చార పౌర సంబంధాల శాఖ లో అత్యంత సమర్ధవంతం గా సేవ లందించిన సూపరింటెండెంట్ ఎం.రూ పవాణి, విజయవాడ రాష్ట్ర సమాచార కేంద్రం, లైబ్రేరియన్ గా పనిచేస్తున్న జాస్తి వెంకటలక్షి ్మ పనితీరు అభినందనీ యమని సమాచారశాఖ అదనపు సం చాలకులు ఎల్.స్వర్ణలత అన్నారు.ఆమె శుక్రవారం పదవి విరమణ చేయనున్న రూపవాణి, వెంకటలక్షి ్మ లకు రాష్ట్ర సమచార , పౌర సంబంధాల కమిష నర్

# తిరుమల సమాచారం





## దేవుని కృపకు పాత్రులవ్వాలనే మెట్లోత్సవం

### - దాససాహిత్యకళాకారులతో భక్తితో పాదయాత్ర

**తిరుమల,అక్టోబర్ 31ప్రభాతవార్తప్రతినిధి:** ఎందరో మహనీయులు భగవంతునిపై భక్తిప్రపత్తులతో తిరుమలకొండలను అధిరోహించి, స్వామివారి వైభవాన్ని దశదిశలా వ్యాప్తిచేశారని టిటిడి బోర్డు సభ్యుడు జి.భానుప్రకాశ్‌రెడ్డి తెలిపారు. మహనీయుల అడుగుజాడల్లో నడిచి ఆ దేవదేవుని కృపకు అందరూ పాత్రులు కావాలనే తలంపుతో టిటిడి ఏటా మెట్లోత్స వం నిర్వహిస్తుందన్నారు. త్రైమాసిక మెట్లోత్స వం శుక్రవారం వేకువజామున అలిపిరి పాదాలమండపం వద్దనుండి మొదలైంది. ఇలాంటి మెట్లోత్స వంలో పాల్గొనడం పూర్వజన్మసుకృతంగా భావిస్తున్నామన్నారు. దాససాహిత్యప్రాజెక్టు ప్రత్యేక అధికారి ఆనందతీర్థాచార్యులు ,పలురాష్ట్రాల నుండి వచ్చిన దాససాహిత్యప్రాజెక్టు భజనమండళ్ళ కళాకారులు భక్తితో గోవిందనామస్మరణలు, భజనలు చేసుకుంటూ అలిపిరి మెట్లదారిలో తిరుమలకు వచ్చారు. అందరూ కలసి ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు.

## త్వరలో శ్రీవారి వైద్యసేవ

### - దేశవ్యాప్తంగా టిటిడి ఆలయాల్లో శ్రీవారిసేవ - ఇఒ సింఘాల్,అదనపు ఇఒ చౌదరి



**తిరుమల,అక్టోబర్ 31ప్రభాత వార్తప్రతి నిధి:** ధార్మికసంస్థ తిరుమలతిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆస్పత్రుల్లో రోగులకు ఇతోధిక సేవలందించేందుకు శ్రీవారివైద్యసేవ త్వరలోనే ప్రారంభిస్తున్నట్లు టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. తిరుపతి-తిరుమలలోని అశ్వినీ ఆస్పత్రి, ఆయుర్వేద ఆస్పత్రి, స్విమ్స్,బర్డ్ ఆస్పత్రులతోబాటు చిన్న పిల్లల ఆస్పత్రుల్లో రోగులకు సేవచేయనున్నారని చెప్పారు. ఇందుకు సంబంధించి శ్రీవారివైద్యసేవసెల్‌ను ప్రత్యేకంగా ఏర్పాటుచేయాలని సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవికి ఆదేశించారు. శ్రీవారిసేవకులకు డిసెంబర్‌నెలలో ట్రైనర్లకు శిక్షణాకార్యక్రమంతో మరింత చక్కటి సేవలందిస్తారని అభిప్రాయం వెలిబుచ్చారు. శ్రీవారిసేవపై శుక్రవారం సాయంత్రం టిటిడిపరిపాలన భవనంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి,జెఇఒ వీరబ్రహ్మం, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఐటి జిఎం ఫణికుమార్‌నాయుడు, బర్డ్ ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ జగదీశ్, స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వికుమార్, పద్మావతిచిన్నపిల్లల ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి, ముఖ్యవైద్యాధికారి డాక్టర్ నర్మద,ఆయుర్వేదకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రేణుదీక్షిత్, ఐఐఎం ప్రతినిధులతో కలసి ఇఒ సింఘాల్ సుదీర్ఘసమీక్ష నిర్వహించారు. దేశంలోని టిటిడి ఆలయాల్లో శ్రీవారిసేవకులతో భక్తులకు సేవలందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా చెన్నై, హైదరాబాద్,విశాఖపట్నం, కన్యాకుమారి, బెంగుళూరు వంటి నగరాల్లోని శ్రీవారి ఆలయాల్లో మొదటి విడతగా శ్రీవారిసేవ ప్రారంభించాలన్నారు..మిగిలిన ఆలయాల్లో మలివిడతగా ప్రారంభించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్వీ గోసంరక్షణశాలలోకూడా శ్రీవారిసేవకులతో గోసేవను చేయడానికి వీలుగా కార్యాచరణ రూపొందించాలన్నారు. శ్రీవారిసేవకుల ట్రైనర్లకు శ్రీవేంకటేశ్వర వైభవం, తిరుమల సమాచారం. మన సనాతనధర్మం,విలువలు, మేనేజ్‌మెంట్, లీడర్‌షిప్ ,సేవా తత్పతర తదితర అంశాలపై శిక్షణ ఉంటుందని ఇఒ సింఘాల్ తెలిపారు.

## శ్రీవారి సేవలో ఎసిబి డిజి అతుల్‌సింగ్



**తిరుమల,అక్టోబర్ 31ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని ఏసిబి డిజి అతుల్‌సింగ్ దంపతులు దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం ప్రోటోకాల్ విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంవద్దకు వచ్చిన ఆయనకు తిరుమల పోలీసు అధికారులు స్వాగతం పలికారు. ఆలయంలోపలకు చేరుకున్న అతుల్‌సింగ్ దంపతులు శ్రీవారి ఆశీస్సు లందుకున్నారు. ఆలయ అదికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. తిరుమలలో మీడియాకు దూరంగా ఉన్నారు.

## రూ.2,300కోట్ల నిధులతో దేశవ్యాప్తంగా ఆలయాల్లో అన్నదానం

### - ఆయుధపూజలో టిటిడి ఇఒ సింఘాల్



**తిరుమల,అక్టోబర్31ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చే భక్తులకు ఆకలి అనేది తెలియకుండా రుచిగా శుచిగా నాణ్యతతో అన్నప్రసాదం అందిస్తున్న టిటిడి అన్నదానం విభాగం సేవలు శ్లాఘనీయ మని టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ తెలిపారు. 1985లో నిత్యాన్నదానం పథకం ప్రారం భించగా, 1994లో శ్రీవేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్ట్‌గా మార్పుజరిగిందన్నారు. ప్రస్తుతం ఈ ట్రస్ట్‌లో 2,300 కోట్లరూపాయలు నిధులు ఉన్నాయని, గత ఆరునెలల్లో 180కోట్లు రూపాయలు విరాళాలు దాతలు అందించారని తెలిపారు. శుక్రవారం ఉదయం తిరుమలలో వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో ఆయుధపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఒ సింఘాల్ మాట్లాడుతూ తిరుమలకు విచ్చేస్తున్న భక్తులందరికీ నాణ్యమైన అన్నప్రసాదాలను అందిస్తున్నామన్నారు. ఇందుకు కృషి చేస్తున్న అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు. దేశవ్యాప్తంగా ఉన్న టిటిడి ఆలయాల్లో అన్నదానం చేయాలని బోర్డు తీర్మానించిందన్నారు. శ్రీవాణి ట్రస్ట్ ఇందుకు అవసరమైన సిబ్బందిని నియమించేందుకు ఆమోదం తెలిపిందన్నారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా ఐదువేల ఆలయాల నిర్మాణాన్ని, అవసరమైన చోట్ల ఆయా ప్రాంతాలనుబట్టి మూడురకాలుగా నిధులు కేటాయించాలని నిర్ణయించామన్నారు. 10లక్షలురూపాయలు, 15లక్షలు, 20లక్షలు రూపాయలు కేటాయించేందుకు మొత్తం 750 కోట్లరపాయలు కేటాయించేందుకు బోర్డు ఆమోదం తెలిపిందన్నారు.దాతల సహకారంతో అన్నప్రసాదాలను మరింతగా భక్తులకు విస్తరించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇఒ రాజేంద్ర, సోమన్నారాయణ, ఇఇ సుబ్రమణ్యం, క్యాటరింగ్ ప్రత్యేక అధికారి జిఎల్ఎన్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు. అన్నప్రసాద సిబ్బందిని సన్మానించారు.

## రాష్ట్రానికి పెట్టుబడులు వస్తుంటే అక్కసు ఎందుకు?: బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి యామినీ శర్మ

**విజయవాడ,అక్టోబరు 31,ప్రభాతవార్తప్రతి నిధి:** మోదీ ప్రభుత్వ పాలసీలు,సంస్క రణలు,రాయితీల వల్ల దేశానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తుంటే కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేకపోతోందని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి యామినీశర్మ విమర్శించార చంద్రబాబు విజన్ వల్ల ఏపీ అభివృద్ధి చెందుతుంటే అడ్డుకోడానిక వైసీపీ కుట్రలు పన్నుతోందని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో గురువారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థిరత్వం లేక ప్రాజెక్టులను కోల్పోతోందని, అవినీతిలో కూరుకుపోయిన ఆ పార్టీ నాయకులు ఏపీలో అభివృద్ధిని చూసి ఓర్వలేక ఏడుస్తున్నారని ఎద్దేవా చేశాడు. ఎన్డీయే పాలకుల విజన్ వల్ల విశాఖకు గూగుల్ ఏఐ డేటా సెంటర్ వచ్చిందన్నారు. ఇన్నాళ్ళూ ప్రతిపక్ష హోదా కావాలని గోల చేసిన జగన్..తుఫానుతో రాష్ట్ర ప్రజలు అల్లాడుతుంటే ఎక్కడికెళ్ళారని యామినీశర్మ ప్రశ్నించారు.

హంస ఏ విధంగా నీటిని వదిలి పాలను మాత్రమే గ్రహిస్తుందో, సాధకుడు అదే విధంగా శాస్త్రాలలోని సారాన్ని గ్రహించి, మిగిలింది విడిచిపెడతాడు.

-ఖలీల్ జిబ్రాన్

# నిరర్థక ప్రయోగాలేల!


వరుణుడి కటాక్ష వీక్షణాల కోసం రాజధాని నగరం ఎదురుచూస్తున్నా ఒక చుక్కనీరు కూడా కురవలేదు. కాలుష్యం తగ్గాలంటే వర్షం కురిస్తే సరిపోతుందని ఎవరు సెలవిచ్చారో కానీఢిల్లీ పాలక వర్గం 'క్లౌడ్ సీడింగ్' ప్రక్రియను చేపట్టింది. ఎంతో ఖర్చు చేసింది. అయినా ఢిల్లీ కాలుష్యం ఇప్పటికీ ఏక్యూఐ 375 వద్దనే ఉంది. అంటే అనుకున్నది సాధించడంలో వారి పథకాలు అంచనాలు ఫలవంతమైనట్లే కదా! చరిత్ర లో ఎన్నడూ ఏ ప్రాంతంలోనూ 'క్లౌడ్ సీడింగ్' ప్రక్రియ ఫలవంతమైన రికార్డులేవీ నమోదు కాలేదు. బుధవారం వరకు మూడుసార్లు మేఘాల సీడింగ్ ప్రక్రియను పూర్తి చేశారు. శుక్రవారం నాటికి కూడా ఎలాంటి వర్షపాతమూ ఢిల్లీ ఛాయల్లో నమోదు కాలేదు. ఈ ప్రాజెక్టును కాన్పూరు ఐటిఐ నిపుణుల అంచనాల ప్రకారం మేఘాల తేమను బట్టి 24 గంటల్లో ఎప్పుడైనా వర్షాలు పడవచ్చునని విశ్వాసంతో ఎంతో వ్యయపరచి 'క్లౌడ్ సీడింగ్' ప్రయోగాలు చేశారు. అయితే ఢిల్లీ నోయిడా బోర్డర్‌లో 0.1 నుంచి 0.2 మి.మీ తేలిక పాటి వర్షపాతం నమోదైందని ఈ ప్రయోగాన్ని నిర్వహించిన సంస్థ చెబుతోంది. తొలి సీడింగ్ న్యూఢిల్లీలోనూ, రెండోది మీరట్‌లోనూ ఆ సంస్థ విమానం నుంచి క్లౌడ్ సీడింగ్ జరిపినట్లు సమాచారం. నగరంలోని ఖేక్రా, బురా, విహార్,సడక్‌పూర్, భుజ్‌పూర్, నార్త్ కరోల్‌బాగ్, మయూర్‌లలోను, బురారి, మయూర్ విహార్, ఖేక్రా, పాలిస్ కుక్‌పూర్, నోయిడా, భోజ్‌పూర్, మోడినగర్‌లలో జరుగగా తమ ప్రయోగాలు పరిపక్వదశ కు వచ్చినట్లు ప్రయోగసంస్థ ప్రకటించింది. 25పాయింట్ల వాయుకాలుష్యాన్ని తగ్గించే ప్రక్రియలో భాగంగా జరిగినా ఎలాంటి ప్రయోజనం కనపడలేదు. వర్షపు బిందువు కూడా ఎవరికీ కనపడలేదు. కాలుష్యరహిత రాజధానిగా చేయడానికి ఢిల్లీ ప్రభుత్వాలు చేపట్టని ఆలోచన లేదు. చేయని ప్రయోగమూ లేదు. ఎన్నో విధాలుగా వాహనా లను క్రమబద్ధీకరించినా, ఎంత కట్టడిచేసినా ఇసుమంతైనా కాలుష్య తీవ్రత తగ్గలేదు. జూన్ 2025లో సీడింగ్ ప్రణాళికను చేపట్టారు. కృత్రిమ వర్షంగా పిలువబడే 'క్లౌడ్ సీడింగ్' సాంకేతికత ఎందుకు విఫలమైందో శాస్త్రజ్ఞులు ఎవరూ చెప్పలేకపోతున్నారు. అలాంటి ప్రయోగాలకు వరుణుడు కరుణిస్తాడని ఆ మధ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వానలు రాని తరుణంలో పంటలు ఎండిపోకూడదని, సామాన్యుని ఆహార భద్రతకు ఎలాంటి లోటు రాకుండా చేయాలనే ఉద్దేశ్యంతో చేపట్టారు. ఫలితం శూన్యం. ఆ తర్వాత కూడా ఇదే లక్ష్యంతో కృత్రిమ వర్షం కురిపించాలన్నా సాధ్యం కాలేదు. పాలకులకు అదొక విఫల మనోరథంగా మిగిలిపోయింది. రాష్ట్ర ఖజానాకు చేతి చమురు మాత్రం వదిలింది అని సరిపెట్టుకోవాల్సి వచ్చింది. తాజాగా ఢిల్లీ ప్రభుత్వం వేరొక లక్ష్యంతో కృత్రిమ వర్షం కురిపించే ప్రయత్నం చేసింది. కానీ ఫలితం లేదనే చెప్పాలి. ఇక్కడి ఢిల్లీ క్లౌడ్‌సీడింగ్ ప్రయోగం విషయమై కాన్పూరు ఐటిఐ శాస్త్రజ్ఞులు చెబుతున్న విషయాలను పరిశీలిస్తే ప్రతి నీటి చుక్క పరిమాణం సుమారు 0.05 మిల్లీ లీటర్లు ఉంటుంది. కనుక వారిలెక్కలో కొన్ని చుక్కలు నీరు కురిసినట్లే. కేవలం ఈ అంచనాలు కారణంగా మేఘనాథుడు వర్షించినట్లు భావించడం హాస్యాస్పదం అవుతుంది. అదీగాక కాలుష్య తీవ్రత ఏమాత్రం తగ్గలేదు. కనుక ఈ ప్రయోగం ఫలవంతమైనట్లు కాదు. కేవలం కరువుల సమయంలో వర్షాన్ని ప్రేరేపించడానికి ప్రయోగించే పాత సాంకేతిక మార్గం 'కృత్రిమ వర్షం'. 1950లో తొలిసారిగా ప్రభుత్వం 'క్లౌడ్ ఏరోసాల్ ఇంటరాక్షన్ అండ్ ప్రిసిపిటేషన్ ఎన్‌హాన్స్‌మెంట్ ఎక్స్‌పెరిమెంట్' ద్వారా పశ్చిమ కనుమలలో పరిశోధించింది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాఫికల్ మెటీయోరాలజీ ఆధ్వర్యంలో జరిగింది. ఇలాంటి ప్రయోగాలకు థాయ్‌లాండ్‌లో ప్రత్యేకించి రాయల్ రెయిన్ మేకింగ్ అండ్ అగ్రికల్చరల్ ఏవియేషన్ విభాగం ఉంది. ఎన్నో దేశాలు 'కృత్రిమ వర్షం' కురిపించే ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాయి. కానీ అవన్నీ వర్షాకాలంలో చినుకుపడని ప్రాంతాల కోసమే నిర్దేశించుకున్నారు. కాగా కాలుష్యాన్ని తీవ్రతను తేలిక చేయడానికి క్లౌడ్ సీడింగ్' కొత్తప్రయత్నమే. లాహోర్, చైనా కౌలాలంపూర్, థాయ్‌లాండ్ వంటి దేశాలు విఫలయత్నం జరిగి ఈ ప్రయోగాన్ని వదిలిపెట్టాయి. వాయుకాలుష్య నాణ్యతను మెరుగుపరిచే ఇలాంటి ప్రయోగాలు గతంలో ఎన్నడూ వర్షపాతాన్ని నమోదు చేయలేదన్న అనుభవాలను ఢిల్లీ ప్రభుత్వం పరిగణనలోకి తీసుకున్నట్లు లేదు. ఏదో ప్రయత్నం చేయాలన్న తపనతోనే ఈ ప్రయోగానికి శ్రీకారం చుట్టినట్లయింది. వర్షాభావ పరిస్థితులలో వర్షపాతం పెంచేందుకు 2003లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 'క్లౌడ్ సీటింగ్' చేపట్టినా ఫలితం దక్కలేదు. శాస్త్రీయ ధృవీకరణ లేని ప్రయోగాలకు ప్రభుత్వాలు ఎందుకు పూనుకుంటాయో ఎవరికీ అర్థంకాదు. లక్ష్యం మంచిదే అయినా వ్యర్థ ప్రయోగాలుగా నిరూపితమైనప్పుడు ఖజానాకు భారం తెచ్చే ఇలాంటి ప్రయోగాలు మంచివి కావేమో! 2024లో ఈవిధమైన ప్రయోగాలు శాస్త్రీయంగా ఫలవంతం కాదని, అదీ ఢిల్లీలో కాలుష్యనాణ్యతను క్రమబద్ధీకరించడానికి అసలు ఉపయోగపడదని, సాధ్యం కాదని పార్లమెంట్‌కు నివేదిక కూడా సమర్పించింది. అయినా ఈ విఫల ప్రయత్నం ఎందుకు జరిగిందో ఢిల్లీ పాలకులే చెప్పాలి. ఢిల్లీలో కాలుష్యం తగ్గాల్సిన అవశ్యకత ఉన్నది నిజమే. దీని విషయంలో వేర్వేరుప్రయత్నాలు కనుగొనడమే శరణ్యం. కీలెరిగి వాత పెట్టాల్సిన అంశాల్లో రాజకీయ నిర్ణయాలు నిరర్థకమే అవుతాయి. నిరర్థక ప్రయోగాలకు నిర్ణయించడం కాలుష్య నివారణకు ఏదో ఒకటి చేస్తున్నదనే భావన ఢిల్లీ ప్రజల్లో కలిగించడానికేనా అనే భావన కలుగుతుంది.

విలువలు పతనమవడం కన్నా, విలువల పట్ల విశ్వాసం క్షీణించడం మరింత ప్రమాదకరం.



రాబర్ట్ లూయి స్టీవెన్ సన్

అవమానించేవాడు ఇసుకపై రాతలాగా వెంటనే దాన్ని విస్మరిస్తాడు. అవమానానికి గురైన వాడు ఇతడిపై చెక్కిన రాత లాగా ఎన్నటికీ మరిచిపోడు.



ఆస్కార్‌వైల్డ్

# ప్రమాదాల పాపం తలా పిడికెడు!

**ఎవరో చేసిన తప్పు ఏకంగా పంతొమ్మిది మంది సజీవ దహనానికి కారణమైంది. నిద్రలో ఉన్నవారిని అటు నుంచి అటే శాశ్వత నిద్రలోకి పంపింది. కొన్ని కుటుంబాలను చిదిమేసి శాశ్వత చీకట్లు నింపింది. నిమిషాల వ్యవధిలో కొన్ని కుటుంబాలు, మరికొన్ని కుటుంబాల పెద్దదిక్కులు భవిష్యత్తు ఆశలు అగ్నికీలలకు ఆహుతయ్యాయి. ఇంతటి ఘోరవిషాదానికి కారణాలు ఏమిటి, కారకులు ఎవరో తదితర అంశాలపై తర్జన భర్జనలు జరుగుతున్నాయి. ఇందులో తిలాపాపం తలా పిడికెడు అన్నట్లు పాలకపెద్దలతోపాటు, అధికారగణంతోసహా అందరూ భాగస్వాములు అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 'నీ చేతన్ నా చేతన్ వరమడిగిన కుంతి చేతన్, వాసవి చేతన్, ధరచేత,శల్యుచేత అరయంగా కర్ణుడీల్గె ఆరుగురిచేతన్.. అన్నట్లు ఈ విషాద సంఘటనకు ఎవరు కారకులో? కారణాలు ఏమిటి? ఎవరి పాత్ర ఎంత? ఎవరెవరిని నిర్లక్ష్యంపాలెంత? తదితర అంశాలు పెద్దగా పరిశోధించాల్సిన అవసరం లేదు**

దామెర్ల సాయిబాబ

చేయబోయే పనిని గూర్చి తెలుసుకోవడం వివేకం. ఎలా చేయాలో తెలుసుకోవడం నైపుణ్యం. పూర్తి చేయడం సామర్థ్యం. వీటిలో ఎక్కడ లోపం ఉన్నా అనుకున్న లక్ష్యాన్ని సాధించలేం. దేశంలో అంతకంతకు పెరిగిపోతున్న రోడ్డు ప్రమాదాలకు కారణాలు ఏమిటో తెలుసు, కారకులు ఎవరో తెలుసు. ఎందుకు ఈ ప్రమాదాలు జరుగుతున్నాయో, ఎలా వాటిని నివారించవచ్చో కూడా తెలియనిది కాదు. అమాయకుల ప్రాణాలు తీస్తున్న ఈ ప్రమాదాలకు అడ్డుకట్టవేసేందుకు దశాబ్దాల తరబడి ప్రయత్నాలు చేస్తున్నట్లు పాలకులు చెప్పుకోవడమే కాదు, అందుకోసం ఎన్నో చట్టాలు తెచ్చారు, తెస్తున్నారు. కాలానుగుణంగా సవరణలో మార్పులు చేస్తున్నారు. భారీ ఎత్తున జరిమానాలు విధిస్తున్నారు. కోట్లాది రూపాయలు జరిమానాల రూపేణ ఆదాయం వస్తున్నది. అయినా రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. ఇందుకు సామర్థ్యంతోపాటు అమల్లో త్రికరణశుద్ధి లేకపోవడమే. ఈ పార్టీ ఆ పార్టీ అని కాదు అధికారంలో ఎవరుఉన్నా ఈ ఘోరాలు ఆగడంలేదు. గత శుక్రవారం తెల్లవారుజామున కర్నూలు జిల్లాలో చోటు చేసుకున్న మహావిషాదం గుండెలను పిండేసింది. ఎవరో చేసిన తప్పు ఏకంగా పంతొమ్మిది మంది సజీవ దహనానికి కారణమైంది. నిద్రలో ఉన్నవారిని అటు నుంచి అటే శాశ్వత నిద్రలోకి పంపింది. కొన్ని కుటుంబాలను చిదిమేసి శాశ్వత చీకట్లు నింపింది. నిమిషాల వ్యవధిలో కొన్ని కుటుంబాలు, మరికొన్ని కుటుంబాల పెద్దదిక్కులు భవిష్యత్తు ఆశలు అగ్నికీలలకు ఆహుతయ్యాయి. ఇంతటి ఘోరవిషాదానికి కారణాలు ఏమిటి, కారకులు ఎవరో తదితర అంశాలపై తర్జన భర్జనలు జరుగుతున్నాయి. ఇందులో తిలాపాపం తలా పిడికెడు అన్నట్లు పాలకపెద్దలతోపాటు, అధికారగణంతో సహా అందరూ భాగస్వాములు అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 'నీ చేతన్ నా చేతన్ వరమడిగిన కుంతి చేతన్, వాసవి చేతన్, ధరచేత,శల్యుచేత అరయంగా కర్ణుడీల్గె ఆరుగురిచేతన్.. అన్నట్లు ఈ విషాద సంఘటనకు ఎవరు కారకులో? కారణాలు ఏమిటి? ఎవరి పాత్ర ఎంత? ఎవరెవరి నిర్లక్ష్యం పాలెంత? తదితర అంశాలు పెద్దగా పరిశోధించాల్సిన అవసరం లేదు. రహదారుల పక్కన మద్యాన్ని అందుబాటులో ఉంచిన పెద్దలది మొదటి తప్పు, సీట్లను పడకలుగా మార్చడంతోపాటు ఎన్నో నిబంధనలు అతిక్రమించి యధేచ్ఛగా అక్రమంగా వాహనాలను నడుపుతున్న బస్సు యాజమాన్యాలది. రోడ్లపై పడ్డ గుంతలను మరమ్మత్తు చేయకుండా నిర్లక్ష్యం వహించిన రోడ్లుభవనాల శాఖ, వీటిన్నింటిని మించి వేలాది వాహనాలు ఇన్ని అవకతవకలతో నిబంధలకు విరుద్ధంగా రోడ్లపై వీరవిహారం చేస్తూ మారణహోమం సృష్టిస్తున్న మా చిన్ని పొట్టకు శ్రీరామ రక్ష అన్నట్లు అవినీతి కూపంలో మునిగి తేలుతున్న రోడ్డు రవాణా శాఖ, ఇక పోలీసు శాఖ గూర్చిఎంత తక్కువ చర్చిస్తే అంత మంచిదేమో. నిత్యం రోడ్లపై చెకింగ్ చేస్తుంటారు. సామాన్యులు ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా స్పీడ్ పరిమితి దాటితే వేలాది రూపాయల జరిమానాను ముక్కుపిండి వసూల్ చేసే పోలీసులు నిత్యం కొన్ని ట్రావెల్స్ బస్సులు గంటకు120నుండి 140కిలోమీటర్లుకు పైగా వేగంతో నడిచే బస్సులను ఎందుకు పట్టించుకోరు. వారి తనిఖీలో సీటకు అనుమతి లేకుండా పడకలుగా మార్చిన అతిక్రమణలతో పాటు మరెన్నింటినో ఎందుకు పట్టించుకోలేదు. కొన్ని సందర్భాల్లో చలాన్లు వేసినా నెలల తరబడి అవి చెల్లించకపోయినా చర్య లు తీసుకోవడానికి చేతులు రావు. ప్రస్తుతం 19 మంది అమాయకులను పొట్టన పెట్టుకొన్న బస్సుపై కూడా తెలుగు రాష్ట్రాల్లో వేలాది రూపాయలు చెల్లించాల్సిన

ఒక్క మాట

చలాన్లు నెలలతరబడి పెండింగ్‌లో ఉన్నాయి. అవినీతి కంటే వీటిలో రాజకీయజోక్యం ఉండడంతో సమర్థులు అంతో ఇంతా నిజాయితీ అధికారులు మౌనంగా ఉండిపోతున్నారు. ఫలితంగా దేశంలో నిత్యం రహదారులు రక్తసిక్తం అవుతున్నాయి. దేశ వ్యాప్తంగా పరిశీలిస్తే 2001 నుంచి 2020 వరకు రెండు దశాబ్దాల్లో తొంభైఆరు లక్షల అరవై వేల రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటే ఇరవైమూడు లక్షల ఇరవైఐదువేల మంది మృత్యువాతపడినట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. క్షతగాత్రులైనవారి సంఖ్య కోట్లల్లో ఉండొచ్చు. రోడ్లపై ఏర్పడిన గుంతల కారణంగా గత నాలుగేళ్లలో ఇరవై తొమ్మిది వేల ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. అంతేకాదు ప్రమాదాలకు గురై ప్రాణాపాయస్థితిలో సకాలంలో ప్రాథమిక చికిత్స అందక మృత్యువుతో పోరాడి నిస్సహాయంగా రోడ్ల పైనే ప్రాణాలు వదిలినవారు వేల సంఖ్యలోఉన్నారు. అమెరికాలో రోడ్డు ప్రమాదాలకు గురైన ప్రతి రెండువందల మందిలో ఒకరు మరణిస్తుంటే భారత్ లో ప్రతి ఆరుగురిలో ఒకరు మరణిస్తున్నట్లు అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఘోరవిషాదానికి మద్యమే కారణమనే విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కర్నూలు జిల్లాకు చెందిన శివశంకర్ అనే యువకుడు అతని మిత్రుడితో కలిసి అర్ధ రాత్రి వరకు మద్యం సేవించిన తర్వాత ఆ మైకంలోనే బయలుదేరారు. మధ్యలో పెట్రోలు పంపువద్ద ఆగి పెట్రోలు పోయించుకొని వెళ్లే క్రమంలో వాహనం నడిపిన తీరు సిసికెమెరా పరిశీలిస్తే ఎంతటి మత్తులో ఉన్నాడో బోధపడుతుంది. ఆ మత్తులోనే కొంతదూరం వెళ్లి డివైడర్‌కు ఢీకొట్టి పడిపోయి అక్కడికక్కడే చనిపోయాడు. వెనుక కూర్చొని ఉన్న అతని మిత్రుడు ఎర్రి స్వామి రోడ్డుపైనున్న మోటారు సైకిలును పక్కకు లాగేందుకు విఫల ప్రయత్నం చేశాడు. రెండు బస్సులు అదే రోడ్డుపై మోటార్‌సైకిల్ పక్కనుండే వెళ్లిపోయాయి. అదే సమయంలో ఇప్పుడు ప్రమాదానికి గురైన బస్సు ఆ మోటార్ సైకిల్‌ను ఈడ్చుకొంటూ మూడువందల మీటర్ల వరకు పోయింది. మోటార్ సైకిల్ రాపిడికి నిప్పురవ్వలు వచ్చి బస్సు అంటుకున్నది. ఏం జరుగుతుందో తెలియని గాఢ నిద్రలో ఉన్న వారికి ఒక్క సారిగా పొగ చుట్టుముట్టింది. దీనికితోడు ఆ బస్సులో ఉన్న హైదరాబాద్ నుంచి బెంగళూర్‌కు పంపుతున్న పర్సల్లో నాలుగువందల సెల్‌ఫోన్లకు మంటలు అంటుకోవడంతో అవి భారీశబ్దాలతో పేలుళ్ల మొదలయ్యాయి. కొందరు అతికష్టంగా బయటపడి ప్రాణాలు కాపాడుకోగలిగారు. పంతొమ్మిది మంది సజీవదహనం అయ్యారు. మృతదేహాలు నల్లని ముద్దలుగా మారిపోయాయి. ఒక్కొక్క కుటుంబానిది ఒక్కో విషాదగాథ. ఇలా ప్రమాదాల్లో పెద్ద ఎత్తున చనిపోయినప్పుడు అధికారగణం చేస్తున్న హడావుడి అంతా ఇంతా కాదు. తనిఖీలు, జరిమానాలు, వాహనాలు సీజ్ చేయడం లాంటివి ఎన్నో చేస్తారు. పాలక పెద్దలుకూడా అటువంటి సంఘటనలు పునరావృతం కాకుండాకఠిన చర్యలు తీసుకుంటామని, పొరపాట్లు, తప్పులు చేసినవారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని ప్రకటనలు ఇస్తుంటారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఎన్టీరామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన కార్యదర్శి రాఘవేంద్రరావు విజయవాడలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఆయన స్కూటర్‌పై వెళ్తుండగా స్థానిక లోకల్ బస్సు ఢీకొనడంతో అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. దీనిపై ఆగ్రహించిన ఎన్టీఆర్ హుటాహుటిన విజయవాడకు తరలివెళ్లారు. మొత్తం యంత్రాంగమే అక్కడికి చేరుకున్నది. సమీక్షలు చేశారు. ఇటువంటివి మళ్లీ మళ్లీ జరగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులకు అప్పగించారు. అప్పటి నుంచి ఎన్నో చట్టాలు తెచ్చారు, సవరణలు చేశారు. రోడ్డు భద్రతా సంస్థను ఏర్పాటు చేశారు. ఆ తర్వాత కొన్ని మార్పులు, చేర్పులతో మరింత పటిష్టంగా పర్యవేక్షించేందుకు పోలీసు డైరెక్టర్ జనరల్ హోదా కలిగిన అధికారిని ఆ విభాగానికి అధిపతిగా నియమించారు. వ్యక్తుల మీద కోపంతో వ్యవస్థను కూలదోశారనేందుకు ఇదొక ప్రత్యక్ష ఉదాహరణ. ఇక కొన్ని రాష్ట్రాల్లో డ్రైవింగ్ లైసెన్సు జారీ ఒక పెద్ద ప్రహసనంగా మారిందని, కనీసం సంతకం చేయలేనివారు లైసెన్సులు పొందుతున్న విషయం కూడా బయటపడింది. ప్రస్తుతం కర్నూలు జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదానికి బస్సు డ్రైవర్‌కు పదోతరగతి ఫేక్ సర్టిఫికెట్‌తో లైసెన్సులు పొందినట్లు పోలీసులే చెబుతున్నారు. అన్నిటికంటే మించి మద్యం వాడకం రోడ్డు ప్రమాదాలను పెంచుతున్నదనేది కాదనలేని వాస్తవం. రహదార్ల వెంట ఉన్న మద్యం షాపులు వాహన డ్రైవర్లను మత్తులో ముంచుతున్నాయి. మద్యం ద్వారా జరుగుతున్న ఈ అనర్థాలను పాలకులు గుర్తించడం లేదు. గుర్తించినా మహాప్రసాదంగా మారిన మద్యాదాయం ముందు ఈప్రాణాలను లెక్కలోకి తీసుకోవడం లేదు. ఫలితంగా లక్షలాది కుటుంబాలు ఆత్మీయులను కోల్పోయి తల్లడిల్లిపోతున్నాయి. కోట్ల సంఖ్యలో అంగవైకల్యంతో జీవనాధారం కోల్పోయి జీవచ్ఛవంలా బతుకులు ఈడుస్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కళ్లు తెరవాలి. ఈ మారణహోమాన్ని ఆపాలి. •

# కేన్సర్‌కు దారి తీస్తున్న టాటూ కల్చర్

బుగ్గన మధుసూదనరెడ్డి

ఈ మధ్యకాలంలో టాటూ కల్చర్ విపరీతంగా పెరిగిపోవడమే కాదు నేటి యువత దానిని వెలం వెర్రిలా ఆరాధించడం మరీ శృతిమించిపోయింది అని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఒకప్పుడు కేవలం సూదితో పొడిచే పచ్చబొట్టు చాలా ప్రత్యేకంగా ఉండేది. అయితే అది ఆరోగ్యాని కంటే సంప్రదాయానికి ప్రతీకగా కొనసాగింది. ఇప్పుడు అదే పచ్చబొట్టు ఫ్యాషన్‌గా రూపాంతరం చెంది అది నేటి యువతకు ఒక వ్యసనంగా సైతం మారిపోయింది అనే మాట సత్యదూరం కాదు. ముఖ్యంగా పూర్వం కలప బూడిదతో, నూనె, పసుపు కాల్చిన మసితో మూలికలను జోడించి పచ్చబొట్టు సిరాలను తయారుచేసేవారు. అయితే అవి మానవాళి ఆరోగ్యానికి ఏ మాత్రం హానిచేసేవి కావు. కానీ నేడు వేసే టాటూలలో రకరకాల పిగ్మెంట్స్‌తో తయారు అయిన కెమికల్ ఇంకును వాడుతున్నారు. పైగా ఏది ఎంత మోతాదులో వాడుతున్నారు అనే దానికి సరైన తూకం సైతం లేదు. అంతేకాకుండా ఇటీవల అమెరికా సైంటిస్టులు టాటూ ఇంక్స్ మీద పలు పరిశోధనలు చేసి వారు ఒక దిగ్భ్రాంతికరమైన, షాకింగ్ విషయాన్ని బయటపెట్టారు. అదేమంటే టాటూల కోసం ఉపయోగించే ఇంకుల్లో క్యాన్సర్ కారకం ఉందని చాలా స్పష్టంగా తెలియజేయడంతో నేటి సమాజంలో ఇది ఒక ఆందోళనకరమైన పరిణామంగా పరిణమించిది అనే మాటసత్యదూరం కాదు. అంతే కాదు స్టేట్ యూనివర్సిటీ ఆఫ్ న్యూయార్క్‌కు చెందిన సైంటిస్ట్ స్వియార్క్ నేతృత్వంలో దాదాపు వంద రకాల టాటూ ఇంకులను పరీక్షించారు. సైంటిస్టులతో పరీక్షించిన 100 ఇంకుల్లో 23 ఇంకుల్లో అజో అనే సింథెటిక్ రంగుల ఉనికిని గుర్తించారు. సాధారణంగా అజో సింథెటిక్ రంగులను ఆహార పదార్థాల, సౌందర్య ఉత్పత్తులు, దుస్తుల తయారీలో ఉపయోగిస్తుంటారు. ఇందులో బ్యాక్టీరియా చేరిన, అధిక సూర్యరశ్మి తగిలినా క్యాన్సర్ కారకంగా మారి మానవాళి ప్రాణాలకు హాని తలపెడతాయని బల్లగుద్ది మరీ చెప్పారు. ఇంకా చెప్పుకుంటూపోతే ఈ టాటూ కల్చర్ వల్ల విచ్చలవిడిగా టాటూ వేయించుకున్న వారికి కొన్ని రకాల చర్మ వ్యాధులు, హెపటైటిస్ ఏ, హెపటైటిస్ బీ, హెచ్ఐవీ వంటి ప్రాణాంతకర వ్యాధులు సోకే ప్రమాదం సైతం ఉండటం ఎంతైనా భీతి గోల్పే, దిగ్భ్రాంతికరమైన విషయం. అందుకే ఇలా టాటూలు తమ శరీరంపై విచ్చలవిడిగా వేయించుకునే ఆలోచన వున్నవారు ఒక్క విషయాన్నీ ఎలాంటి పరిస్థితుల్లో మరువరాదు. అదేమంటే టాటూలు వేయించుకున్నవారుప్రభుత్వ ఉద్యోగులైనా పోలీస్ సర్వీస్ (ఐపీఎస్), ఇండియన్ రెవెన్యూ సర్వీస్ (ఐఆర్ఎస్ ),ఇండియన్ ఫారిన్‌సర్వీస్ ( ఐఎఫ్ఎస్ ) వంటి ఉద్యోగాలు ఒంటిపైన పచ్చబొట్లు వుంటే ఎట్టి పరిస్థితుల్లో రావు కాకరావు. అంతేకాదు ఈ టాటూలు వేయించుకొన్నవారికి రక్తదానాలు సైతం చేసేందుకు కూడా అనుమతి ఉండదు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ కాస్తంత వివేకంతో, పరిణతితో అలోచించి వీలైనంత తవరకు ఈ టాటూల సంస్కృతికి దూరంగా ఉంటే అది మన ఇంటికి, వంటికి ఎంతో మంచిది. ఏదిఏమైన ఇప్పటికైనా అర్థం పర్థం లేని ఓ ఫ్యాషన్ లా, ఓ వెలం వెర్రిలా టాటూ కల్చర్‌వైపు యమస్పీడుగా దౌడుతీస్తున్న నేటి యువత కాస్తంత స్పీడుతగ్గించి ఒక్కసారి దీనివల్ల కలిగే దుష్పరిణామాల గురించి ఆత్మావలోకనం చేసుకొని తమ శరీరాలపై టాటూలు వేయించుకోవాలనే విపరీత ధోరణికి వీలైనంత త్వరగా స్వస్తిచెప్పగలిగితే, అటు ఆరోగ్యరీత్యా, ఇటు వారి భవిష్యత్‌కు సైతం ఎంతో సర్వదా శ్రేయస్కరం. •

# ప్రజావాక్కు



## కాళేశ్వరం ఆలయంలో సమస్యల తిష్ట

జయశంకర్ జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం శ్రీకాళేశ్వర ముక్తీశ్వరస్వామి ఆలయంలో భక్తులు గోదావరిలో పుణ్యస్నానం చేసి దేవాలయాన్ని సందర్శిస్తారు. గోదావరి మెట్ల నుండి నీరు వుండే ప్రదేశం వరకు అపరిశుభ్రంగావుంది. ఎక్కడచూసినాచెత్తప్లాస్టిక్ కవర్స్ బాటిల్స్ గుట్టలుగా పేరుకుపోయాయి. ఆలయ కమిటీ దేవాదాయ శాఖ సిబ్బంది వున్నా ప్లాస్టిక్ కవర్స్ తొలగించడంలో నిర్లక్ష్యంవహిస్తున్నారు. అలాగే అద్దె గదుల నిర్వాహకులు అద్దె ఎక్కువ వసూలు చేస్తూ భక్తులను నిలువు దోపిడీ చేస్తున్నారు. దుకాణాదారులు ఎక్కువ రేటుకు వస్తువులు విక్రయిస్తూ జేబులు గుల్ల చేస్తున్నారు. గుడి ముందు యాచకులు వందల మంది భిక్షాటన చేస్తూ డబ్బులు వారికి ఇచ్చే వరకు భక్తుల కాళ్లు మొక్కి బలవంతంగా డబ్బులు లాగుతున్నారు. ఇవ్వకపోతే పరుష పదజాలము తో దూషిస్తున్న ఘటనలు ఉన్నాయి.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

## రోడ్లు మరమ్మతులు

ఇటీవల కురిసిన వర్షాలకు చాలా రహదారులు వరదలకు రోడ్లు చాలావరకు కొట్టుకుపోవడం, మట్టి కొట్టుకుపోవడం, రాళ్లుతేలడం ప్రయాణంకు చాలాఅంతరాయం జరుగుతుంది. వాహనాలు, బస్సులు, లారీలు, కార్లు, ఆటోలు, జీపులు, స్కూటర్, సైకిల్, పాదచారులు. ప్రయాణానికి చాలా ఇబ్బంది పడుతున్నారు. వాహనాలు నడిపించే డ్రైవర్లు నరక యాతన పడుతున్నారు. ప్రభుత్వంరోడ్లు భవనాలశాఖ, రెవిన్యూ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నష్టం అంచనా వేయించాలి. స్వచ్ఛంద సమూష్టాల సహకారంతో రోడ్లు మరమ్మతులు వెంటనేచేయించిప్రజలప్రయాణానికిసహకారం అందించాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

## కొత్త డ్యాములను నిర్మించాలి

భారత దేశంలో అతి పురాతన నదులు చెరువులు, కుంటలు, వాగుల చెక్ డ్యాములను పునరుద్ధరించి కొత్త డ్యాములను నిర్మించాలి. ఎప్పుడో బ్రిటీష్ వారి కాలంలో నిర్మించిన ఆనకట్టలు శిథిలావస్తకు చేరుకుంటున్నాయి. వర్షా కాలంలో ఈఆనకట్టలు తెగిపోవడంవల్ల ముంపు గ్రామాలు మునిగిపోవడం జరుగుతుంది. కావున ప్రభుత్వం తక్షణం పాత డ్యాంల స్థానంలో కొత్తవి నిర్మించాలి.

- డి చాంద్ బాషా, కర్నూలు

## బస్సుల్లో ప్రయాణం.. ఆలోచనీయ అంశం

ఇటీవలి కాలంలో రాత్రి ప్రయాణాలకు ఎక్కువ మంది ఏసీ స్లీపర్‌బస్సులను ఎంచుకుంటున్నారు. సౌకర్యవంతమైన బెడ్లు, శుభ్రమైన వాతావరణం, వేగవంతమైన ప్రయాణం వంటి అంశాలు వీటిని ప్రజాదరణ పొందేలా చేస్తున్నాయి. అయితే, సౌకర్యం ఉన్నంత మాత్రాన భద్రతా ప్రమాణాలు నిర్లక్ష్యం చేయబడితే ప్రమాదాలు తప్పవు. ఇటీవల కర్నూలు జిల్లాలో జరిగిన వోల్వోబస్సు ప్రమాదం భద్రతపరంగా ఎన్నో ప్రశ్నలను లేవనెత్తింది. ఏసీ బస్సుల్లో పూర్తిగా మూసివేసిన కిటికీలు, సెంట్రల్ లాక్‌సిస్టమ్స్, తగిన ఎమర్జెన్సీ ఎగ్జిట్‌ల లేమి కారణంగా ప్రమాదం సంభవించినప్పుడు ప్రయాణికులు బయటపడటం కష్టమవుతోంది. ప్రతి బస్సులోఫైర్ ఎక్స్టింగ్విషర్‌లు, అత్యవసర ద్వారాలు, అలారం వ్యవస్థలు తప్పనిసరిగా ఉండాలి.

-తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి

మొంథా తుఫాను కారణంగా రైతులు పండించిన పంట ఒక సారిగా నీట కొట్టుకు పోయింది. దీంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. కావునా రాష్ట్ర ప్రభుత్వం యాత్రంగం వెంటనే క్షేత్ర స్థాయిలో తిరిగి ప్రతి ఒక రైతుకు ఆర్థిక సాయం అందిస్తూ న్యాయం జరిగేలా ప్రభుత్వం చూడాలి. రైతులకు నోటి దగ్గరకు వచ్చిన ముద్ద నేలపాలు అయింది. రాష్ట్రంలో అన్ని వస్తువులకు బీమా ఉంటుంది. కానీ రైతులకు పండించిన పంటకు బీమా లేదు రైతులు ఆరుకాలం పండించిన పంట ప్రతిసారి ఆకాల వర్షాలతో వరదలో కొట్టుకుపోతుంది. అందుకే దీనికి శాశ్వత పరిష్కారం ఆలోచించాలి. రైతులు మార్కెట్‌కు తెచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసేలా వ్యవసాయ అధికారులు ఏర్పాట్లు చేయాలి. ప్రస్తుతం తడిసిన ధాన్యని రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూలు జిల్లా

## విజయవంతమైన పరిపాలన అందించాలి

శ్రీలంక, బాంగ్లాదేశ్‌లలో నేపాల్‌లో జరిగేదంత జెన్ జీ యుగం. విద్యార్థులే నిర్ణయాత్మక శక్తిగా వ్యవహరిస్తున్న నేపథ్యాన్ని ఇవ్వాళ్ల చూస్తున్నాం. అయితే శ్రీలంక బాంగ్లాదేశ్ పరిణామాలు అస్సాం ను తలపించగా నేపాల్ పరిణామాలు మాత్రం ఒక ఆశ రేఖను చూపిస్తున్నాయి. నిజంగా ఇదిమంచి పరిణామమే. కొన్ని పదుల ఏండ్లుగా కుటుంబ పాలన దిశగా సాగుతున్న ఆయా దేశాల పాలన పద్ధతులను దిశ మారింది.

-భారత అవినాష్, జనగామ

# పెట్టుబడిదారులు లాభాల కోసమా! ఉద్యోగ కల్పన కోసమా?



డాక్టర్ఎనుగొండ నాగరాజ నాయుడు

పెట్టుబడిదారీ వ్యవస్థ ఉద్యోగ కల్పనలో ఎంత నిబద్ధత కలిగి ఉన్నదో ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ఏఐని ప్రవేశపెట్టడమే తెలియజేస్తోంది. టెక్నాలజీ అనేది మనిషి శ్రమను తగ్గించడానికి దోహదం చేయాలి కానీ మనిషికి జీవనాధార అవకాశాలను దూరం చేయడానికి దారి తీయకూడదు. కానీ పెట్టుబడిదారీ వ్యవస్థలో అదే జరుగుతోంది. ఇదే సోషలిజంలోనైతే ఇటువంటి కొత్త టెక్నాలజీ ప్రవేశం వలన కార్మికులు ఉపాధి కోల్పోరు. అదే కొత్త టెక్నాలజీని పెట్టుబడిదారీ వ్యవస్థలో ప్రవేశపెట్టినప్పుడు కార్మికులు ఉపాధి అవకాశాలు తగ్గి నిరుద్యోగానికి దారితీస్తుంది. దీనివలన ఆర్థిక వ్యవస్థలోఆదాయ అసమానతలు పెరగడం, ఇది కొంతమంది పెట్టుబడిదారుల చేతుల్లోకి పోవడం అశేష ప్రజానీకం వినియోగస్థాయి పడిపోవడం, డిమాండ్ తగ్గిపోవడం, ఫలితంగా ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి దిగజారిపోతుంది. ఇటీవలనే అమెజాన్ కంపెనీలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ఏఐ వినియోగం వలన 14వేల ఉద్యోగాలు పోతున్నాయని తెలియజేసింది. ఇలా ఎప్పటికప్పుడు పెట్టుబడిదారులు ఉద్యోగ కల్పనపై దృష్టి పెట్టకుండా ఆదాయాలను పెంపొందించుకునే దిశగా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ నిరుద్యోగాన్ని పెంచుతున్నాయి. ఇప్పటికే అమెజాన్ నుంచి మైక్రోసాఫ్ట్ కంపెనీ వరకు ఉద్యోగం కోల్పోయే వారి సంఖ్య 80000 వరకు ఉంటుందని ఒక అంచనా. ఈ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐ ప్రభావం వలన మొత్తం మీద 81 వేల 416 ఉద్యోగాలు పోతున్నాయని ఒకఅంచనా. ప్రపంచవ్యాప్తంగా మైక్రో స్మాల్ మీడియం ఎంటర్‌ప్రైజెస్లో ఆర్థిక అభివృద్ధి పరంగా మొత్తం పారిశ్రామిక రంగాన్ని ఇంజన్‌లాగా పని చేస్తున్నాయని ఆర్థికవేత్తలు గుర్తించారు. 145 కోట్ల మంది జనాభా గల మనదేశంలో పేదరికం పోవాలన్న ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆదాయ సమాంతర తగ్గాలన్న సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమలు ఎంఎస్ఎంఈ అభివృద్ధితోనే సాధ్యం. చైనాలో ఇంటింటికి ఒక కుటీర పరిశ్రమ ఉంటూ చైనా ఉత్పత్తులు ప్రపంచ వ్యాప్తంగా చెలామణి అవుతున్నాయి. అంటే అక్కడి ప్రభుత్వ పెద్దల నిబద్ధత ఉంది. అందుకే చైనా నేడు ప్రపంచ కర్మాగారంగా ఉంది. మనదేశంలో పాలకులు లాగా ప్రభుత్వం వ్యాపార సంస్థ కాదని చైనా పాలకులు అనుకోవడం లేదు. చైనాలో స్థానికంగా పరిశ్రమలు స్థాపించి అభివృద్ధిపరిచిన అందువలన అక్కడి పేదరికం పోయింది. దీనిగానో ప్రజలకు రుణాల



రూపంలో పెట్టుబడులు సమకూర్చడం వారికి తగిన శిక్షణ ఇవ్వడం పరిశ్రమలకు కావాలసిన సాంకేతిక సామాగ్రిని అందించడం మార్కెట్లను చూపించడం ఇలాంటి పనుల్లో ప్రభుత్వం ఒక వైపు ప్రైవేట్ ఒక వైపు పారిశ్రామిక రంగం మరొకవైపు భాగస్వాములు అవుతున్నాయి. ప్రజల ఆదాయాలు పెరుగుతున్నాయి. అనేక పారిశ్రామిక యూనిట్లను ఎక్కడికక్కడ నెలకొల్పుతున్నారు. వీటి ఆధారంగా చైనాలో 1.3 కోట్ల మందికి గ్రామీణ ఉపాధి లభించింది. ఇళ్లలోనే పెట్టే చిన్నచిన్న వర్క్షాపులో ఉత్పత్తి యూనిట్లద్వారా ప్రజల ఆదాయాలు గణనీయంగా పెరిగాయి. దీనికి టూరిజంపర్యావరణ ఆర్థిక కార్యకలాపాలు తోడు చేయడం వలన ఈచిన్నతరహా పరిశ్రమలో మరింతగా పేదరిక నిర్మూలనకు ఉద్యోగ కల్పనకు తోడ్పడ్డాయి. మన దేశంలో ఎప్పటి నుంచో 1905 స్వదేశీ ఉద్యమం ద్వారా చేపట్టిన కుటీర పరిశ్రమల స్వదేశీ ఉత్పత్తులను అభివృద్ధి పరచుకునేందుకుఆనాడు స్వాతంత్ర్య సంగ్రామాన్నే నడిపించడం జరిగింది. నేడు మనదేశంలో 97 శాతం ఉద్యోగ కల్పన జరుగుతున్నది. భారీ పరిశ్రమల ద్వారా కేవలం 3 శాతం మాత్రమే ఉద్యోగిత ప్రజలకు లభిస్తున్నది. ఇవి ప్రస్తుతం దేశంలో 6.3 కోట్ల సంస్థలు ఎనిమిది వేలరకాల ఉత్పత్తులను చేస్తూ మన స్థూలజాతీయ ఉత్పత్తికి 30శాతం కల్పించనున్నది. దేశపారిశ్రామిక ఉత్పత్తిలో 33శాతంగా ఉంది. ఈ పరిశ్రమలన్నీ అసంఘటిత రంగంలో ఉన్నాయి. వీటిని సంఘటితపరచి ఆర్థికపరమైన సాంకేతికపరమైన తదితర సబ్సిడీలు కల్పిస్తే చిన్న తరహా పరిశ్రమలు ఉపాధి కల్పనలో ఆదాయాలు పెంపొందించడంలో దేశంలో ప్రధానమైన పాత్ర పోషిస్తాయి. అభివృద్ధి అంటే అందరివృద్ధి అంతేగాని కొందరి వృద్ధి మాత్రం కాదు అని గాంధీజీ అన్నారు. దేశ ఆదాయం ఎంత అనేది ముఖ్యంకాదు ప్రజలకు కనీస అవసరాలైనా తిండి, బట్ట విద్య, వైద్యం ఏ మేరకు పొందగలుగుతున్నారు అనేది ముఖ్యమన్నారు. ప్రభుత్వాల సేవకులుగా పనిచేయాలిగాని పెత్తందారులుగా ప్రజలపై ఆధిపత్యం చేయించకూడదు అన్నారు. ప్రజల కనీస అవసరాలు తీర్చేవిధంగా పాలన చేసేదే రాజ్యం. గాంధీజీ ప్రకారం పెట్టుబడిదారీ వ్యవస్థ నిరుద్యోగాన్ని నిర్మూలించలేదు. పరిపాలన విధానాలు చట్టాల ద్వారా అందరికీ క్షేమం అందించేదే రాజ్యం. నేటి ఆర్థిక విధానాలన్నీ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో జరిగి ఉత్పత్తులు గణనీయంగా పెరిగినప్పటికీ మానవ శ్రేయస్సు పెంపొందించలేకపోవడం శోచనీయం. అందుకే ఆనాడు గాంధీజీ అన్నారు భారీ ఉత్పత్తులు కాదు ముఖ్యం భారీ సంఖ్యలో ప్రజలు ఉత్పత్తిలో పాల్గొనాలి. తద్వారా ఉపాధి ఆదాయంఉండి ప్రజలు సౌభాగ్యంతో ఉంటారు. పెట్టుబడిదారీ విధానం చిన్నచిన్న ఉత్పత్తిదారులను నిర్వీర్యం చేసి నిరుద్యోగం పెరిగేటట్టుగా చేస్తుందనిగాంధీజీ స్వాతంత్రోద్యమం కాలంలోనే అన్నారు. ఈరోజుటికి కూడా ఈచిన్నతరహా కుటీర పరిశ్రమలు రిజిస్టర్ కాబడినవి మన దేశంలో 5.93కోట్ల యూనిట్లు ఉన్నాయి. వీటిలో 25 కోట్ల మంది పనిచేస్తున్నారు. ఇవి చేసే ఉత్పత్తులలో మన విదేశీ వాణిజ్యంలో 45.73శాతంగా ఉన్నది. అయితే నేడు కష్టాల్లో ఉన్న ఎంఎస్ఎం ఈ యాజమాన్యాల ఇబ్బందులుప్రభుత్వం వినాలి. వాస్తవ పరిస్థితుల ఆధారంగా ఎంఎస్ఎంఈల అభివృద్ధికి పాలసీలు రూపొందించాలి. అప్పుడే మన ప్రధాని కోరుకున్నట్లుగా నిజమైన ఆత్మనిర్భర్ భారత మేకిన్ ఇండియా పథకాలు విజయ్నవతమవుతాయి. •

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# 3న కోర్టుకు రండి

## వీధికుక్కల కేసులో వివిధ రాష్ట్రాల సిఎస్‌లకు 'సుప్రీం' ఆదేశం

### మినహాయింపు కోరిన బీహార్ సిఎస్‌ను మందలించి ప్రత్యక్షంగా హాజరుకావాలన్న కోర్టు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 31:** వీధి కుక్కల కేసులో రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై శుక్రవారం సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు తీర్పును గౌరవించడం లేదంటూ అసహనం వ్యక్తం చేసింది. ఈ కేసులో నవంబర్ 3న కోర్టు ముందు వర్చువల్‌గా హాజరయ్యేందుకు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు అనుమతి కోరగా నిరాకరించింది. అధికారులు కోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా నిద్రపోతున్నారు. పలుమార్లు ఆదేశాలు ఇచ్చినా వారు అఫిడవిట్లు ఎందుకు దాఖలు చేయలేదో వ్యక్తిగతంగా వచ్చి వివరించాలి. కోర్టు సమయం ఇచ్చినా ఎలాంటి చర్యలు లేకపోవడం దురదృష్టకరం అని సుప్రీం ధర్మాసనం తీవ్రంగా మందలించింది. తమ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయని వ్యక్తిగత హాజరుకు మినహాయింపు ఇవ్వాలని బీహార్ ప్రధాన కార్యదర్శి నుంచి వచ్చిన అభ్యర్థనను తోసిపుచ్చింది. రాష్ట్రంలో అంతా ఎన్నికల సంఘం చూసుకుంటుంది. మీరు చింతించకండి. కోర్టుకు రండి అని తేల్చి చెప్పింది. వీధి కుక్కల దాడుల వల్ల ఢిల్లీ, ఎన్సీఆర్ పరిధిలో రేబిస్ మరణాల సంఖ్య పెరుగుతోందని వచ్చిన వార్తలను పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం 8 వారాల్లోపు అన్ని వీధి కుక్కలకు షెల్టర్లకు తరలించాలిన ఆగస్టు 11న ఆదేశించింది. దానిపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఆ నేపథ్యంలో జస్టిస్ విక్రమనాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్.వి.అంజరియాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఆ కేసును విచారించింది. ఆ సందర్భంగా రేబిస్ లక్షణాలు లేదా విపరీత ప్రవర్తన కలిగిన కుక్కలు మినహా ఇప్పటివరకు షెల్టర్లకు తరలించిన వాటిని విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ చేసిన తర్వాత వాటిని ఎక్కడి నుంచి తీసుకువచ్చారో అక్కడే విడిచిపెట్టాలని పేర్కొంటూ ఆగస్టు 11న ఇచ్చిన తీర్పును సవరించింది. ఈ క్రమంలోనే ఆ ఆదేశాల అమలుపై తీసుకుంటున్న చర్యలను తెలియచేసేలా అఫిడవిట్లు దాఖలు చేయాలని ఆదేశించింది. అయితే తెలంగాణ, పశ్చిమబెంగాల్, ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ మాత్రమే వాటిని దాఖలు చేశాయి. అలాగే ఆగస్టులో ఇచ్చిన ఉత్తర్వుల తర్వాత కూడా వీధి కుక్కల దాడులు నమోదవుతుండటాన్ని గత విచారణలో తీవ్రంగా పరిగణించింది. ఆ క్రమంలోనే అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు వ్యక్తిగతంగా న్యాయస్థానం ముందు హాజరుకావాలని ఆదేశించింది. తాజాగా వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరగా ఆ అభ్యర్థనను తోసిపుచ్చింది.



# యువతకు కోటి ఉద్యోగాల కల్పన

### - కోటి మంది లఖ్‌పతి దీదీలు - కెజి నుంచి పిజి వరకు ఉచిత విద్య - బీహార్ ఓటర్లపై ఎన్‌డిఎ హామీల వర్షం

### - 24 హామీలతో మేనిఫెస్టో విడుదల

**పాట్నా, అక్టోబరు 31:** ఎన్‌డిఏ కూటమి మళ్లీ అధికారంలోకి వస్తే యువతకు కోటి ఉద్యోగాలు కల్పిస్తామంటూ 69 పేజీలతో కూడిన మేనిఫెస్టోను శుక్రవారంనాడిక్కడ విడుదల చేసింది. ఇందులో 24 హామీలను పొందుపరిచింది. ఈ మేనిఫెస్టోను 'సంకల్ప పత్ర'గా నామకరణం చేశారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, సిఎం నితీశ్ కుమార్, కేంద్ర మంత్రులు చిరాగ్ పాశ్వాన్, జితిన్‌రామ్ మాంజి తదితరుల చేతుల మీదుగా మేనిఫెస్టోను విడుదల చేశారు. రాబోయే ఐదేళ్లలో రాష్ట్ర యువతకు కోటికిపైగా ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చింది. వీటిలో ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ఇతరత్రా ఉపాధి అవకాశాలు ఉంటాయని తెలిపింది. నైపుణ్యం ఆధారంగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు రాష్ట్రంలో స్కిల్స్ సెన్సస్‌ను నిర్వహిస్తామని పేర్కొంది. ప్రతి జిల్లాలో మెగా స్కిల్ సెంటర్లను ఏర్పాటు చేస్తామని వెల్లడించింది. గ్లోబల్ స్కిల్ ట్రైనింగ్ సెంటర్‌గా బీహార్‌ను మారుస్తామని తెలిపింది. వలస కార్మికులను ఆకట్టుకునేలా రాష్ట్రంలో కోటి ఉద్యోగాల హామీతో పాటు కోటి మంది మహిళలను లక్షాధికారులను (లక్‌పతి దీదీస్) చేయడమే తమ లక్ష్యమని ప్రకటించింది. మహిళలు వ్యాపారాలు ప్రారంభించేందుకు రూ.2 లక్షల వరకు ఆర్థికసాయం చేస్తామని హామీ ఇచ్చింది. ప్రతి జిల్లాలో మెగా లెర్నింగ్ సెంటర్లతో బీహార్‌ను ప్రపంచ అభ్యాస కేంద్రంగా ఏర్పాటు చేస్తామని కూటమి ప్రభుత్వం తన మేనిఫెస్టోలో తెలిపింది. కేజీ నుంచి పీజీ వరకు నాణ్యమైన ఉచిత విద్యను అందిస్తారు. ఉన్నత విద్యను చదువుతున్న ఎస్సీ విద్యార్థులకు నెలకు రూ.2వేల సాయాన్ని అందిస్తారు. రాష్ట్రంలో ప్రపంచ స్థాయి మెడిసిటీని నిర్మిస్తారు. ప్రతి జిల్లాలో ఒక మెడికల్ కాలేజీని నిర్మిస్తారు. ఈబీసీలకు రూ.10 లక్షల వరకు ఆర్థిక ప్రోత్సాహకాలు, గిగ్ వర్కర్లు, ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం, ప్రతి రైతుకు ఏడాదికి రూ.9 వేల పెట్టుబడి సాయం, బీహార్‌లో ఏడు ఎక్స్‌ప్రెస్‌వేలు, నాలుగు నగరాల్లో (పాట్నా, దర్భంగా, పూర్ణియా, భాగల్పూర్) అంతర్జాతీయ విమానాశ్రయాలు, మెట్రో రైలు సేవల ఏర్పాటు, 3,600 కి.మీ రైలు మార్గాలను ఆధునీకరించడం వంటి హామీలను మేనిఫెస్టోలో పొందుపరిచారు.

రాష్ట్ర ప్రజలకు ఉచిత రేషన్ అందిస్తారు. పేదలకు 50 లక్షలకుపైగా పక్కా ఇళ్లను నిర్మిస్తారు. రాష్ట్ర ప్రజలకు రూ.5 లక్షల దాకా ఉచిత వైద్య చికిత్సల సదుపాయాన్ని అందుబాటులోకి తెస్తారు.

# 'బంగ్లాను వీడటం నాకు తప్పనిసరి అవసరం'

## మాజీ ప్రధాని షేక్ హసీనా



**న్యూఢిల్లీ, అక్టోబరు 31:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా తన ప్రవాసంపై తొలిసారిగా మౌనం వీడారు. తన ప్రాణాలను, తన చుట్టూ ఉన్నవారి భద్రతను కాపాడేందుకే దేశం విడిచి పెట్టాల్సి వచ్చిందని, అదొక 'తప్పనిసరి అవసరం'గా మారిందని ఆమె స్పష్టం చేశారు. తన పాలనను కూల్చివేసిన విద్యార్థుల నిరసనలను 'హింసాత్మక తిరుగుబాటు'గా అభివర్ణించిన ఆమె, భద్రతా బలగాలు కాల్పులు జరపాలని తాను ఆదేశించానన్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. బ్రిటిష్ మీడియా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో హసీనా పలు కీలక విషయాలు వెల్లడించారు. "నేను అక్కడ ఉండి ఉంటే నా ప్రాణాలకే కాదు, నా చుట్టూ ఉన్నవారికి కూడా ప్రమాదం వాటిల్లేదని ఆమె పేర్కొన్నారు. గత ఏడాది ఆగస్టు 5న ఆమె దేశం విడిచి భారత్ కు వచ్చేసిన విషయం తెలిసిందే. బంగ్లాదేశ్‌లో తన అవామీ లీగ్ పార్టీపై నిషేధం ఉన్నప్పటికీ, దేశంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడమే తన లక్ష్యమని ఆమె పునరుద్ఘాటించారు.

స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు ఉద్యోగాల్లో కోటాను రద్దు చేయాలనే డిమాండ్‌తో మొదలైన విద్యార్థుల నిరసనలు, చివరికి తన ప్రభుత్వాన్ని కూల్చివేసే స్థాయికి చేరాయని హసీనా అన్నారు. ఈ నిరసనలను 'హింసాత్మక తిరుగుబాటు'గా పేర్కొన్న ఆమె, "నాయకురాలిగా నేను బాధ్యత తీసుకుంటాను. కానీ, భద్రతా బలగాలను కాల్పులు జరపమని ఆదేశించాననడం పూర్తిగా అబద్ధం" అని తేల్చిచెప్పారు. ఘర్షణల్లో మరణాలు సంభవించడానికి క్షేత్రస్థాయిలో భద్రతా దళాల్లో క్రమశిక్షణ లోపించడమే కారణమని ఆరోపించారు. మృతుల సంఖ్యను 1,400గా ప్రచారం చేయడాన్ని ఆమె తోసిపుచ్చారు.

అది కేవలం తనపై జరుగుతున్న ప్రచారంలో భాగమేనని, ఆ సంఖ్యను భారీగా పెంచి చెబుతున్నారని అన్నారు. ప్రస్తుతం బంగ్లాదేశ్‌లోని అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్ ఐసిజె తనపై జరుపుతున్న విచారణను హసీనా 'బూటకపు విచారణ'గా కొట్టిపారేశారు.

"నన్ను రాజకీయంగా అంతం చేయడానికే, ఎన్నిక కాని ప్రభుత్వం నా రాజకీయ ప్రత్యర్థులతో ఈ బూటకపు కోర్టును నడుపుతోంది" అని ఆమె ఆరోపించారు. ఈ విచారణలో తనకు మరణశిక్ష విధించినా ఆశ్చర్యపోనని,

భయపడబోనని ఆమె ధీమా వ్యక్తం చేశారు. మరోవైపు, బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన ప్రాసిక్యూటర్ తాజుల్ ఇస్లాం మాత్రం విద్యార్థుల నిరసనల సమయంలో జరిగిన హింసకు, మానవ హక్కుల ఉల్లంఘనకు షేక్ హసీనానే 'ప్రధాన సూత్రధారి' అని ఆరోపిస్తున్నారు.

ఈ ఇంటర్వ్యూలో హసీనా తన రాజకీయ పునరాగమనంపై గానీ, బంగ్లాదేశ్‌కు తిరిగి వచ్చే ప్రణాళికలపై గానీ ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు.

# షట్‌డౌన్‌తో ఆహార సంక్షోభం

## ఎమర్జెన్సీ ప్రకటించిన న్యూయార్క్



**వాషింగ్టన్, అక్టోబరు 31:** అమెరికాలో కొనసాగుతున్న ప్రభుత్వ షట్‌డౌన్ తీవ్ర ఆహార సంక్షోభానికి దారితీస్తోంది. ఫెడరల్ ప్రభుత్వం నుంచి అందే ఆహార సాయం నిలిచిపోనున్న నేపథ్యంలో న్యూయార్క్ రాష్ట్రం స్టేట్ ఆఫ్ ఎమర్జెన్సీ ప్రకటించింది. ఈ మేరకు గవర్నర్ కేథీ హోచుల్ సంచలన ప్రకటన చేశారు. అత్యవసర ఆహార సహాయం కోసం రాష్ట్రం తరఫున 65 మిలియన్ డాలర్ల నిధులను విడుదల చేస్తున్నామని, దీని ద్వారా 4 కోట్ల మీల్స్ అందిస్తామని ఆమె మీడియా సమావేశంలో వెల్లడించారు. ప్రభుత్వ షట్‌డౌన్ కారణంగా అమెరికాలో అల్పాదాయ కుటుంబాలకు జీవనాధారమైన సప్లిమెంటల్ న్యూట్రిషన్ అసిస్టెన్స్ ప్రోగ్రామ్ లేదా ఫుడ్ స్టాంప్స్ ప్రయోజనాలు కోట్లాది మందికి అందకుండా పోయే ప్రమాదం ఏర్పడింది. నిధుల కొరత కారణంగా నవంబర్ నెల ప్రయోజనాలను తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు నిలిపివేయాలని ఈ నెల ప్రారంభంలోనే అమెరికా వ్యవసాయ శాఖ రాష్ట్ర ఏజెన్సీలను ఆదేశించింది. రిపబ్లికన్ పార్టీ ఆధ్వర్యంలోని ఫెడరల్ ప్రభుత్వ షట్‌డౌన్ కొనసాగుతుండగా, ఈ సంక్షోభాన్ని పరిష్కరించేందుకు చట్టబద్ధంగా ఆమోదించిన అత్యవసర నిధులను విడుదల చేయడానికి ట్రంప్ ప్రభుత్వం నిరాకరిస్తోందని గవర్నర్ హోచుల్ ఆరోపించారు. ఈ సంక్షోభం నేపథ్యంలో పలు రాష్ట్రాలు సొంతంగా చర్యలు తీసుకుంటున్నాయి. లూసియానా గవర్నర్ జెఫ్ లాండ్రీ గత వారం ఎమర్జెన్సీ ప్రకటించి, లబ్ధిదారులకు రాష్ట్ర నిధులను కేటాయించారు. వెర్మంట్ రాష్ట్రం కూడా నవంబర్ 15 వరకు ఫుడ్ స్టాంప్స్ కొనసాగించేందుకు నిధులను ఆమోదించింది. న్యూ మెక్సికో సైతం 30 మిలియన్ డాలర్ల అత్యవసర ఆహార సహాయాన్ని ప్రకటించింది. ఈ నేపథ్యంలో 25 రాష్ట్రాలకు చెందిన డెమోక్రటిక్ గవర్నర్లు, అటార్నీ జనరళ్లు ట్రంప్ ప్రభుత్వంపై మంగళవారం దావా వేశారు. అత్యవసర నిధులను వినియోగించే అధికారం తమకు లేదనడాన్ని వారు సవాలు చేశారు. ప్రజలకు ఆహార సాయం కొనసాగించేందుకు కాంగ్రెస్ ఆమోదించిన నిధులను వెంటనే విడుదల చేయాలని కోర్టును కోరారు. అమెరికాలో న్యూట్రిషన్ పథకం ద్వారా సుమారు 4.2 కోట్ల మంది ప్రజలు లబ్ధి పొందుతున్నారు.

# వలసదారులపై అమెరికా అక్కసు

## భారత్‌ను నిందిస్తూ యాడ్



**వాషింగ్టన్, అక్టోబరు 31:** మాస్ డిపోర్టేషన్, అరెస్టులు, చట్టపరమైన ప్రవేశాలపై ఆంక్షలు.. ఇలా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి వలసదారులపై విరుచుకుపడుతున్నారు. అమెరికా ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తోన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే హెచ్-1బి వీసాదారులను ఉద్దేశించి ట్రంప్ యంత్రాంగం అక్కసు వెళ్లగక్కింది. ఈ మేరకు లేబర్ డిపార్ట్‌మెంట్ ఎక్స్ వేదికగా ఒక యాడ్ వీడియోను విడుదల చేసింది. ఆ వీసాను కంపెనీలు దుర్వినియోగం చేస్తున్నాయని, అమెరికన్ యువత స్థానంలో విదేశీ కార్మికులతో భర్తీ చేస్తున్నాయని నిందించింది. ఆ వీసాదారుల్లో అత్యధికులు భారతీయులే ఉన్నారని ఆక్షేపించింది.

'హెచ్-1బి వీసా దుర్వినియోగం కారణంగా విదేశీ కార్మికులతో ఉద్యోగాలు భర్తీ అవుతున్నాయి. యువ అమెరికన్ల అమెరికా డ్రీమ్ దొంగతనానికి గురవుతోంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, లేబర్ విభాగం నాయకత్వంలో వీసాను దుర్వినియోగం చేస్తోన్న కంపెనీలను జవాబుదారీ చేస్తున్నాం. అమెరికా ప్రజల కోసం అమెరికా కలను తిరిగి స్వాధీనం చేసుకుంటున్నాం. కష్టపడి పనిచేస్తే.. అమెరికా కలను సాధించుకోవచ్చని మేం తరతరాలుగా చెప్తున్నాం. కానీ మా యువత విషయంలో అలా జరగడం లేదు' అని యాడ్‌లో ప్రస్తావించారు. హెచ్-1బిల్లో 72 శాతం భారతీయులకే వెళ్తున్నాయని ఒక గ్రాఫ్ రూపంలో వెల్లడించారు. ఈ వీసా విషయంలో ఏవైనా అవకతవకలు చోటుచేసుకుంటున్నాయా? అని గుర్తించేందుకు 'ప్రాజెక్టు ఫైర్‌వాల్' పేరిట లేబర్ విభాగం ఆడిట్ నిర్వహిస్తోంది. ఈ సమయంలోనే ఈ యాడ్‌ను పోస్ట్ చేసింది. అమెరికన్ యువత స్థానంలో తక్కువ జీతాలకు పనిచేసే విదేశీ యువతతో భర్తీ చేయకుండా చూడటమే దీని ఉద్దేశం. హెచ్-1బి వీసా విషయంలో ట్రంప్ కఠినంగా వ్యవహరిస్తోన్న సంగతి తెలిసిందే. ఆ ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయం సంచలనం సృష్టించింది 'హెచ్-1బి వీసా వ్యవస్థ మోసాలతో నిండి ఉంది. అది అమెరికన్ల వేతనాలను తగ్గించింది. కాబట్టి ట్రంప్ ఈ వ్యవస్థను మెరుగు పరచాలనుకుంటున్నారు' అని అమెరికా ప్రభుత్వం స్పందించిన సంగతి తెలిసిందే. అయితే ఆయన నిర్ణయాన్ని అమెరికా ఛాంబర్ ఆఫ్ కామర్స్ కోర్టులో సవాల్ చేసిన సంగతి తెలిసిందే. ట్రంప్ నిర్ణయం కాంగ్రెస్ తీసుకొచ్చిన సంక్లిష్టమైన వీసా వ్యవస్థను దెబ్బతీస్తోందని ఆ గ్రూప్ ఆందోళన వ్యక్తం చేసింది. హెచ్-1బిపై ఆధారపడిన వ్యాపారులపై ఇది తీవ్ర ప్రభావం చూపుతోందని తన వ్యాజ్యంలో వాదించింది. ఇక పలు ఉద్యోగ సంఘాలు కూడా న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. అధ్యక్షుడు తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలంటూ అమెరికా చట్టసభ సభ్యులు ఆయనకు లేఖ కూడా రాశారు. ట్రంప్ నిర్ణయం యుఎస్ కంపెనీలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. నైపుణ్యం కలిగిన వలసదారులను కోల్పోవాల్సి ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు.

# నేటి నుంచి 'భారత్ పర్వ్'



### దేశవ్యాప్తంగా ఘనంగా ఏక్తా దివస్

### సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు ప్రధాని నివాళి

### ఏక్తానగర్‌లో ఘనంగా ప్రత్యేక కార్యక్రమాలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 31:** భారతదేశ ఉక్కు మనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ గౌరవార్థం ఏటా అక్టోబర్ 31న నిర్వహించినట్లుగానే ఈసారి కూడా దేశవ్యాప్తంగా వాడవాడలా రాష్ట్రీయ ఏక్తా దివాస్ (జాతీయ ఐక్యతా దినోత్సవం)ను ఘనంగా నిర్వహించారు. పటేల్ స్వస్థలం గుజరాత్‌లోని ఏక్తా నగర్‌లో నిర్వహించిన ఏక్తా దివాస్ వేడుకల్లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉక్కు మనిషికి ప్రధాని పుష్పాంజలితో నివాళి అర్పించారు. ఏక్తానగర్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలు దేశ ఐక్యత, సాంస్కృతిక వైవిధ్యం, దేశభక్తిని ప్రతిబింబించాయి. ఆహుతులను ఆకట్టుకున్నాయి. సర్దార్ పటేల్ 150వ జయంతిని జరుపుకుంటున్నందున ఈ వేడుక ప్రత్యేక ప్రాముఖ్యత ఏర్పడింది. సర్దార్ పటేల్ దార్శనికత మరియు సంకల్పం 565 రాచరిక రాష్ట్రాలను ఏకం చేసి, ఆధునిక భారత దేశాన్ని రూపొందించాయి. ఈ రోజు జాతీయ సమైక్యత, ఐక్యత మరియు సమగ్రతకు ఆయన జీవితకాల అంకితభావాన్ని గుర్తుచేస్తుంది. కేంద్ర సాయుధ పోలీసు దళాలు (సిఏపిఎఫ్‌లు), రాష్ట్ర పోలీసు యూనిట్లు, నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్‌సిసి) బృందాలను ఒకచోట చేర్చే గ్రాండ్ పెరేడ్, సాంస్కృతిక ఉత్సవం నిర్వహించారు. ఈసారి వేడుకల్లో మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిచ్చారు. ప్రధానమంత్రికి అందించే గార్డ్ ఆఫ్ ఆనర్‌కు ఒక మహిళా అధికారి నాయకత్వం వహించారు. సిఐఎస్ఎఫ్, సిఆర్‌పిఎఫ్ నుండి మహిళా సిబ్బంది భారతీయ మహిళల బలం, విశ్వాసాన్ని ప్రతిబింబించే మార్షల్ ఆర్ట్స్, పోరాట ప్రదర్శనలను ప్రదర్శించారు.

**నవంబర్ 1 నుండి 15 వరకు భారత్ పర్వ్**

ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతిని పురస్కరించుకుని నవంబర్ 1 నుంచి 15వ తేదీ వరకు 'భారత్ పర్వ్' పేరిట కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. దేశమంతటా సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రాంతీయ వంటకాలను ప్రదర్శించే గొప్ప ఆహార ఉత్సవం.. జాతీయ సమైక్యతను జరుపుకునే ప్రదర్శనలు, కార్యకలాపాలు ఇందులో ఉండనున్నాయి. ఈ భారత్ పర్వ్ ఉత్సవాలు నవంబర్ 15న బిర్సా ముండా జయంతితో ముగియనున్నాయి. గిరిజన వీరుడు బిర్సా ముండా, భారతదేశ గిరిజన సమాజాల గొప్ప వారసత్వాన్ని సత్కరించనుంది.

# సంక్షిప్తంగా..

## ఆరెస్సెస్‌ను నిషేధించాలి: మల్లికార్జున ఖర్గే



**న్యూఢిల్లీ, అక్టోబర్ 31:** దేశంలో ఎక్కువగా శాంతి భద్రతల సమస్యలు తలెత్తడానికి బిజెపి, ఆరెస్సెస్ కారణమని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఆరోపించారు. ఈ క్రమంలో ఆరెస్సెస్‌ను నిషేధించాలన్నది తన వ్యక్తిగత అభిప్రాయమన్నారు. సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతి సందర్భంగా కాంగ్రెస్‌పై ప్రధాని మోడీ చేసిన విమర్శలను పటేల్‌చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ చీఫ్ ఉదహరించారు. ఉక్కు మనిషి సర్దార్ పటేల్, ఉక్కు మహిళ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ గొప్ప నేతలని ఖర్గే పేర్కొన్నారు. వారు దేశానికి ఎంతో సేవ చేశారని, దేశ ఐక్యతను కాపాడేందుకు ఎంతో కృషి చేశారని కొనియాడారు. రాష్ట్రీయ స్వయంసేవకర్‌సంఘ్ నిషేధం వ్యాఖ్యలపై అడిగిన ప్రశ్నకు స్పందిస్తు అది తన వ్యక్తిగత అభిప్రాయమన్నారు. మహాత్మాగాంధీ హత్యకు దారితీసిన వాతావరణానికి ఆరెస్సెస్ సృష్టించిందన్నారు.

## ఆయుర్వేద సిరప్ తాగి చిన్నారి మృతి

**భోపాల్, అక్టోబరు 31:** ఆయుర్వేద సిరప్ తాగి ఆరు నెలల చిన్నారి మరణించింది. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఆయుర్వేద సిరప్ అమ్మిన షాపును సీజ్ చేశారు. దర్యాప్తు కోసం కమిటీని ఏర్పాటు చేశారు. విషపూరిత దగ్గు మందు తాగి 24 మంది పిల్లలు మరణించిన మధ్యప్రదేశ్‌లోని చింద్వారా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఆరు నెలల వయస్సున్న రోహి మినోటేకు వారం కిందట జర్వం, జలుబు వచ్చింది. ఆ పాప తల్లిదండ్రులు డాక్టర్‌కు చూపించలేదు. స్థానిక మెడికల్ స్టోర్‌లో ఆయుర్వేద దగ్గు సిరప్ కొనుగోలు చేశారు. ఆ చిన్నారికి ఆ మందు తాగించారు. నాలుగు రోజుల తర్వాత ఆ చిన్నారి ఆరోగ్యం క్షీణించింది. దీంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆ పాప మరణించింది. ఈ నేపథ్యంలో ఆయుర్వేద దగ్గు సిరప్, డాక్టర్ల నిర్లక్ష్యం వల్ల తమ కుమార్తె చనిపోయినట్లు ఆ కుటుంబం ఆరోపించింది.

## భారత్‌కు చైనా ఎయిర్‌లైన్స్ విమానసర్వీసులు

**బీజింగ్,అక్టోబరు 31:** భారత్, చైనా మధ్య విమాన ప్రయాణాలు తిరిగి పుంజుకుంటున్నాయి. ప్రముఖ విమానయాన సంస్థ చైనా ఈస్టర్న్ ఎయిర్‌లైన్స్, షాంఘైన్యూఢిల్లీ మధ్య డైరెక్ట్ విమానాల సంఖ్యను పెంచుతున్నట్లు శుక్రవారం ప్రకటించింది. భారత మార్కెట్ నుంచి బలమైన డిమాండ్ ఉన్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. వారానికి మూడుగా ఉన్న సర్వీసులను 2026 జనవరి 2 నుంచి ఐదుకు పెంచనుంది. ఈ సంస్థవిమాన సర్వీసులు ఢిల్లీ నుంచి బయలుదేరే విమానం రాత్రి 7:55 గంటలకు బయలుదేరి, మరుసటి రోజు ఉదయం 4:10 గంటలకు షాంఘై చేరుకుంటుంది. షాంఘై నుంచి బయలుదేరే విమానం మధ్యాహ్నం 12:50 గంటలకు ప్రారంభమై, సాయంత్రం 5:45 గంటలకు (స్థానిక కాలమానం ప్రకారం) న్యూఢిల్లీలో ల్యాండ్ అవుతుంది.

## రోగాలు తెచ్చిపెడుతున్న ఢిల్లీ కాలుష్యం!



**న్యూఢిల్లీ, అక్టోబరు 31:** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకీ క్షీణిస్తోంది. దీపావళి తర్వాత గాలి నాణ్యత ప్రమాదకర స్థాయికి చేరింది. ఢిల్లీఎన్సీఆర్ ప్రాంతంలో ఏక్యూఐ లెవెల్స్ 400కిపైనే నమోదవుతున్నాయి. ఈ వాయు కాలుష్యం రాజధాని ప్రాంత వాసులను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. విషపూరిత గాలి ప్రజారోగ్య సంక్షోభానికి దారి తీస్తోంది. గాలి కాలుష్యం కారణంగా ప్రతీ ఇంట్లో ఒకరు ఏదో ఒక అనారోగ్య సమస్యతో సతమతమవుతున్నారు. కమ్యూనిటీ ప్లాట్‌ఫామ్ లోకల్ సర్కిల్స్ నిర్వహించిన సర్వేలో అనేక శారీరక రుగ్మతల అంశాలు బయటపడ్డాయి. ఢిల్లీఎన్సీఆర్ ప్రాంతంలోని దాదాపు 75 శాతం కుటుంబాల్లోని ప్రతి కుటుంబంలో కనీసం ఒకరు అనారోగ్యంతో ఉన్నారని తేలింది. ఢిల్లీ, గురుగ్రామ్, నోయిడా, ఫరీదాబాద్, ఘజియాబాద్ నుంచి దాదాపు 15వేల కంటే ఎక్కువ .

## బాలీవుడ్ బిగ్ బీ అమితాబ్‌కు భద్రత పెంపు!



**ముంబయి, అక్టోబరు 31:** బాలీవుడ్ బిగ్‌బీ అమితాబ్ బచ్చన్‌కు భద్రత పెంచాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఖలిస్తానీ అనుకూల సంస్థ 'సిక్స్ ఫర్ జస్టిస్' (ఎస్ఎఫ్‌జె) నుంచి ఆయనకు బెదిరింపులు రావడంతో కేంద్ర ఏజెన్సీలు అప్రమత్తమయ్యాయి. ఈ నేపథ్యంలోనే ఆయనకు కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. ఇటీవల అమితాబ్ హోస్ట్‌గా వ్యవహరిస్తున్న 'కౌన్ బనేగా కరోడ్‌పతి' (కెబిసి) షోకు పంజాబీ గాయకుడు, నటుడు దిల్జిత్ దోసాంజ్ హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన అమితాబ్ కాళ్లకు నమస్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సంఘటనే తాజా వివాదానికి దారితీసింది. దిల్జిత్ చర్య

# పంజాబ్‌లో కేజ్రీవాల్‌కు ఏడంతస్తుల అద్దాల మేడ

## బిజెపి జాతీయ ప్రతినిధి షెహజాద్ పూనావాలా



**న్యూఢిల్లీ, అక్టోబరు 31:** ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌పై మళ్లీ ఆరోపణలు వస్తున్నాయి. పంజాబ్ సిఎం భగవంత్ మాన్ తన కోటాలో.. కేజ్రీవాల్ కోసం అద్దాల మేడ నిర్మిస్తున్నట్లు బిజెపి ఆరోపించింది. 7-స్టార్ సదుపాయాలు ఆ మేడలో కల్పిస్తున్నట్లు పేర్కొన్నది. పంజాబ్‌లో కేజ్రీవాల్ ఎమ్మెల్యే కాదు, కనీసం ప్రభుత్వంలో లేరని బిజెపి పేర్కొన్నది. బిజెపి జాతీయ ప్రతినిధి షెహజాద్ పూనావాలా దీనిపై ఆరోపణలు చేశారు. ఢిల్లీ ఎన్నికల్లో ఓడిన ఆమ్ ఆద్మీ నేతలు పంజాబ్‌లోని వివిధ బోర్డులు, కమిషన్‌లలో చోటు దక్కించుకున్నట్లు ఆరోపించారు. అద్దాల మేడ నిర్మాణం పట్ల కేజ్రీవాల్, ఆయన పార్టీ సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బిజెపి చేస్తున్న ఆరోపణల పట్ల ఆప్ కానీ, పంజాబ్ ప్రభుత్వం కానీ ఎటువంటి వివరణ ఇవ్వలేదు. ఢిల్లీలో నిర్మించిన అద్దాలమేడ నుంచి కేజ్రీవాల్‌ను అక్కడ ప్రజలు తరిమేశారని, కానీ అద్దాలమేడ కాన్సెప్ట్ అనేది ఆయన మెదడు నుంచి పోలేదని, అద్దాలమేడ రెండో భాగం పంజాబ్‌లో జరుగుతున్నదని, ఆ రాష్ట్ర ప్రజలు పన్నులతో దాన్ని నిర్మిస్తున్నారని, అది కూడా సిఎం కోటాలో పనులు జరుగుతున్నాయన్నారు.

# నేతాజీ మరణం విమానప్రమాదం కాదు!

## ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్


**చెన్నై, అక్టోబరు 31:** నేతాజీ సుభాష్ చంద్రబోస్ మరణంపై భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అందరూ భావిస్తున్నట్లుగా నేతాజీ విమాన ప్రమాదంలో మరణించలేదని తాను గట్టిగా విశ్వసిస్తున్నట్లు తెలిపారు. అయితే, తన నమ్మకాన్ని బలపరిచేందుకు తన వద్ద ఎలాంటి ఆధారాలు లేవని ఆయన స్పష్టం చేయడం గమనార్హం. తమిళనాడు పర్యటనలో ఉన్న ఉప రాష్ట్రపతి మీడియాతో మాట్లాడారు. స్వాతంత్ర్య సమరయోధుడు, నేతాజీకి అత్యంత నమ్మకమైన అనుచరుడైన పసుపొన్ ముత్తురామలింగ దేవర్ చెప్పిన మాటల వల్లే తాను ఈ విషయాన్ని నమ్ముతున్నట్లు వివరించారు. నేతాజీ ఆ విమాన ప్రమాదంలో మరణించలేదు, నేను ఆయన్ను కలిశాను' అని దేవర్ నాతో చెప్పారు. అందుకే నేను నమ్ముతున్నాను" అని రాధాకృష్ణన్ పేర్కొన్నారు. దేవర్ ఎప్పుడూ అబద్ధం చెప్పలేదని, రాజకీయ ప్రస్థానంలోనూ ఆధ్యాత్మిక మార్గాన్ని అనుసరించారన్నారు.

# బీమా సొమ్ముకోసం కొడుకును హత్యచేసిన తల్లి



**లక్నో, అక్టోబరు 31:** బీమా డబ్బు కోసం ఒక మహిళ తన ప్రియుడితో కలిసి కుమారుడ్ని హత్య చేసింది. రోడ్డు ప్రమాదంలో మరణించినట్లుగా నమ్మించేందుకు ప్రయత్నించింది. దర్యాప్తు చేసిన పోలీసులు నిందితులను అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్ దేహాత్‌లో ఈ సంఘటన జరిగింది. 23 ఏళ్ల ప్రదీప్ శర్మ తండ్రి కొన్ని నెలల కిందట మరణించాడు. ఆ తర్వాత మయాంక్ అలియాస్ ఇషు కటియార్‌తో అతడి తల్లికి వివాహేతర సంబంధం ఏర్పడింది. ప్రదీప్ దీనిని వ్యతిరేకించాడు. ఈ నేపథ్యంలో తల్లికి దూరంగా ఉంటూ విడిగా నివసిస్తున్నాడు. ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగం సంపాదించాడు. కాగా, తమ సంబంధాన్ని వ్యతిరేకించిన కుమారుడు ప్రదీప్ అడ్డు తొలగించుకునేందుకు ప్రియుడు మయాంక్‌తో కలిసి అతడి తల్లి ప్లాన్ వేసింది. మయాంక్ తన సోదరుడు రిషితో కలిసి ప్రదీప్ పేరు మీద పలు బీమా పాలసీలు కొనుగోలు చేశాడు. మరోవైపు దీపావళి సందర్భంగా ప్రదీప్ సొంతూరుకు తిరిగి వచ్చాడు. అక్టోబర్ 26న మయాంక్, రిషి కలిసి డిన్నర్ పేరుతో అతడ్ని కారులో తీసుకెళ్లారు. సుత్తితో తలపై పలుసార్లు కొట్టి హత్య చేశారు. రోడ్డు ప్రమాదంలో మరణించినట్లుగా నమ్మించేందుకు ప్రయత్నించారు. బల్హారామో గ్రామం సమీపంలోని కాన్పూర్‌ఎటావా హైవేపై మృతదేహాన్ని పడేశారు. కాగా, ఒక వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మరణించినట్లు తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకున్నారు.

# ప్రారంభమైన శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవములు



ఆగిరిపల్లి అక్టోబర్ 31 ప్రభాతవార్త: శ్రీ శోభనాచ ల వ్యాగ్ర లక్ష్మీ నరసింహ స్వామి వాళ్ళ వార్షిక బ్రహ్మోత్సవం కృత్తిక దీపోత్సవములు శుక్రవారం ఉదయం విశ్వక్సేన పూజతో ప్రారంభమైనవి. పుణ్యాహవాచనము ఆదిత్యాది నవగ్రహ అష్టదిక్పాలక ఆరాధన అగ్ని ప్రతిష్టాపనము శ్రీవార్లకు విశేష అర్చన నవ కలశ పంచామృత స్నపన, పరివార దేవతలకు స్నపన అకల్మష హెూమము పూర్ణాహుతి నీరాజనం మంత్రపుష్ప ము తీర్థ ప్రసాద వినియోగము నిర్వహించారు సాయంత్రం విశ్వక్సేన పూజ పుణ్యాహ వచనము అజేశ్వ దీపారాధన అంకురారోపణ వాస్తు శుద్ధి ద్వజ పట ప్రతిష్ట ధాన్యాదివాసము ప్రధాన హెూమం చతుర్వేద పారాయణలు నిర్వహించారు ఉభయ దాతలుగా ఆలయ వంశపార్యం పర ధర్మకర్తలు వ్యవహరించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి సిహెచ్ సాయి,వేదాంతం గోపాలకృష్ణమాచార్యులు వారి పర్యవేక్షణలో ప్రధాన అర్చకులు వేదాంతం శేషుబాబు జి.రామ అనంతకృష్ణ వేదాంతం లీలా మనోహర్ ప్రసాద్ లచే నిర్వహించబడినాయి. ఈ కార్యక్రమములో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# రైతులకు సాయం అందించడానికి వేగంగా కృషి

- వ్యవసాయ, ఉద్యానవన పంటలు నష్టం అంచనాలను వేగవంతం చెయ్యాలి
- జరిగిన ప్రతి నష్టాన్ని పారదర్శంగా అంచనాలను రూపొందించి ఈ రోజు సాయంత్రానికి పూర్తిస్థాయిలో నివేదికలు అందించాలి
-నష్టపోయిన ప్రతి ఎకరాకు ప్రభుత్వ పరంగా సాయం అందిస్తాము, ఏ ఒక్కరైతు ఆందోళన చెందవద్దు
-తుఫాన్ కారణంగా ఉంగుటూరు మండలంలో దెబ్బతిన్న పంటలను అధికారులతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి





**ప్రభాతవార్త ఏలూరు**: ఉంగుటూరు మండలం నాచుగుంట బ్రిడ్జి నుండి కాగుపాడు వరకు మరియు నారాయణపురంలో దెబ్బతిన్న పంట పొలాలను, నారాయణపురంలో ఇటీవల మరమ్మత్తులు చేసిన వంతెనను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులతో మాట్లాడి జరిగిన నష్టాన్ని వారినుండి తెలుసుకుని వారికి ధైర్యాన్ని నింపారు. ఉంగుటూరు మండలం ఉంగుటూరు నాచుగుంట, మరియు నాచుగుంట బ్రిడ్జి నుండి కాగుపాడు వరకు, మరియు నారాయణపురం లో మొంథా తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను, నారాయణపురంలో ఇటీవల మరమ్మత్తులు చేసిన వంతెనను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులతో మాట్లాడి జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకుని రైతులకు భరోసానిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రి సెల్వి మాట్లాడుతూ మొంథా తుఫాను ప్రభావంతో నష్టపోయిన పంటలు వివరాలు పూర్తి స్థాయిలో అంచనా వేసే కార్యక్రమంలో జిల్లా అధికారులు, మండల, గ్రామ స్థాయి సిబ్బందితో పరస్పర సమన్వయంతో నష్టం అంచనాలు రూపొందించడం నిమగ్నమై ఉన్నారని తెలిపారు. ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమతం చేయడంతో ప్రజలంతా సహకరించారని ఎక్కడా కూడా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ఉండేందుకు కృషి చేశామన్నారు. కొంతమేర ఆస్తి నష్టం, పెద్ద మొత్తంలో వరి, ఉద్యానవన పంటలు పంట నష్టం జరిగిందన్నారు. రైతులు శ్రమించి పండించిన వరి పొట్ట దశలోనే నేలకు ఒరిగిపోవడం చాలా నష్టాన్ని మిగిల్చిందని ఇది చాలా బాధాకరం అన్నారు. తుఫాన్ సమయంలో ప్రజలు జిల్లా యంత్రాంగం సూచనలు పాటిస్తూ సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. తుఫాను బాధితులకు ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవడానికి సిద్ధంగా ఉందని అన్నారు. నేలకొరిగిన వరి, ఉద్యానవన పంటలు ఎన్యూమరేషన్ కూడా యుద్ధప్రాతిపదికన చేపట్టడం జరిగిందని, పూర్తి నివేదికలను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించి, సాయం అందించుటకు అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు. ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సంయుక్తంగా సహాయ కార్యక్రమాలు, ముందస్తు జాగ్రత్తలు మాకు ఎంతో స్ఫూర్తిని కలిగి నియోజక వర్గంలో ప్రతిరోజు 18 గంటలు పైగా సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటూ, ప్రజలకు, రైతులకు ధైర్యాన్ని నింపామని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ లు సంయుక్తంగా రాష్ట్ర వ్యాప్తంగా తుఫాన్ ముందస్తు జాగ్రత్తలు, కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం వలన సురక్షితంగా తుఫాను నుండి బయటపడ్డామని అన్నారు. రైతులు దేశానికి వెన్నుముక అని ఏ విధమైన ఆందోళన చెందవద్దని, నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి నష్టాలు జాబితా అందగానే పూర్తి అధ్యయనం చేసి రైతులు మనోభావాలను గౌరవిస్తూ మేలు చేసేలా ఒకమంచి నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. జిల్లా కలెక్టరు వెంట ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, జిల్లా వ్యవసాయ శాఖ జెడి షేక్ హబీబ్ భాషా, ఏయంసి చైర్మన్ యస్.జ్యోతి అయ్యప్ప, బిజెపి నియోజకవర్గ కన్వీనరు శరణాల మాలతీరాణి, ఏడిఏ పి.ఉషారాజు కుమారి, తహశీల్దారు వై.పూర్ణచంద్ర ప్రసాదు, యంపిడివో డి.రాజ్ మనోజ్, మండల వ్యవసాయ శాఖ అధికారి యన్.ప్రవీణ్, వివిధ శాఖలు అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, రెవిన్యూ, సచివాలయ ఉద్యోగులు, రైతులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

# ఒకరు చేసే రక్తదానం మరొకరికి ప్రాణదానం అవుతుంది

## రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్

కైకలూరు అక్టోబర్ 31(ప్రభాతవార్త) :ఒకరు రక్తదానం చేస్తే ముగ్గురికి ప్రాణదానం చేసిన వాళ్ళు అవుతారని కైకలూరు ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ ప్రశంసించారు. అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్థానిక సీతారామ ఫంక్షన్ హాల్ నందు కైకలూరు టౌన్ మరియు రూరల్ పోలీసులు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్, ఏలూరు డి.ఎస్.పి శ్రావణ్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అని పిలుపునిచ్చారు. రక్త దానము వలన ఆరోగ్య సమస్యలు వస్తాయని అపోహలకు గురికాకుండా ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఎమ్మెల్యే సూచించారు. రక్తదానం చేయడం అంటే చాలా గొప్ప విషయమని రక్తదానం చేయటం వలన ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని అపోహలకు గురి కావొద్దు అన్నారు. మూడు నెలలకు ఒకసారి ప్రతి మనిషి రక్తాన్ని దానం చేయడం వలన హిమోగ్లోబిన్ శాతం రక్తంలో పెరుగుతుందన్నారు. అన్ని శాఖల కన్నా చాలా కీలకమైన శాఖ పోలీస్ శాఖ అని, ఎన్నో త్యాగాలు చేస్తూ మన కోసం మన కుటుంబాల కోసం గస్తీ కాస్తుంటారని పేర్కొన్నారు. ప్రాణాలు పణంగా పెట్టి సమాజంలో పోలీసులు సరిహద్దుల్లో ఆర్మీ సిబ్బంది కుటుంబాలను సైతం విడిచిపెట్టి మన కోసం విధులు నిర్వహిస్తూ ఉంటారు,అలాంటి వారికి మరియు వారి కుటుంబాలకు మనం బాసటగా నిలవాలని అన్నారు. ఈ నెల 27, 28 తేదీలలో సంభావించిన మొంథా తుఫాన్ లో పోలీస్ సోదరుల విధులు నిర్వహించిన తీరు ప్రశంసనీయమని వారి సేవలను కొనియాడారు. డి.ఎస్.పి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ యువత ఇటువంటి రక్తదాన శిబిరాల్లో పాల్గొంటే అటువంటి వారిని గుర్తించి వారికి గుర్తింపు కార్డును అందిస్తారని భవిష్యత్తులో వారికి ఏదైనా ఈ బ్లడ్ బ్యాంకుల ద్వారా సహాయం అందించడానికి సదరు గుర్తింపు కార్డులు ఉపయోగపడతాయని, పోలీస్ డిపార్ట్మెంట్ ద్వారా అందించ బడుతుందని తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు 30 మంది పోలీస్ సిబ్బంది రక్తదానం చేయగా,మొత్తం 110 మంది వ్యక్తులు రక్తదానం చేశారు. రక్తదాన శిబిరంలో ఉత్సాహంగా పాల్గొని వారి యొక్క రక్తాన్ని దానం చేసిన దానిపై అధికారులు కాలేజీ యువతలను ఆటో డ్రైవర్లను మరియు



ప్రజలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కైకలూరు టౌన్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, కైకలూరు రూరల్ ఇన్స్పెక్టర్ వి రవికుమార్,కైకలూరు టౌన్ ఎస్ఐ వెంకట్ కుమార్, ఎస్సై ఆర్ శ్రీనివాస్, కైకలూరు ఎస్సై రాంబాబు, కలిదిండి ఎస్ఐ వెంకటేశ్వరరావు, మండవల్లి ఎస్ఐ రామచంద్ర రావు, ముదినేపల్లి ఎస్సై వీరభద్ర రావు పాల్గొన్నారు.

# ఒకే జాతి ఒకే దృక్పథం అనే నినాదంతో ట్రిబుల్ ఐటీ విద్యార్థుల ర్యాలీ

నూజివీడు, అక్టోబర్ 31 ప్రభాతవార్త: రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం, పరిధిలో ఉన్న ట్రిబుల్ ఐటీ లో ఎన్. ఎస్ .ఎస్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమైక్య పాదయాత్రని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్, నూజివీడు డైరెక్టర్ ఆచార్య ఎస్. అమరేంద్ర కుమార్ ముందుగా వాలంటీర్లతో రాష్ట్రీయ ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేయించారు. ఆ తర్వాత జెండా ఊపి పాదయాత్రని ప్రారంభించారు. ఈ పాదయాత్రలో 1000 మంది వాలంటీర్లు పాల్గొన్నారు. ఆ తర్వాత మొదలైన పాదయాత్ర ఆద్యంతం 'ఏక్ భారత్ – ఆత్మనిర్భర్ భారత్' 'వాక్ ఫర్ యూనిటీ, వాక్ ఫర్ భారత్!' ఒకే జాతి ఒకే దృక్పథం అనే నినాదాలతో నూజివీడు ప్రధానరహదారులన్నీ మార్మోగిపోయాయి. ఆచార్య అమరేంద్ర కుమార్ మాట్లాడుతూ.. భారతదేశపు ఉక్కు మనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభాయ్ ప్రముఖ స్వాతంత్ర్య యోధుడిగానే కాకుండా స్వాతంత్ర్యానంతరం సంస్థానాలు భారతదేశములో విలీనం కావడానికి గట్టి కృషిచేశారన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వం, త్యాగాలు దేశ సమైక్యతకి పునాది వేశాయి. యువత పటేల్ బోధించిన ఐక్యతా సూత్రాలను పాటించడం ద్వారా యువత దేశాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి డా. బి.లక్ష్మణరావు, పీ.ఆర్.వో. డా.జడా సుబ్బారావు, ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డా పి.వి.లక్ష్మణరావు, డా. బి.లక్ష్మణరావు, ఎమ్. సత్యదేవ్, టి.సునీల్ భగత్, పి.ప్రదీప్, డా. యు.పావని, ఎమ్. రామకృష్ణ, ప్రతిమ, భానువినోలియా, శరత్ కుమార్, శేషుకుమార్, అసోసియేట్



డీన్ రఘు, హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు బ్రహ్మస్వాములు, అసోసియేట్ డా. డి.వి.వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం అన్ని రంగాలలో వైఫల్యం - మాజీ ఎమ్మెల్యే ప్రతాప్

చాట్రాయి, అక్టోబర్ 31, ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 మాసాలు దాటినా ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని అన్ని రంగాలలో వైఫల్యం చెందిందని నూజివీడు మాజీ శాసనసభ్యుడు మేక ప్రతాప్ అప్పారావు ఆరోపించారు. మెడికల్ కళాశాలలను ప్రైవేట్ రంగానికి అప్పగించటాన్ని నిరసిస్తూ వైసీపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న కోటి సంతకాల సేకరణ లో భాగంగా శుక్రవారం మండలంలోని బూరుగుగూడెం, చాట్రాయి, చిన్నంపేట గ్రామాలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోలేని పరిస్థితిలో ఉందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రోడ్లు నందనవనంగా తయారు చేస్తామని హామీ ఇచ్చారని ఏ రోడ్డు చూసినా గుంతలతోనే కనపడుతోందని దుయ్యపట్టారు. ప్రభుత్వం ఆదాయం కోసం గ్రామాలలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని దీనికి ప్రభుత్వం పూర్తి అండదండలు ఇస్తోందని ఇదేనా చేస్తున్న అభివృద్ధి అని ప్రశ్నించారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని అన్నారు. పేదలకు వైద్య చదువులు అందించాలని ఆలోచనతో నాడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాల ను ఏర్పాటు చేస్తే ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించాలని ఈ ప్రభుత్వం యోచిస్తోందని పేదలకు వైద్య చదువులు అందకూడదని ఈ ప్రభుత్వ లక్ష్యమని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాకారు యూనియన్ మాజీ చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి, మండల




వైసిపి అధ్యక్షులు పుచ్చకాయల సుబ్బారెడ్డి, చెలికాని సత్య ధర్మారావు(బాబ్జి), రాష్ట్ర వైసీపీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పరసా చెన్నారావు, గడ్డం లోకేష్ రెడ్డి, మాదల నరసింహారావు, నెల్లూరు రాజేష్,సోమవరం సర్పంచ్ శోభన్ బాబు, పర్వతాపురం సర్పంచ్ మిద్దె శివాజీ తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# వైద్యుల నిర్లక్ష్యం - పేదలకు శాపం

## పాము కాటుకి మహిళ మృతి - ఆందోళనలో కుటుంబ సభ్యులు

కైకలూరు అక్టోబర్ 31(ప్రభాతవార్త) :కైకలూరు సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యుల నిర్లక్ష్యం పేదల ప్రాణాలకు పెనుముప్పుగా మారుతుంది.కైకలూరు చుట్టుపక్కల ప్రజలకు వైద్య సేవలందించేందుకు ఏరియా ప్రభుత్వాస్పత్రిని 100 పడకల ఆస్పత్రిగా మార్చారు. ఆస్పత్రి అభివృద్ధి చెంది నూతన భవనాల్లోకి మారింది గానీ వైద్యసేవల్లో వైద్యుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. సాయంత్రం 6గంటలు దాటితే డాక్టర్లు లేకుండానే నర్సులు చికిత్స చేస్తారు. ఈ క్రమంలోనే కలిదిండి మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన సిద్దాబత్తుల విజయ అనే నిరుపేద కుటుంబానికి చెందిన మహిళ పాము కాటుకు గురైంది. దీంతో స్థానికులు హుటాహుటిన కలిదిండి ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం తీసుకువెళ్లగా అక్కడ సమయానికి వైద్యులు చెందింది. దీంతో కుటుంబ సభ్యులు పేరుకే ప్రభుత్వ అందదని, పాముకాటుకు గురైన మహిళలను ఎక్కడ మృతురాలి కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ పై వార్త ముందుగానే ప్రచురించింది. ఇప్పటికైనా హాజరుకాని వైద్యులపై వేటు వేసి, పేదలకు వైద్యం





కోసం కైకలూరు ప్రభుత్వ ఆసుపత్రికి అందుబాటులో లేకపోవడంతో మహిళ మృతి ఆసుపత్రి అని, ఇక్కడ సరైన వైద్యం తీసుకొచ్చి ప్రాణాలు పోగొట్టుకున్నామని తతంగం అంతా కైకలూరు ప్రభుత్వ ఆసుపత్రి నాయకులు,అధికారులు స్పందించి విధులకు అందించాలని పలువురు కోరుతున్నారు.

# బాలల సంరక్షణా సంస్థలు నాణ్యమైన విద్యానందించాలి:కలెక్టర్ నాగరాణి

భీమవరం అక్టోబర్ 31ప్రభాతవార్త :బాలల సంరక్షణ సంస్థలు వారికి నాణ్యమైన విద్యను అందించడం ద్వారా స్వశక్తితో జీవించే విధంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని,బాల్య వివాహాల నిరోధానికి ప్రజలకు, పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని,గృహహింస, మహిళలపై లైంగిక వేధింపులను సహించేది లేదని,జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హెచ్చరించారు. శుక్రవారం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమన్వయ సమావేశానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొని జిల్లాలో మిషన్ వాత్సల్య, మిషన్ శక్తి పథకాల కార్యక్రమాల అమలుపై సమీక్షించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ



అధికారి డి.శ్రీలక్ష్మి, జిల్లా చైల్డ్ ప్రొడక్షన్ అధికారి ఆర్.రాజేష్, జిల్లా వైద్య శాఖ అధికారి జి.గీతా బాయి, జిల్లా కార్మిక శాఖ అధికారి ఆకన లక్ష్మి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎన్.వి అరుణ కుమారి, లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎ.నాగేంద్రప్రసాద్, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ ఏ.రాంబాబు, చైల్డ్ కేర్ సంస్థల ప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తుపాను బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం

## నిత్యావసరాలు అందజేసిన ఎమ్మెల్యే రాధాకృష్ణ

తణుకు, అక్టోబర్ 31 ( ప్రభాత వార్త) : ఇటీవల మొంథా తుపాను కారణంగా ఇబ్బందులు పడిన బాధితులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. శుక్రవారం తణుకు పట్టణంలోని ఇరగవరం కాలనీకు చెందిన 30 మల్లికాసుల కుటుంబాలకు పది కిలోల బియ్యంతోపాటు నిత్యావసరాలను ఎమ్మెల్యే రాధాకృష్ణ పంపిణీ చేసి మాట్లాడారు. మొంథా తుపాను ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేసిన నాటి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు ప్రజలతోపాటు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా చర్యలు తీసుకున్నారని చెప్పారు. అయితే ఇటీవల తణుకు పట్టణంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి రాలేని సుమారు 30 కుటుంబాలకు నిత్యావసరాలను అందజేయడం జరిగిందన్నారు. ఇప్పటికే పునరావాస కేంద్రంలో తలదాచుకున్నవారికి ప్రభుత్వం రూ. 3 వేలు చొప్పున ప్రకటించిందని గుర్తు చేశారు. తణుకు నియోజకవర్గంలో సైతం



నిరంతరం అందుబాటులో ఉంటూ అధికార యంత్రాంగం, కూటమి నాయకులు ఎప్పటికప్పుడు ప్రజలకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకున్నారని అభినందించారు. ఈ సందర్భంగా అధికారులు, కూటమి శ్రేణులను ఎమ్మెల్యే రాధాకృష్ణ అభినందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

ప్రభాతవార్త నరసాపురం : అక్టోబర్ 31 న ఏఐటీయూసీ 106 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాల జండాలు ఆవిష్కరించి పట్టణం లో తీన్మార్ డప్పులతో ర్యాలీ నిర్వహించినారు. కార్మిక హక్కులు సాధన కొరకు కార్మిక చట్టాలు సాధన కొరకు పోరాడుతూ అనేక విజయాలు సాధించిన ఘనత ఏఐటీయూసీ సంఘానికి దక్కుతుందని స్వతంత్ర్య పోరాటం లో పాల్గొనిన సంఘం,ప్రజల పక్షాన పోరాడుతున్న సంఘం అని అన్నారు. శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా , కాంట్రాక్ట్ పద్ధతికి వ్యతిరేకం గా పోరాటం చేస్తున్న దని అన్నారు.కొబ్బరి కాయల దిగుమతి సంఘం జండా ను కార్యదర్శి నెక్కంటి క్రాంతి కుమార్, పట్టణ సిపిఐ కార్యదర్శి ఆరేటి మృత్యుంజయ రావు, అంబేత్కర్ సెంటర్ లోను మరియు అన్ని ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాలు జండా ఆవిష్కరణ




జరిపాయి పట్టణ కార్యదర్శులు, నెక్కంటి క్రాంతి కుమార్ సిపిఐ కార్యదర్శి ఆరేటి మృత్యుంజయ రావు,సానబోయిన ఫణి రాజు, నాగళ్ల భాస్కరరావు, దొంగ పూర్ణ చంద్ర రావు, జక్కంశెట్టి రామకృష్ణ ప్రసాద్, అమరావతి, సీనియర్ నాయకులు నెక్కంటి సుబ్బారావు తదితరులు నాయకత్వం వహించారు

# నేడు సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ జిల్లా ప్రధమ మహాసభ

## కార్యదర్శి వేముల బక్కయ్య

నూజివీడు, అక్టోబర్ 31 ప్రభాతవార్త: సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ఏలూరు జిల్లా ప్రథమ మహాసభ నూజివీడు ఏపీ ఎన్జీవో భవన్లో శనివారం జరుగుతుందని మండల కార్యదర్శి వేముల బక్కయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ ఆంధ్రప్రదేశ్ ఇంచార్జి,పోలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ వి.శంకర్, రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ బుగత బంగారావు పాల్గొంటారని, మహాసభను కార్మిక, కర్షక, మహిళ,రైతు, విద్యార్థి సంఘాలు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని బక్కయ్య పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడండి!భారత రాజ్యాంగాన్ని రక్షించండి! మతోన్మాద ఫాసిస్ట్ శక్తులను ఓడించండి!ముసునూరు మండలంలో సుమారు 7, 500 ఎకరాలు మిగులు భూములు ఉన్నాయి.అవి ఫారెస్ట్ భూములుగా నమోదు కాబడి ఉన్నాయని, ఫారెస్ట్ అధికారులు తెలియజేయడం చాలా దారుణం అన్నారు.ఏళ్ల తరబడి పేదల సాగు చేస్తున్న ఈ భూములను క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులు ముఖ్యంగా జాయింట్ కలెక్టర్ పరిశీలన చేయకపోవడం వలన ఈ భూములకు పట్టాలు మంజూరు చేయడం సాధ్యం కాదని అధికారులు అంటున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన విద్యాధికారి

ఆగిరిపల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త : మండల పరిధిలోనిబొద్దనపల్లె మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి కే ఆనంద్ కుమార్ శుక్రవారం ఆకస్మిక తనకి చేశారు .పాఠశాల నిర్వహణ, విద్యా ప్రమాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులు, డొక్క సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ, విద్యార్థుల అభ్యాస ఫలితాలు, జరుగుతున్న వివిధ కార్యక్రమాలను సమీక్షించారు. విద్యార్థుల వ్రాత పుస్తకాలు, చిత్రలేఖన పుస్తకాలు, గృహపాఠ పుస్తకాలను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. విద్యార్థుల అభ్యాసం మెరుగుపడేందుకు ఉపాధ్యాయుల కృషిని ప్రశంసించిన విద్యాధికారి, మరింత ఉన్నత ఫలితాల కోసం సమిష్టిగా కృషి కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్.కె. జహీరుద్దీన్, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# కోస్తా గ్రామాల్లో తుఫాను బాధితులకు సాయం - ప్రతి ఒక్కరిని ఆదుకుంటాం

## చంద్రబాబు పవన్ కళ్యాణ్ రైతుల కష్టాన్ని ప్రజల నష్టాన్ని స్వయంగా చూశారు - ఎమ్మెల్యే నాయకర్





ప్రభాతవార్త నరసాపురం :పీఎం లంక గ్రామం, పేరుపాలెం, పాతపాడు నరసాపురం నియోజకవర్గం మొంథా తుఫాన్ బాధితులకు ప్రభుత్వం తరఫున నిత్యావసర సరుకుల పంపిణీ మొంథా తుఫాన్ ప్రభావంతో తీవ్రంగా నష్టపోయిన నరసాపురం



నియోజకవర్గంలోని ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న నిత్యావసర సరుకులను నేడు పీఎం లంక,పేరుపాలెం, పాతపాడు గ్రామలలో ప్రభుత్వం విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ , మాజీ మంత్రివర్యులు కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు ,టిడిపి ఇన్‌ఛార్జ్ పొత్తూరి రామరాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తుఫాను ప్రభావిత కుటుంబాలతో పాటు, తుఫాను కారణంగా వేట నిషేధం వల్ల జీవనోపాధి కోల్పోయిన మత్స్యకార కుటుంబాలకు కూడా బియ్యం, కందిపప్పు, పంచదార, వంటనూనె, ఉల్లిపాయలు, బంగాళదుంపలు వంటి నిత్యావసర సరుకులు అందజేశారు.ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ, తుఫాను ప్రభావిత ప్రజల కష్టసుఖాల్లో ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, బాధిత కుటుంబాల పునరావాసం కోసం అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ దాసురాజు , ఎమ్మార్వో సత్యనారాయణ,రాష్ట్ర మత్స్యకర అభివృద్ధి



చైర్మన్ కొల్లు పెద్దిరాజు,జిల్లా మత్స్యకార అధ్యక్షులు మైల వసంతరావు, ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, మండల అధ్యక్షులు ఆకన చంద్రశేఖర్, కొల్లాటి గోపికృష్ణ, గుబ్బల నాగరాజు, వలవల నాని, సిరిగినీడి రాజ్యలక్ష్మి ,నిప్పులేటి తారకరామారావు, వాతాడి కనకరాజు,బందెల రవీంద్ర, వట్టిప్రోలు సతీష్ ,శ్రీరామ్ గణేశ్న, వనమాల శ్రీను, దొంగ సత్యనారాయణ,ఇంటి మురళి, మెడిది ప్రభాకర్, దేశినీడి గంగాధర్, మేలం బన్ను, తిరుమాని లక్ష్మీ నరసింహ మూర్తి జనసేన టిడిపి బిజెపి నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.



నర్సాపూర్ నియోజకవర్గంలోని కోస్తా గ్రామాల్లో ముంపు గ్రామాల్లో పర్యటించి వ్యవసాయ నష్టాన్ని ప్రభుత్వానికి తెలియపరుస్తానని రైతులకు హామీ ఇచ్చిన ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్. ప్రభాతవార్త నరసాపురం



వార్త

విలేకరులు కావలెను

వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఏలూరు జిల్లా... జంగారెడ్డిగూడెం, జంగారెడ్డిగూడెం రూరల్, ఏలూరు, ద్వారకాతిరుమల, కామవరపుకోట, టి.నర్సాపురం, చెందులూరు, పెదవేగి, పోలవరం,కొయ్యలగూడెం

పశ్చిమ గోదావరి జిల్లా... ఆకివీడు, గణపవరం, నిడమర్రు, ఆచంట, పాలకొల్లు, వీరవాసరం, యలమంచిలి, పెనుగొండ

ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది ఫోన్ నెంబర్‌కు సంప్రదించవలెను.
ఫోన్ :9704502377

## క్రీడల అభివృద్ధిఅధికారిగా మోహన్ దాస్



భీమవరం అక్టోబర్ 31 ప్రభాతవార్త: పశ్చిమగోదావరి జిల్లా క్రీడల అభివృద్ధి అధికారిగా ఎన్.మోహన్ దాస్ శుక్రవారం విధుల్లో జాయిన్ అయ్యి భీమవరం కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.

## "ఏకత-దివస్" పరేడ్‌కు ఏపీ పోలీస్ కమాండర్‌గా నరసాపురం డీఎస్పీ వేద ఎంపిక



నరసాపురం, అక్టోబర్-31, ప్రభాతవార్త: దేశ ఐక్యతకు, సమగ్రతకు, జాతీయ వాది, సంస్థానాల ఏకీకరణలో కీలక భూమిక పోషించిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని గుజరాత్‌లోని కెవాడియాలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి ఏకత దివస్ పరేడ్‌లో ఆంధ్రప్రదేశ్ పోలీసు దళానికి నరసాపురం డీఎస్పీ శ్రీ వేద కమాండర్‌గా ఎంపికయ్యారు. ప్రధాని నరేంద్ర మోడీ సమక్షంలో జరుగనున్న ఈ పరేడ్‌లో రాష్ట్రం తరఫున పాల్గొనడానికి డీఎస్పీ వేద ఇప్పటికే కెవాడియాకు చేరుకున్నారు. జాతీయ వేదికపై రాష్ట్ర పోలీస్ దళానికి ప్రాతినిధ్యం వహించడం గర్వకారణమని జిల్లా పోలీసు యంత్రాంగం భావిస్తోంది. ఈ సందర్భంగా జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజలు డీఎస్పీ వేదకు శుభాకాంక్షలు తెలిపారు.

# నేడు మంత్రి నిమ్మల పర్యటన



వేలేరుపాడు, అక్టోబర్ 31, ప్రభాత వార్త : వేలేరుపాడు మండలంలో శనివారం ఉదయం 10 గంటలకు ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ నిమ్మల రామానాయుడు వేలేరుపాడు మండలానికి విచ్చేయుచున్నారు. వేలేరుపాడు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సభ ఏర్పాట్లను ఏర్పాటు చేశారు. సభ యొక్క ఏర్పాట్లను మండల తెదేపా అధ్యక్షులు అమరవరపు అశోక్ దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. జంగారెడ్డిగూడెం ఆర్డీవో రమణ,ఐటీడీఏ పీవో రాములు నాయక్, సీఐ రమేష్ బాబు, ఎస్ఐ పి నవీన్ కుమార్ సభ ఏర్పాట్లను పరిశీలించారు. ముందుగా తహాశీల్దార్ కార్యాలయంలో సభ ఏర్పాట్లపై రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఎంతమంది నిర్వాసితులు ఈ యొక్క సభకు హాజరవుతారు, సభను ఏ విధంగా నిర్వహించగలం, భోజన ఏర్పాట్లు, విఐపి గ్యాలరీ, ప్రజల సమస్యల కొరకు గ్రీవెన్స్ వంటి ఏర్పాట్లకు కొన్ని సూచనలు చేశారు అధికారులు. ఆంధ్రప్రదేశ్ జల వనరుల శాఖ మంత్రి నిర్మల రామానాయుడు వేలేరుపాడు మండలానికి రానుండటంతో నిర్వాసితుల సమస్యలు పరిష్కారంతోపాటు, నష్టపరిహార ప్యాకేజీ బ్యాంకులో జమ అవుతాయని నిర్వాసితులు ఎదురుచూస్తున్నారు. మంత్రి విచ్చేయుచున్న సందర్భంగా తెదేపా కార్యకర్తలు, నిర్వాసితులందరూ ఈ యొక్క కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని తెదేపా మండల అధ్యక్షులు అమరవరపు అశోక్ విజ్ఞప్తి చేశారు.

---

## మాంసం విక్రయ దారులతో సమావేశంఏర్పాటు.



అత్తిలి -అక్టోబర్ 31 (ప్రభాతవార్త ): ఇతర ప్రాంతాలలో విక్రయిస్తున్నారనే పోలీసుస్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు అత్తిలి తెలిపారు. అత్తిలిలోని కబేళా వద్ద శ్రీశైలం వచ్చి కోసి రేలంగి తదితర ప్రాంతాల్లో ఫిర్యాదు మేరకు పశుసంవర్ధక శాఖ పరీక్షించగా వాటికి అంటూ వ్యాధి వచ్చినట్లు పై అత్తిలి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు అత్తిలిలో వ్యాధి వచ్చిన గొర్రెలను కోసి ఆరోపణపై నలుగురు వ్యక్తులపై అత్తిలి పంచాయతీ కార్యదర్శి జి. భాస్కర్ నుండి జబ్బు పడిన గొర్రెలను తీసుకు విక్రయిస్తున్నారని తెలిపారు. ప్రజల సహాయకుడిని రప్పించి గొర్రెలను గుర్తించినట్లు తెలిపారు. దీనిపై నలుగురు తెలిపారు. అత్తిలి లో శనివారం మాంసం విక్రయదారులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పశు సంవర్ధక శాఖ వారు గొర్రెలను పరీక్షించి ఆరోగ్యంగా ఉన్నట్లు నిర్ధారించిన తర్వాతే విక్రయించాలని తెలిపారు. దీనిపై పంచాయతీ వారు స్టాంపింగ్ వేస్తారని తెలిపారు. దానికి విరుద్ధంగా వ్యవహరించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, పశుసంవర్ధక శాఖ,ఆరోగ్య శాఖ అధికారుల ఆధ్వర్యంలో సమావేశం జరుగుతుందని అన్నారు.

---

## పాఠశాలలలో ఆర్. ఓ ప్లాంట్లు పట్టించుకునే నాధుడు ఎవరు?

ప్రభాతవార్త చాట్రాయి : విద్యార్థులందరికీ సురక్షితమైన నీటిని అందించాలని లక్ష్యంతో పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆర్.ఓ ప్లాంట్లు గురించి పట్టించుకునే నాధుడు కరువయ్యారని పాఠశాలలలో ఈ ప్లాంట్ ను ఏర్పాటు చేసినప్పటికీ నిరుపయోగంగా మారుతున్నాయి. మండలంలో పరిస్థితి ఏర్పడినప్పటికీ పట్టించుకోవటం లేదని అంతేకాకుండా గతంలో మండల పరిషత్ నిర్మల పాఠశాలలో మినరల్ వాటర్ లో ప్లాట్లు అధికారులు స్పందించాలని తీవ్రస్థాయిలో చేయించి వినియోగంలోకి తీసుకొస్తామని నాడు ఇచ్చినప్పటికీ నెరవేరిన దాఖలాలు లేవనే చెప్పాలి. నీటి పథకం మరమతులకు గురై రెండేళ్లు కావస్తున్నట్లు



విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీని ఆలనా పాలన చూసేవారు లేక దాదాపుగా చాలా పాఠశాలలో ఇదే పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమావేశంలో కూడా ఎంపీపీ లంకా పనిచేయడం లేదని దీనిపై విద్యాశాఖ ధ్వజమెత్తారు. తక్షణమే మర్మతులు మండల పరిషత్ సమావేశంలో హామీ చనుబండ ప్రభుత్వ పాఠశాలలో సురక్షిత విద్యార్థులు చెప్తున్నారు. దాని గురించి పట్టించుకోకపోవడం ఆ గదికే తాళం వేయటం పై పలువురు విమర్శలు చేస్తున్నారు. విద్యార్థులకు భోజన సమయంలో మంచినీరు దొరక్క ఇంటి నుండే తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. నాటి వైసిపి ప్రభుత్వం లో ఈ ప్లాంట్లను ఏర్పాటు చేసినప్పటికీ వారంటీ కాలపరిమితి ఉన్నప్పటికీ వారి ఫోన్ నెంబర్లకు కాల్ చేసినా పట్టించుకోవట్లేదని ఉపాధ్యాయులు వాపోతున్నారు. విద్యా శాఖ ఉన్నతాధికారులు దీనిపై స్పందించి విద్యార్థులకు సురక్షిత నీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఎంఈఓ వివరణ ఈ విషయంపై విద్యాశాఖ అధికారి ఎం శ్రీనివాస్ ను వివరణ కోరగా జిల్లా అధికారులకు సమాచారం అందజేస్తామని చెప్పారు.

# ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం

ప్రభాతవార్త నరసాపురం :సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ ఐక్యతా దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా విద్యార్థులు ఐక్యత ప్రాముఖ్యతను వివరిస్తూ, సర్దార్ వల్లభభాయ్ పటేల్ గారి దేశ ఐక్యతలో చేసిన విశిష్ట కృషిని స్మరించారు. ఐక్యత దినోత్సవం సందర్భంగా విద్యార్థులు దేశంలో ఐక్యతను పెంపొందించే విధంగా మాట్లాడుతూ "ఐక్యతమే మహాభాగ్యం", "కులాలు, మతాలు ఎన్ని ఉన్నా మనమందరం ఒక్కటే" అనే సందేశాలను అందించారు. వారు సర్దార్ పటేల్ గారి నాయకత్వం, దూరదృష్టి, మరియు దేశ ఐక్యత కోసం చేసిన త్యాగాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా ర్యాలీ, ప్రతిజ్ఞా స్వీకారం వంటి కార్యక్రమాలు కూడా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్వర్ణాంధ్ర కళాశాల చైర్మన్ శ్రీ కె.వి. సత్యనారాయణ గారు, కొశాధికారి శ్రీ కె. వెంకటేశ్వర స్వామి గారు, డైరెక్టర్ శ్రీ అడ్డాల శ్రీహరి గారు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్. సురేశ్ కుమార్ గారు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. గోపిచంద్ గారు, సివిల్ విభాగాధిపతి శ్రీ జి.వి.ఎల్.ఎన్. మూర్తి గారు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని యూనిట్ 1 ప్రోగ్రామ్ ఆఫీసర్. మాణిక్యలరావు గారు, మరియు NSS యూనిట్ – 2 ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎం.వి. కృష్ణమోహన్ గారి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో జాతీయ ఐక్యతా భావం, సామరస్యత, మరియు దేశభక్తిను పెంపొందించే దిశగా కొనసాగింది.

## తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోండి



వేలేరుపాడు, అక్టోబర్ 31, ప్రభాత వార్త : గత నాలుగు రోజులుగా మొంథా తుఫాన్ కారణంగా ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలంలో పత్తి, వరి, మినుము, పెసర, మిర్చి వగైరా పంటలు బాగా దెబ్బతిన్నయని,తుఫాన్ కారణంగా వేలేరుపాడు మండలంలో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం రైతులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని,అలాగే మండలంలో అధికంగా పోడు బంజరు భూముల్లో రైతాంగం పంటలు బాగా దెబ్బతిన్నాయని, ఆ పంటలు పండించిన రైతులను దృష్టిలో పెట్టుకుని నష్టపరిహారం అందించి రైతులందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, అలాగే దెబ్బతిన్న పంటలను రైతు సేవ కేంద్రం ద్వారా ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకే తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఆర్డీవో రమణ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు సిపిఐ మండల కమిటీ సభ్యులు. ఆర్డీవో కి వినతిపత్రం అందజేసిన వారిలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కారం దారయ్య, సిపిఐ మండల కార్యదర్శి బాడిశ రాము, రామవరం సర్పంచ్ పిట్టా ప్రసాద్, ఏపీ జిఎస్ మండల నాయకులు బంధం అర్జున్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా జాతీయ ఏక్తా దివాస్ ర్యాలీ.



అత్తిలి/ గణపవరం అక్టోబర్ 31( ప్రభాతవార్త ): గణపవరం, సరిపల్ల గ్రామాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్బంగా జాతీయ ఎక్తా దినోత్సవాన్ని ఎమ్. ఇ. ఓ. జి. బాలయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గణపవరం, సరిపల్లి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, ఇండియన్ డిజిటల్ స్కూల్ సరిపల్లి విద్యార్థులు పాల్గొన్నారు. ఎమ్. ఇ. ఓ. జి. బాలయ్య మాట్లాడుతూ నేడు చూస్తున్న భౌగోళిక భారత దేశం స్వాతంత్ర్యం వచ్చే నాటికి 550 పైగా చిన్న, చిన్న రాజ్యులు గా విచ్చిన్నం గా ఉండేదని, వాటాన్నింటిని భారత దేశం లో ఐక్యం చేసిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్ వల్లే సాధ్యం అయిందని అన్నారు.అందుకే అయన జన్మదిన్నాని జాతీయ ఐక్యత దినోత్సవం గా జరువుకుంటున్నాం అని తెలియజేసారు.కొనిశెట్టి గణేష్ లాంటి సామాజిక స్పృహ ఉన్న యువకులు నేటి సమాజానికి ఏంతో అవసరం ఉందని కొనియాడారు. గణపవరం పరిసరాలలో పాఠశాలకు ఏ అవసరం ఉన్నా తన స్వంత ఖర్చులతో సహాయ పడుతున్నారని, మొ%శీ%థా తూఫాన్ సమయంలో లో కూడా ఏంతో మంది నిరాశ్రాయులకు దుప్పట్లు, ఆహారం, మందులు, అందించారని తెలియజేసారు. ర్యాలీ అనంతరం ఎమ్. ఇ. ఓ. ఉపాధ్యాయులు గణేష్ ని ఘనంగా సన్మానించారు.

# భారత ఉక్కుమహిళ ఇందిరా గాంధీ



నూజివీడు, అక్టోబర్ 31 ప్రభాతవార్త: భారతమాజీ ప్రధానమంత్రి ,భారతరత్న ఇందిరా గాంధీ 41 వ వర్ధంతి, మాజీ ఉప ప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి కార్యక్రమాలను నూజివీడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించినారు. ముందుగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించినారు ఈ సందర్భముగా నూజివీడు నియోజకవర్గ ఇన్చార్జి మరీదు కృష్ణ పీసీసీ మాజీ కార్యదర్శి బి. డి. రవికుమార్ మాట్లాడుతూ భారతదేశాన్ని 21వ శతాబ్దములోనికి ఘనంగా నడిపిన వ్యక్తి శ్రీమతి గాంధీ అని, భూ సంస్కరణలు రాజాపరణాల రద్దు, బ్యాంకుల జాతీయకరణ ద్వారా పేదల జీవితాలలో వెలుగులు నింపిన వ్యక్తి అని, పాకిస్తాన్ ను 2 దేశాలుగా చీల్చిన అపర కాళికాదేవి అని కొనియాడినారు. స్వాతంత్రోద్యమంలో మహాత్మా గాంధీ, జవహర్లాల్ నెహ్రూ లకు వెన్నంటి ఉండి సర్దార్ ఖ్యాతి గడించిన పటేల్ , సేవలు ఈ దేశ అభివృద్ధిలో మరోపురానివని, స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో మతతత్వ శక్తులను ఒక్కో పాదముతో అణచి న దీశాలి అని కొనియాడినారు. ఈ కార్యక్రమములో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పరిమి సాగర కుమార్ , కార్యదర్శి మల్లెల వెంకటేశ్వరరావు, నూజివీడు టౌన్ నూజివీడు రూరల్ ముసునూరు చాట్రాయి ఆగిరిపల్లి మండలాల అధ్యక్షులు యార్లగడ్డ ఆంజనేయులు, పొట్లూరి రాంబాబు, సూర్యదేవర ప్రసాదు, అమీరిశెట్టి వెంకటేశ్వరరావు, అలియాస్ చంటి చీకటి రాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పల్లె పాము ప్రసాద్, టి ఆర్ బి విటల్ కుమార్, పెండెం లోకేష్ ,దుక్కిపాటి ప్రకాష్ తదితరులు పాల్గొనినారు.

# బాల్య వివాహాలను అరికట్టడమే లక్ష్యం

## - సిడిపిఓ విజయ కుమారి



చాట్రాయి, అక్టోబర్ 31, ప్రభాతవార్త : బాల్యవివాహాలను అరికట్టడమే లక్ష్యంగా ప్రభుత్వం నిర్ణయించిందని ఐసిడిఎస్ ప్రాజెక్ట్,నూజివీడు సిడిపిఓ పి.విజయ కుమారి అన్నారు. బాల్య వివాహాలపై సిడిపిఓ అధ్యక్షతన చాట్రాయి మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్యవివాహాల నిరోధక చట్టం 2006 మరియు విధివిధానాలపై ప్రజల్లో అవగాహన తీసుకురావాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఇందులో భాగంగా మండల స్థాయిలో మండల కమిటీ ఏర్పాటు చేసినట్లు అని చెప్పారు. ఈ కమిటీలో తాహసిల్దార్, ఎంపీడీవో , ఎంఈఓ, ఏఎస్ఐ, ఏపిఏం మరియు గ్రామ సెక్రటరీలు ఎంఎస్కేలు ఐసిడిఎస్సూపర్వైజర్, మండలాధికారులు ఉంటారని చెప్పారు.బాల్యవివాహాల నివారణకు కమిటీ సభ్యులందరూ తమ వంతు బాధ్యతను నిర్వహిస్తారని ఈ కమిటీ ప్రతినెల సమావేశమై మండలంలో పరిస్థితిని సమీక్ష చేస్తారని ఆమె వివరించారు. బాల్యవివాహాలు జరగకుండా తగు చర్యలు తీసుకునేందుకు ఈ కమిటీకి అధికారులు ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ సత్యనారాయణ, విద్యాశాఖ అధికారులు ఎం శ్రీనివాస్, వి బ్రహ్మచారి, ఈవో పిఆర్డి విజయలక్ష్మి, ఏఎస్ఐ, గ్రామ రెవెన్యూ కార్యదర్శిలు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రోన్ కెమెరా ద్వారా సారా బట్టీలు గుర్తింపు



చాట్రాయి, అక్టోబర్ 31, ప్రభాతవార్త : డ్రోన్ కెమెరాల ద్వారా సారాబట్టీలను గుర్తిస్తున్నట్లు చాట్రాయి సి.ఐ రామకృష్ణ చెప్పారు. శుక్రవారం మండలంలోని పోతనపల్లి,పోలవరం గ్రామాలలో డ్రోన్ కెమెరాతో పర్యవేక్షణ చేయగా 500 లీటర్ల బెల్లం ఊటను గుర్తించి ధ్వంసం చేసినట్లు ఆయన చెప్పారు. సారా రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాలు ప్రకారం దాడులు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఎంతోమంది ప్రాణాలను అహిస్తున్నా నాటు సారాను వినియోగించరాదని ప్రజల్లో అవగాహన తీసుకు వస్తున్నట్లు ఆయన చెప్పారు. అందులో భాగంగానే నాటు సారా తయారీ పై ఉక్కు పాదం మోపుతున్నట్లు ఆయన వివరించారు. సారా కాచినట్లుగానే అమ్మినట్లు ఎవరికైనా సమాచారం తెలిస్తే 112 కు డయల్ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రామకృష్ణ ,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ ఏకతా దినోత్సవం

అత్తిలి– అక్టోబర్ 31( ప్రభాతవార్త ): గణపవరం మండలంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా రాష్ట్రీయ ఏక్తా దినోత్సవాన్ని నిర్వహించారు.సరిపల్లి ప్రాథమిక పాఠశాల వద్ద మండల విద్యాధికారి గొర్రెల బాలయ్య ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశ సమైక్యత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషిని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# ధ్యానం పై శిక్షణ


అత్తిలి– అక్టోబర్ 31 (ప్రభాత వార్త): అత్తిలి దాసం వెంకట ప్రసాద్(పెద తాతయ్య) ఇంటి వద్ద తాడేపల్లిగూడెంకు చెందిన సీనియర్ పిరమిడ్ మాస్టర్ ఎన్. అరుణ ఆదివారం ధ్యానంపై శిక్షణ ఇస్తారని పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ ప్రతినిధి దాసం వెంకటప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ధ్యానులు హాజరుకావాలని కోరారు.

## నీట మునిగిన వరి చేలను పరిశీలించిన బిజెపి జిల్లా అధ్యక్షురాలు.



అత్తిలి– అక్టోబర్ 31(ప్రభాత వార్త):అత్తిలి మండలం స్కిన్నేరపురం గ్రామంలో మెంతా తుఫాన్ వల్ల నీట మునిగిన వరి చేల ను బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి,మాజీ జిల్లా అధ్యక్షుడు నార్ని తాతాజీ, బాలం మహేష్, ప్రధాన కార్యదర్శి రాంశెట్టి అయ్యప్ప స్వామి, కొత్తపల్లి రామరాజు,పద్మారావు, ఈశ్వర్ రావు, పరిశీలించారు. రైతులు తో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకునేలా కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు.

## రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీలు



చాట్రాయి, అక్టోబర్ 31, ప్రభాతవార్త : రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల స్థాయిలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు మండల విద్యాశాఖ అధికారి ఎం శ్రీనివాస్ చెప్పారు. మండల స్థాయిలో నిర్వహించిన పోటీలలో ముగ్గురు విజేతలుగా నిలిచారని వీరిని నియోజకవర్గ స్థాయిలో జరిగే పోటీలకు పంపటం జరుగుతుందని ఆయన చెప్పారు. నియోజకవర్గ స్థాయిలో విజయం సాధించిన వారికి రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలలో జరిగే అవకాశం లభిస్తుందని అని చెప్పారు. మండల స్థాయిలో విజేతగా మాటూరి వర్షిని, జిల్లా పరిషత్ హై స్కూల్ మర్లపాలెం, రెండో స్థానంలో భూబత్తుల వారణాసి, జిల్లా పరిషత్ హై స్కూల్, చిన్నంపేట, మూడో స్థానంలో తనగాల రమ్యశ్రీ జిల్లా పరిషత్ హై స్కూల్,పోలవరం విద్యార్థులు నిలిచినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి 2 వి బ్రహ్మచారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాఠశాలలకు వేగవంతమైన నెట్వర్క్ సదుపాయాన్ని కల్పించండి.



అత్తిలి–అక్టోబర్ 31 (ప్రభాతవార్త ): రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలకు వేగవంతమైన నెట్వర్క్ సదుపాయాన్ని కల్పించి వేగవంతమైన డివైసులను అందజేయాలని పిఆర్టియు రాష్ట్ర కార్యదర్శి టి గణపతి కోరారు. ఉపాధ్యాయుల హాజరుకు, పాఠశాలల ఆన్లైన్ పనులకు అంతరాయం కలగకుండా ఉండేలా నెట్వర్క్, డివైస్లను కల్పించకుండా ఉపాధ్యాయులపై ఒత్తిడి చేయడం తగదని అన్నారు. పి ఆర్ టి యు జిల్లా కార్యదర్శి జి రాజేష్ కుమార్, మండల శాఖ అధ్యక్షుడు బి ప్రసన్నకుమార్, ప్రధాన కార్యదర్శి టి చిరంజీవి మిత్ర, త్వరితగదని మంచి నేర్పు నెట్వర్క్ వేగవంతమైన డివైస్లను అందించాలని డిమాండ్ చేశారు.

# అందరికీ కనెక్ట్ అయ్యే యూత్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్

## ఈవెంట్ లో హీరో, డైరెక్టర్ త్రినాధ్ కటారి



**త్రినాధ్ కటారి** హీరోగా ఆయన స్వీయ దర్శకత్వంలో సంజీవని ప్రొడక్షన్స్ బ్యానర్ పై నిర్మాత బళ్లారి శంకర్ నిర్మిస్తున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'ఇట్లు మీ ఎదవ'. సాహితీ అవంచ హీరోయిన్‌గా నటిస్తున్నారు. వెయేళ్ళు ధర్మంగా వర్ధిల్లు అనేది ట్యాగ్ లైన్. ఈ సినిమా టైటిల్ గ్లింప్స్,సాంగ్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ రోజు మేకర్స్ ట్రైలర్ లాంచ్ చేశారు. యూత్ ఫుల్ ఫన్, బ్యూటీఫుల్ లవ్ స్టోరీ, ఫీల్ గుడ్ ఫ్యామిలీ ఎలిమెంట్స్‌తో ట్రైలర్ అదిరిపోయింది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో హీరో, దర్శకుడు త్రినాధ్ కటారి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ప్రేక్షకులకు నమస్కారం. మేము ఒక మంచి సినిమా చేసాం. అందరూ కష్టపడ్డారు.నేను కష్టపడ్డాను. అందరు కూడా చాలా అద్భుతంగా సపోర్ట్ చేశారు. భరణి గోపరాజు రమణ దేవి ప్రసాద్‌వారిచ్చిన సపోర్టు ఎప్పటికీ మర్చిపోలేను. ఎవరు కూడా నేను కొత్త వాడినని చూడలేదు. ఎంతో అనుభవం ఉన్న వ్యక్తులానే నన్ను చూసుకున్నారు. డీవోపీ జగదీష్ సినిమాని అద్భుతంగా చూపించారు. ఈ సినిమాకి కథే హీరో. ఇందులో నేను ఎదవ అని ఒక క్యారెక్టర్ చేశాను. ఇది ఒక తండ్రి కొడుకులు కథ, తండ్రి కూతుర్ల కథ, ఒక అమ్మాయి అబ్బాయి కథ ఈ ముగ్గురు మధ్య ఉండే లవ్ స్టోరీ. నిర్మాత బళ్లారి శంకర్‌చాలా మంచి వ్యక్తి.పట్నాయక్‌కి ఈ కథ చెప్పున్నప్పుడే ఒక హిట్ సినిమాకి పనిచేయబోతున్నాం అని చెప్పారు. అది చాలాఆనందాన్నిచ్చింది. ఈ సినిమాలో అందరూ మంచి పాత్రలు చేశాం. 100 మిమ్మల్ని అందరిని ఎంటర్టైన్ చేస్తాం. మ్యూజిక్ డైరెక్టర్ ఆర్.పి పట్నాయక్ మాట్లాడుతూ,నాకు బాపు సినిమా చేసే అవకాశం లేకుండా పోయింది. ఈ సినిమా చేస్తే ఆ కోరిక తీరుతుందని ఫీలింగ్ వచ్చింది. త్రినాధ్ డెడికేటెడ్ గా ఫ్యాషనేట్‌గా ఈ సినిమాకి పనిచేశారు. ఈ సినిమాకి టైటిల్ సూచించింది కూడా నేనే. కథ విన్నప్పుడే హిట్ వైబ్ వచ్చింది. ఈ సినిమా చూసిన తర్వాత ఇంతకంటే మంచి టైటిల్ మరొకటి లేదనిపించింది. ఇది యూత్ అందరికీ తెగ నచ్చుతుంది. యూత్ వాళ్ళ పేరెంట్స్‌ని కూడా తీసుకెళ్లి చూపించే సినిమా అవుతుంది. సినిమా క్లైమాక్స్‌లో మీరు ఊహించని అద్భుతమైన కంటెంట్ ఉంటుంది. నటీనటులందరూ అద్భుతంగా చేశారు. ఈ సినిమాకి మ్యూజిక్ బ్యాక్గ్రౌండ్ స్కోర్ ఇవ్వడంలో చాలా ఎంజాయ్ చేశాను. టెక్నీషియన్స్ అందరూ చాలా అద్భుతమైన వర్క్ ఇచ్చారు. తప్పకుండా ఈ సినిమా అందరికీ నచ్చుతుంది. రిషిమాట్లాడుతూ, సినిమా చూశాను. చాలా అద్భుతంగా ఉంది. ఆర్పి పట్నాయక్ బ్యూటిఫుల్ మ్యూజిక్ ఇచ్చారు. ఇది ఒక ఎక్స్పీరియన్స్ ఫిలిం మేకర్ చేసిన సినిమా లాగా ఉంటుంది. పెర్ఫార్మెన్స్ చాలా బాగుంటుంది. విజువల్స్ అద్భుతంగా వచ్చాయి. శ్రీధర్ చాలా మంచి వ్యక్తి. ఆయనకు మంచి జరగాలని కోరు కుంటున్నాను. టీమ్ అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్. ఫ్యామిలీ అంతా కూర్చుని చూసే సినిమా ఇది. డైరెక్టర్ తేజ మాట్లాడుతూ,ఈ సినిమాకి బోల్డంత డబ్బు రావాలని కోరుకుంటున్నాను. ఈ సినిమా నిర్మాత శంకర్ గురించి ఆడాలని కోరుకుంటున్నాను. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. ఆడియన్స్ అందరికీ నచ్చుతుందని కోరుకుంటున్నాను. త్రినాధ్ మంచి రైటరు మంచి పర్ఫార్మర్ ఈ సినిమాలో ఆయన స్క్రీన్ ప్రజెన్స్ అద్భుతంగా ఉంది. తప్పకుండా ఆయన మంచి ఆయన గొప్ప స్థాయికి వెళ్తారని నేను కోరుకుంటున్నాను.

# 'నేను రెడీ' కోసం మిక్కీ జె మేయర్ మ్యూజిక్



**హవీష్,** త్రినాధ రావు నక్కిన, నిఖిల కోనేరు, హార్నిక్స్ ఇండియా

నువ్విలా, జీనియస్, రామ్ లీలా, సెవెన్ వంటి చిత్రాలతో ఆకట్టుకున్న యంగ్ హీరో హవీష్, సినిమా చూపిస్తా మామా, నేను లోకల్, ధమాకా, మజాకా వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలను అందించిన బ్లాక్ బస్టర్ మేకర్ త్రినాధ రావు నక్కినతో కలిసి కంప్లీట్ ఎంటర్‌టైనర్ 'నేను రెడీ' చేస్తున్నారు. హార్నిక్స్ ఇండియా బ్యానర్‌పై నిఖిల కోనేరు నిర్మిస్తున్న ఈ చిత్రంలో కావ్య థాపర్ కథానాయికగా నటిస్తోంది.
మెలోడీ స్పెషలిస్ట్ మిక్కీ జె మేయర్ ఈ చిత్రానికి సంగీతం అందించనున్నారు. మాస్ డైరెక్టర్ త్రినాధ రావు నక్కిన, మెలోడీ కంపోజర్ మిక్కీ జె మేయర్ కలిసి పని చేయడంతో ఈ సినిమాలో మాస్, మెలోడియస్ ట్యూన్‌ల కలయికను ఆశించవచ్చు. ప్రస్తుతం చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ఇప్పటికే విడుదలైన నేను రెడీ అనే టైటిల్ మంచి రెస్పాన్స్ తో ఈ చిత్రంపై భారీ అంచనాలను నెలకొల్పింది.ఈ చిత్రానికి నిజార్ షఫీ సినిమాటోగ్రఫీన, ప్రవీణ్ పూడి ఎడిటింగ్ అందిస్తున్నారు. విక్రాంత్ శ్రీనివాస్ కథ, స్క్రీన్ ప్లే అందించారు.తారాగణం: హవీష్, కావ్య థాపర్, శ్రీలక్ష్మీ, గోపరాజు రమణ, హరితేజ, మహతి,రూపలక్ష్మీ, జయవాణి,మాణిక్ రెడ్డి,బలగం, సత్యనారాయణ, రోహన్‌రాయ్, సాంకేతిక సిబ్బంది:రచన, దర్శకత్వం: త్రినాధరావు నక్కిన,నిర్మాత: నిఖిల కోనేరు,బ్యానర్: హార్నిక్స్ ఇండియా,నిజార్ షఫీ, సంగీతం: మిక్కీజెమేయర్, కథ, మాటలు: విక్రాంత్ శ్రీనివాస్‌ఎడిటర్: ప్రవీణ్ పూడి, యాక్షన్: రామకృష్ణ పిఆర్ఓ: వంశీశేఖర్.

## 'అఖండ 2: తాండవం'

# బ్యాగ్రౌండ్ స్కోర్ కోసం సర్వేపల్లి సిస్టర్స్



**గాడ్ ఆఫ్ ది మాసెస్** నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను పవర్ ఫుల్ కొలాబరేషన్ లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ డివైన్ యాక్షన్ ఎక్స్‌ట్రావగాంజా 'అఖండ 2: తాండవం' ఇది వారి సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ అఖండకు సీక్వెల్. రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఎం తేజస్విని నందమూరి సగర్వంగా చిత్రాన్ని సమర్పిస్తున్నారు.
ఇప్పటికే విడుదలై 'అఖండ 2: తాండవం'ప్రమోషనల్ కంటెంట్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. లేటెస్ట్‌గా వచ్చిన బ్లాస్టింగ్ రోర్ గ్లింప్స్ పాన్ ఇండియా వైడ్ గా సెన్సేషన్ క్రియేట్ చేసింది.ఈ సినిమా బ్యాగ్రౌండ్ స్కోర్ ని నెక్స్ట్ లెవల్‌లో సెన్సేషనల్ కంపోజర్ తమన్. సంస్కృత శ్లోకాలను అద్భుతంగా పఠించే నైపుణ్యం వున్న పండిట్ శ్రవణ్ మిశ్రా, పండిట్ అతుల్ మిశ్రా సోదరులతో ఇప్పటికే గూస్‌బంప్స్ స్కోర్‌ని రికార్డ్ చేశారు.
ఇప్పుడు సర్వేపల్లి సిస్టర్స్‌ని పరిచయం చేస్తున్నారు. సర్వేపల్లి సిస్టర్స్ 'అఖండ 2: తాండవం' కోసం తమ డివైన్ వోకల్స్ అందించారు. థమన్ అందిస్తున్న బ్యాక్‌గ్రౌండ్‌పవర్ ఫుల్ స్కోర్‌లో సర్వేపల్లి సిస్టర్స్ ఎనర్జిటిక్ వోకల్స్‌తో నెక్స్ట్ లెవల్ స్కోర్ లోడ్ అవుతోంది. ఈ చిత్రంలో సంయుక్త ముఖ్యపాత్రలో నటిస్తున్నారు. ఆది పినిశెట్టి ఓ పవర్ ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. హర్షాలి మల్హోత్రా కీలక పాత్రలో కనిపించనున్నారు.
ఈ చిత్రానికి సి.రాంప్రసాద్, 'సంతోష్' సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, తమ్మిరాజు ఎడిటర్. ఎఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్.'అఖండ2: తాండవం' డిసెంబర్ 5,2025న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.నటీనటులు: గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, సంయుక్త, ఆది పినిశెట్టి, హర్షాలి మల్హోత్రా.సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: బోయపాటి శ్రీను,నిర్మాతలు: రామ్ ఆచంట, గోపి ఆచంట,బ్యానర్: 14 రీల్స్ ప్లస్,సమర్పణ: ఎం తేజస్విని నందమూరి, సంగీతం: థమన్ ఎస్,డిఓపి: ది రాంప్రసాద్, సంతోష్.. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కోటి పరుచూరి,ఆర్ట్: ఏఎస్ ప్రకాష్,ఎడిటర్: తమ్మిరాజు, ఫైట్స్: రామ్‌లక్ష్మణ్ పిఆర్ఓ: వంశీశేఖర్,మార్కెటింగ్: ఫస్ట్ షో.

## 'ఏంటో అంతా సరికొత్తగా'

# ఫస్ట్ లుక్ విడుదల



**ప్రేమకథా** చిత్రాల శ్రేణిలో ఏంటో అంతా సరికొత్తగా సినిమా ఫస్ట్ లుక్‌ను డేరింగ్ అండ్ డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ లాంఛనంగా విడుదల చేశారు. యువతను,కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఈ చిత్రాన్ని రాము ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాము.ఎం నిర్మించారు.
రాజ్ బోను దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో శ్రీరామ్ నిమ్మల, హర్షిత ప్రధాన జంటగా నటించారు.
ఈ చిత్రం గ్రామీణ వాతావరణంలో అల్లిన అందమైన ప్రేమ కథాంశంతో తెరకెక్కింది. టైటిల్‌కు అనుగుణంగానే, ఈ సినిమా నేపథ్యం విభిన్నంగా ఉంటుందనిచిత్రబృందంవెల్లడించింది.
ముఖ్యంగా, ఇందులో కథానాయకుడు, అతని స్నేహితులు టోల్ గేట్ వద్ద పనిచేసే పాత్రల్లో కనిపిస్తారు. పల్లెటూరి ప్రశాంతత, టోల్ గేట్ వద్ద చోటుచేసుకునే సంఘటనలను కలగలిపి ఈ ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనర్‌ను తీర్చిదిద్దారు.
చూడగానే ఆకట్టుకునేలా ఉన్న ఫస్ట్ లుక్ పోస్టర్ చాలా కూల్‌గా, ఆహ్లాదకరంగా కనిపిస్తోంది. అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించే విధంగా రూపొందిన 'ఏంటో అంతా సరికొత్తగా'చిత్రం త్వరలోనే మిగిలిన నిర్మాణానంతర కార్యక్రమాలను పూర్తి చేసుకుని, తమ విడుదల తేదీని ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు.

# 'ది గర్ల్ ఫ్రెండ్' నుంచి 'కురిసే వాన..' లిరికల్ సాంగ్



నేషనల్ క్రష్ రశ్మిక మందన్న నవంబర్ 7న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తున్న మూవీ ది గర్ల్ ఫ్రెండ్ నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా 'ది గర్ల్ ఫ్రెండ్'. ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇంటెన్స్, ఎమోషనల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. సరికొత్త ప్రేమ కథగా తెరకెక్కుతున్న ఈ సినిమా నవంబర్ 7న హిందీతో పాటు తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది.
ఈ రోజు ఈ సినిమా నుంచి 'కురిసే వాన..' లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు మేకర్స్. ఈ పాటకు రాకేందు మౌళి సాహిత్యాన్ని అందించగా కపిల్ కపిలన్ పాడారు. హేషమ్ అబ్దుల్ వాహబ్ ఛాట్ బస్టర్ ట్యూన్ కంపోజ్ చేశారు. 'కురిసే వాన..' పాట ఎలా ఉందో చూస్తే కురిసే వాన తడిపేయాలన్న భూమే ఏదో, సరదా పడుతూ పురి విప్పేస్తున్న నెమలే ఏదో, ఓ నీలి మేఘం, పెంచింది వేగం, ఆ జాబిలమ్మ చెంత చేరి వంతపాడి, కమ్మితే మైకం, 'లాయి లాయి లాయిలే..' అంటూ వినగానే ఆకట్టుకునేలా సాగుతుందీ పాట. మెమొరబుల్ లవ్ సాంగ్‌గా 'కురిసే వాన..' లవర్స్ తో పాటు మ్యూజిక్ లవర్స్‌కు గుర్తుండిపోనుంది.
నటీనటులు: రశ్మిక మందన్న, దీక్షిత్ శెట్టి, రావు రమేష్, రాహుల్ రవీంద్రన్, తదితరులు. టెక్నికల్ టీమ్: సినిమాటోగ్రఫీ : కృష్ణన్ వసంత్, సంగీతం: హేషమ్ అబ్దుల్ వాహబ్,కాస్ట్యూమ్స్, శ్రావ్యవర్మ ప్రొడక్షన్ డిజైన్ ఎస్ రామకృష్ణ, మోనిక నిగోత్రి పీఆర్ఓ జి.ఎస్.కే మీడియా,వంశీ కాక మార్కెటింగ్: ఫస్ట్ షో,సమర్పణ: అల్లు అరవింద్, బ్యానర్స్: గీతాఆర్ట్స్,ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్,నిర్మాతలు : ధీరజ్ మొగిలినేని విద్య కొప్పినీడి,రచన, దర్శకత్వం : రాహుల్ రవీంద్రన్.



# గ్లామర్‌తో కట్టి పడేస్తున్న రకుల్..

**రకుల్ ప్రీత్ సింగ్** తాజా ఇన్‌స్టాగ్రామ్ ఫోటోలతో అభిమానులను ఆకర్షించింది.. కుర్రకారు మతి పోగొట్టే స్టన్నింగ్ ఫోజులతో ఉన్న తాజా ఫోటోలు నెట్టింట షేర్ చేసింది. అజయ్ దేవగన్ తో కలిసి రకుల్ ప్రీత్ సింగ్ దేదే ప్యార్ దే 2 మూవీ కోసం రెడీ అవుతోంది..ఈ మధ్యనే ఈ మూవీ "జూమ్ షరాబీ..అనే పాటను మూవీ మేకర్స్ విడుదల చేశారు. ప్రస్తుతం ఈ పాట సోషల్ మీడియాలో ట్రెండింగ్ లో ఉంది.అయితే తాజాగా ఈ పాటను మరోసారి గుర్తు చేస్తూ రకుల్ ప్రీత్ సింగ్ తన సోషల్ మీడియా ఖాతాలో కొన్ని అద్భుతమైన ఫోటోలను పంచుకుంది. ఈ ఫోటోలలో తన స్టైలిష్ లుక్ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఈ హాట్ ఫోటోలతో పాటు రకుల్ ప్రీత్ సింగ్ . ఆయేషా పూఛ్ రహి హై జూమ్ షరాబీ కైసా లగా?. అనే క్యాప్షన్ కూడా ఇచ్చింది. ప్రస్తుతం రకుల్ ప్రీత్ సింగ్ షేర్ చేసిన ఫోటోలతో పాటు ఆమె పెట్టిన యాష్ ట్యాగ్ కూడా నెట్టింట్లో ట్రెండింగ్ లో ఉంది.రకుల్ ప్రీత్ సింగ్ ఈ పోస్ట్ పెట్టిన కొద్ది క్షణాలకే చాలా మంది ఆమె అభిమానులు హార్ట్ ఎమోజీలను షేర్ చేస్తున్నారు. ఓ నెటిజన్ ఏకంగా రకుల్ ప్రీత్ సింగ్ ఫోటోలకు నా హృదయ రాణి అని కామెంట్ పెట్టారు. ఆ ఫోటోల్లో రకుల్ ప్రీత్ సింగ్ ఉదయాన్నే బెడ్ మీద నుంచి లేచి ఎలా అయితే ఒళ్ళు విరుస్తారో అలాంటి హాట్ ఫోజులు పెట్టింది. ప్రస్తుతం రకుల్ ప్రీత్ సింగ్ ఫొటోస్ నెట్టింట వైరల్ గా మారడంతో పాటు ఆమె పెట్టిన పోస్ట్ కు సంబంధించిన పాట కూడా ఇంటర్నెట్ లో ట్రెండింగ్ లో ఉంది..
ఇక రకుల్ ప్రీత్ సింగ్ సినీ పర్సనల్ కెరీర్ విషయాలకు వస్తే.. ఈ ముద్దుగుమ్మ తెలుగులో కెరటం అనే మూవీ తో వచ్చినప్పటికీ ఈ సినిమా అంత పేరు తెచ్చిపెట్టలేదు. కానీ ఆ తర్వాత సందీప్ కిషన్‌తో చేసిన వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ మూవీ హిట్ కొట్టడంతో రకుల్ కి టాలీవుడ్ లో మంచి ఆఫర్స్ వచ్చాయి.అలా ఎన్టీఆర్, రామ్ చరణ్, అల్లు అర్జున్, నాగార్జున, నాగ చైతన్య, మహేష్ బాబు వంటి స్టార్ హీరోలతో నటించింది. ఈ హీరోయిన్ దక్షిణాదిలో చివరిగా గత ఏడాది భారతీయుడు 2 తో పాటు తమిళంలో అయలాన్ అనే మూవీలో కనిపించింది. ఈ సినిమానే కాకుండా రకుల్ ప్రీత్ సింగ్ చేతిలో మరో రెండు, మూడు హిందీ సినిమాలు కూడా ఉన్నాయి.అలా పతీ పత్ని ఔర్ ఓహ్ దో మూవీ తో పాటు ఇండియన్ 2 మూవీ సీక్వెల్ ఇండియన్ 3లో కూడా రకుల్ ప్రీత్ సింగ్ కీ రోల్ పోషిస్తున్నట్టు తెలుస్తోంది. అలాగే బాలీవుడ్ లో వస్తున్న రామాయణ మూవీలో సూర్పనఖ పాత్రలో కూడా రకుల్ నటిస్తోంది.

# 'కాంత' నుంచి రాప్ ఆంథమ్ రేంజ్ ఆఫ్ కాంత రిలీజ్



**వెర్సటైల్ స్టార్** దుల్కర్ సల్మాన్ బైలింగ్వల్ పీరియాడికల్ డ్రామా 'కాంత' నవంబర్ 14న రిలీజ్ కానుంది. 1950మద్రాస్, సినిమా గోల్డెన్ ఏజ్ బ్యాక్ డ్రాప్ రూపొందుతున్న ఈ చిత్రానికి సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. కాంత అద్భుతమైన ప్రేమకథతో పాటు మూవీ వరల్డ్ కి ట్రిబ్యూట్. భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తుండగా.. సముద్రఖని కీలక పాత్రలో నటిస్తున్నారు. చిత్రాన్ని దుల్కర్ సల్మాన్ వేఫేరర్ ఫిల్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్, రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్ తో కలిసి సంయుక్తగా నిర్మిస్తున్నారు.టీజర్, సాంగ్స్‌తో ఇంపాక్ట్ క్రియేట్ చేసిన తర్వాత, మేకర్స్ ఇప్పుడు రాప్ ఆంథమ్ ..రేజ్ ఆఫ్ కాంత" రిలీజ్ చేశారు.ఝాను చాంతర్ స్వరపరిచిన ఈసాంగ్ అదిరిపోయింది. వింటేజ్ ఎలిమెంట్స్‌ను ఆధునిక రాప్ బీట్స్, పవర్‌ఫుల్ గిటార్ సౌండ్స్‌తో మేళవిస్తూ రూపొందించిన ఈ ట్రాక్ 'కాంత' సినిమా నుండి ఎలాంటి ఎనర్జీ, ఇంటెన్సిటీని ఆశించవచ్చో చెప్పేస్తోంది.ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ డానీ సాంచెజ్ లోపెజ్, ఆర్ట్ డైరెక్షన్‌ను థా. రామలింగం. అదనపు స్క్రీన్‌ప్లేను తమిళ్ ప్రభ ఇచ్చారు. లెవెలిన్ ఆంథోనీ గోన్సాల్వేస్ ఎడిటర్.తారాగణం: దుల్కర్ సల్మాన్, సముద్రఖని, భాగ్యశ్రీ బోర్సే. సాంకేతిక సిబ్బంది:దర్శకత్వం: సెల్వమణి సెల్వరాజ్: బ్యానర్లు: స్పిరిట్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్, వేఫేరర్ ఫిల్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్,నిర్మాతలు: రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, ప్రశాంత్ పొట్లూరి, జోమ్‌వర్గీస్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ సాయికృష్ణ గద్వాల్, సుజయ్ జేమ్స్‌లైన్ ప్రొడ్యూసర్ శ్రవణ్ పాలపర్తి,డాని శాంచెజ్ లోపెజ్ఆర్ట్ డైరెక్టర్ : తా.రామలింగం,అదనపు స్క్రీన్ ప్లే తమిళ్ ప్రభ,సంగీతం : ఝను చంతర్,ఎడిటర్ లెవెల్లిన్ ఆంథోనీ గోన్సాల్వేస్ కాస్ట్యూమ్ డిజైనింగ్: పూజిత తాడికొండ, అర్చనరావు, హర్మాన్ కౌర్,పిఆర్ఓ: వంశీశేఖర్ .,

## యూవి క్రియేషన్స్

# 'బైకర్' ఫస్ట్ గ్లింప్స్



**చార్మింగ్** స్టార్ శర్వా తన అప్ కమింగ్ మూవీ 'బైకర్' లో మోటార్‌సైకిల్ రేసర్‌గా ప్రేక్షకులను థ్రిల్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వంలో యువిక్రియేషన్స్ ఈసినిమాని నిర్మించింది. ఈ చిత్రం పూర్తయ్యే దశకు చేరుకుంది. ఫస్ట్‌లుక్, టైటిల్‌తో ఇప్పటికే మంచి బజ్ క్రియేట్ చేసింది.ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్‌ల్యాప్‌గ్లింప్స్ రేపటి నుంచే థియేటర్లలో ప్రత్యేకంగా ప్రదర్శించ బడనుంది. ఇదే రోజు విడుదల అవుతున్న బాహుబలి:దిఎపిక్,మాస్ జాతర సినిమాలకు అటాచ్‌గా ఈ గ్లింప్స్ చూపించబోతున్నారు.ప్రేక్షకులకుఇది డిజిటల్ విడుదలకు ముందే ఒక థియేట్రికల్ ట్రీట్‌గా నిలుస్తుంది.
గ్లింప్స్ డిజిటల్‌గా నవంబర్ 1న సాయంత్రం 4:05 గంటలకు విడుదల కానుంది.ఈ సందర్భంగా రిలీజ్ చేసిన పోస్టర్‌లో రెడ్ అండ్ వైట్ కలర్ కాంబినేషన్ దుస్తుల్లో శర్వా కనిపించడం స్టైలిష్‌గా, కాన్ఫిడెంట్‌గా ఉంది. అతని పొడవాటి కర్లీ హెయిర్, సన్‌గ్లాసెస్ రెబెల్లియస్ టచ్ ఇచ్చాయి. ఇటీవల వైరల్ అయిన షర్ట్‌లెస్ ఫోటోలతో శర్వా చేసిన అద్భుతమైన ఫిజికల్ ట్రాన్స్‌ఫార్మేషన్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది.1990, 2000 బ్యాక్ డ్రాప్ లో సాగే 'బైకర్' రేసింగ్ యాక్షన్‌తో పాటు ఎమోషనల్, మల్టీ జనరేషనల్ ఫ్యామిలీ డ్రామా. స్పీడ్, అంబిషన్, హార్ట్‌ఫెల్ట్ రిలేషన్‌షిప్స్‌తో మూడు జనరేషన్స్ ఒకే రేసింగ్ కలతో,కుటుంబబంధాలతోసాగే అద్భుతమైన కథ.ఈచిత్రంలో మాళవికనాయర్‌హీరోయిన్‌గా నటిస్తుండగా,బ్రహ్మాజీ,అతుల్‌కులకర్ణి కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాకి సినిమాటోగ్రఫీ జె. యువరాజ్, మ్యూజిక్ జిబ్రాన్, అనిల్‌కుమార్ పిఎడిటర్. రాజీవన్ ప్రొడక్షన్ డిజైనర్. ఎ పన్నీర్ సెల్వం ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు, ఎన్ సందీప్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్.నటీనటులు: చార్మింగ్ స్టార్‌శర్వా, మాళవికనాయర్, బ్రహ్మాజీ, అతుల్ కులకర్ణి.

# వేదాలు నేర్చుకుంటున్న స్పెయిన్ మహిళ



పుట్టి పెరిగింది విదేశాల్లో. అమ్మతో కలిసి సరదాగా వేసవి సెలవుల్లో విహార యాత్రకు ఇండియా వచ్చారు. ఇక్కడి సంస్కృతీ సంప్రదాయాలు ఆకర్షించడంతో పురాణాలు చదివారు, వేదాలు నేర్చుకున్నారు. అంతేనా, వాటిలోని అంతర్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పాలనుకున్నారు. తనే మరియ లూయిసా.

మరియా లూయిసా స్పెయిన్‌లోని బార్సిలోనాలో పుట్టి పెరిగారు. 16 ఏళ్ల క్రితం కాశీకి వచ్చిన ఈమెను భారతీయ గ్రంథాలు ఎంతో ఆకర్షించాయి అప్పటి నుంచి వారణాసిలోనే ఉండిపోయారామె. మన పురాణాల్లోని ఆధ్యాత్మిక అంశాలను తెలుసుకోవడం మొదలు పెట్టారు. ఇన్ని రోజుల ఈ ప్రయాణంలో కాశీలో తను తిరగని దేవాలయం, ఘాట్లు లేవు. ఈ పర్యటన తనను ఎంతగా ప్రభావితం చేసిందంటే... వేదాల్ని నేర్చుకునేంతలా. ఇందుకు ఆచార్యశాస్త్రి కోర్సును పూర్తిచేశారు. సంస్కృతాన్ని అలవోకగా మాట్లాడగలరు మరియ. తను నేర్చుకున్న అంశాలు నలుగురికీ తెలియాలనుకున్నారీమె. భారతీయ ఇతిహాసాల్లోని ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటిచెప్పాలనుకున్నారు. హిందూ పురాణాలను అనువదిస్తున్నారు మరియ. నాకు చిన్నప్పటి నుంచి కొత్త పదాలకు అర్థాలు తెలుసుకోవడం ఇష్టం. సాహిత్యంలో అంతర్యం తెలుకోవడం మరీ ఇష్టం. రిషికేశ్, కాశీ క్షేత్రాలను సందర్శించినప్పుడు ఆధ్యాత్మిక గ్రంథాల్లోని ప్రతి అంశానికి అర్థం తెలుసుకోగలిగాను. అప్పుడే సంపూర్ణానంద్ సంస్కృత విశ్వవిద్యాలయంలో చేరారు. ప్రొఫెసర్ కమలకాంత్ త్రిపాఠి మార్గనిర్దేశంతో వేద విద్యను పూర్తిచేశాను. ప్రస్తుతం నాగరిక సమాజంలో అందరిలో ఆచార సంప్రదాయాలు కొరవడుతున్నాయి. ఇప్పటి తరం వారికి వేదాలగురించి తెలిసినప్పటికీ వాటిలోని గొప్పతనాన్ని గుర్తించలేకపోతున్నారు. అందుకే హిందూ పురాణాలను ఆంగ్లంలో రాస్తున్నా. వీటిలోని గొప్ప అంశాలను ప్రపంచానికి పరిచయం చేయాలనేది నా కల అంటున్నారు మరియ.

**స్పానిష్ నేర్పిస్తూ...** మరియ రోజుని సూర్యనమస్కారంతో మొదలుపెడతారు. తెల్లవారుజామున 4 గంటలకు శివాలయాన్ని దర్శించుకుని మిగతా పనుల్ని ప్రారంభిస్తారు. అంతేకాదు, ఆసక్తి ఉన్న పిల్లలకు స్పానిష్ భాషను నేర్పిస్తున్నారు. అలా నేర్పించగా వచ్చే డబ్బుతోనే జీవనం కొనసాగిస్తున్నారు మరియా లూయిసా. □

**చెలి చిట్కా**

✦ ఖరీదయిన పట్టుచీరెలను డ్రైక్లీనింగ్ చేయించాలి. ✦ చీరమీద నూనెమరకలు ఇతర మరకలు అంటకుండా జాగ్రత్తపడాలి. ✦ కుర్చీలో కూర్చొనేటప్పుడు లేచేటప్పుడు కుర్చీలకు మేకులున్నాయో చూసుకోవాలి. ఈ మేకులకు చీర పట్టుకోకుండా జాగ్రత్త పడాలి.. ✦ పట్టుచీరనలు ఇస్త్రి చేసేటప్పుడు వాటిమీద మరొకకాటన్ బట్టను వేసిచేయాలి. పట్టుచీరలను భద్రపరచిన అరలో కలరా ఉండలను వేయాలి. □

# టెక్నాలజీలో తనదైన మార్కు చూపుతూ..



**ఐఐటీల్లాంటి ప్రఖ్యాత సంస్థల్లో చదువుకోలేదు. అలాగని తన టెక్ కెరియర్‌కు పరిమితులు పెట్టుకోలేదామె! ఈ-గవర్నెన్స్ నుంచి ఈ-కామర్స్ వరకూ అన్నింటా తనదైన మార్కు చూపించారు అన్నపూర్ణ కూచిభొట్ల, బజాజ్ ఎలక్ట్రానిక్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ఆమె. ఆ స్ఫూర్తిదాయక ప్రయాణం తెలుసుకుందాం...**

పదో తరగతి ఫలితాలు(1983) వచ్చాయి... బాలికల్లో రాష్ట్రంలో ఏడో స్థానంలో నిలిచి మెడిసిన్ చేద్దామనుకున్నా. అమ్మ మాత్రం... ఎంపీసీలో చేరితే ఇంజినీర్, లెక్చరర్ ఏదైనా కావొచ్చింది. అలా తెనాలి తాలూకా స్కూల్ నుంచి అక్కడే కాలేజీలోకి అడుగు పెట్టా. ఎంసెట్ ర్యాంకు లక్ష్యంగా చదివేదాన్ని. కానీ, అన్నీ అనుకున్నట్టు జరగవుగా!

**ఇంట్లోనే గ్రంథాలయం....** పుట్టి పెరిగింది తెనాలిలోనే. నాన్న లక్ష్మీపతిశాస్త్రి ఆర్టీసీ ఉద్యోగి, అమ్మ భానుమతి. నాకు ముగ్గురు తమ్ముళ్లు. ఇంట్లో చిన్న గ్రంథాలయం ఉండేది. నాన్నది కమ్యూనిస్టు భావజాలం, నన్ను ఆ సమావేశాలకు తీసుకువెళ్లేవారు స్పుత్నిక్ మ్యాగజైన్ చదువుతూ సైన్స్ సంగతులూ తెలుసుకునేదాన్ని, హిందీ, సంస్కృతం నేర్చుకున్నా. లాల్‌హదూర్ శాస్త్రి గారబ్బాయి. సునీల్‌శాస్త్రి హిందీ ప్రసంగాన్ని అనువదించే అవకాశం వచ్చింది. 'విజయలక్ష్మీ పండిట్ అంతదానివి కావాలి' అనేవారు నాన్న. సరిగ్గా ఇంటర్ చేసే సమయానికి అమ్మ చనిపోయింది. ఎంసెట్ రాయలేకపోయా. తర్వాత తెనాలిలోనే వీఎస్ఆర్ అండ్ ఎన్వీఆర్ కాలేజీలో బీఎస్సీలో చేరాను. ఒకరోజు గుంటూరు నుంచి చుట్టాలబ్బాయి వచ్చి అన్నపూర్ణని పెళ్లిచేసుకుంటా. చదువు, ఉద్యోగం ఆమె ఇష్టమే'నని నాన్నతో చెప్పారు. ఆ సంబంధమే ఖాయమైంది.

**ఆయన సూచనతో ఎంసిఏ..** ఆనంద్ సలహాతో పద్మావతి యూనివర్సిటీలో ఎంసిఏలో చేరాను. అది చదువుతుండగానే మా పెళ్లైంది. 'ఎంత పెద్ద ఉద్యోగమైనా చేసాడు కానీ, హైదరాబాద్ దాటి వెళ్లనని మాటివ్వు' అని అడిగారు మా అత్తగారు. పిల్లలు తన చుట్టూ ఉండాలనేది ఆమె కోరిక. హైదరాబాద్ వచ్చి లెక్చరర్‌గా చేరాను. నిత్యం కొత్త టెక్నాలజీని నేర్చుకుంటూ పిల్లలకు నేర్పేదాన్ని. అక్కడ రెండుళ్లు సాఫీగా సాగిపోయాయి. కానీ సవాళ్లు లేకపోతే నాకు ఇబ్బంది. అందుకే ఉద్యోగం మారాలనుకున్నా. 1998లో ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ (ఏపీటీఎస్)లో చేరాను. కోడింగ్, డేటాబేస్ డిజైన్, ఐటీ విభాగ పాలసీ డాక్యుమెంట్ తయారీల్లో భాగమయ్యా. నేర్చుకున్నవాటి అందరికీ నేర్పిస్తానని ఎన్నో శిక్షణ శిబిరాలకు పంపారు. కొత్తదనం కోసం 2005లో సత్యం । కంప్యూటర్స్‌లో చేరాను. అక్కడ సాఫ్ట్‌వేర్ క్వాలిటీ, డిగ్రీ క్వాలిటీ విభాగానికి హెడ్‌గా పని 'సిక్స్ సిగ్మా' మేనేజ్‌మెంట్ విధానంలో సర్టిఫికేషన్ చేశా. తక్కువ వ్యయంతో ఉత్పాద కతను పెంచడం దీన్లో ప్రధానం. ఇవే విద్యను ఇప్పుడూ అనుసరిస్తుంటా.

**అలా సిటిఓగా ....** ఏపీటీఎస్‌లో మా బాస్ డాక్టర్ ప్రశాంత్ మహాపాత్ర(ఐఏఎస్) ఒరోజు పిలిచి... 'ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్ కోట్ సీటీ ఓ కోసం చూస్తోంది. వెళ్తారా' అని అడిగారు. డా.గుళ్లపల్లి నాగేశ్వరరావుగారి బృందంతో మాట్లాడాక అవసరాలు, అంకితభావం అర్థమయ్యాయి. ఇప్పటికే 'సర్టిఫైడ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ ఆడిటర్ (సీఐఎస్ఏ)'గా శిక్షణ తీసుకున్నా. కొత్త దానికి ఓగా సవాలు స్వీకరించా. 2009లో చేరినప్పుడు సంస్థకు 60 కేంద్రాలుండగా, నేను బయటకు వచ్చేసరికి 600 అయ్యాయి. వాట రికార్డు పేపర్లు మార్చా. ఆడిట్, సెక్యూరిటీ, క్వాలిటీ... అన్నింటా సేవలు అందించండి. 2020లో బజాజ్ ఎలక్ట్రానిక్స్‌కు సీటీవోగా బాధ్యతలు తీసుకున్నా. డిజిటల్, ఈ-కామర్ విభాగంలో సంస్థ ప్రగతికి ప్రణాళికలు వేస్తున్నా. 'అమ్మ ముఖ్యమైన పని చేస్తుంది. మనం సహాయం చేయాలి' పదేళ్లప్పుడు మా చిన్నబ్బాయి అనేవాడు. కుటుంబ సభ్యుల ప్రోత్సాహం, సహకారంతో ఇది సాధ్యమైంది.

**మెరుగయ్యేది అప్పుడే .....** నాస్కామ్, ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ ఆడిట్ కంట్రోల్ అసోసియేషన్, సీఐఓ (చీఫ్ టెక్నాలజీ, ఇన్నో ఇన్ఫర్మేషన్ ఆఫీసర్స్) వంటి సంఘాల్లో చురుగ్గా ఉంటాను. కొత్త విషయాలు తెలుసుకుంటా ఎల్వీ ప్రసాద్, బజాజ్ ఎలక్ట్రానిక్స్ 'పోష్' కమిటీలకి చైర్పర్సన్‌గా ఉన్నారు. మహిళలకు సమస్యలు ఒకేసారి 23 వస్తాయి. మనం ఎక్కడ ప్రత్యక్షంగా ఉండాలో ఆలోచించి అడుగులు వేయాలి. ఇంట్లో, ఆఫీసులో బాధ్యత తీసుకున్నప్పుడే అత్యుత్తమ నైపుణ్యాలు బయటకు వస్తాయి. □

# ఆకర్షణీయమైన లుంగీ ఫ్యాషన్



ఆ మధ్య ఎవరో ఒకమ్మాయి లండన్ వీధుల్లో లుంగీ చుట్టుకుని తిరిగింది. ఆ వీడియో అప్పట్లో వైరల్ అయ్యింది కూడా. ఇక స్టేజి మీద 'లుంగి డ్యాన్స్' వేసినప్పుడు కట్టిన అమ్మాయిలూ చాలామందే! అన్నీ సరదాకి. ఫ్యాషన్‌గా ఎప్పుడైనా ప్రయత్నించారా? అమ్మాయిలు... లుంగీనా! అది అబ్బాయిలది కదా అని ఆశ్చర్యమేస్తోందా? కానీ మార్కెట్లో బోలెడు డిజైన్లు సందడి చేస్తున్నాయి. రాత్రుళ్లు అనుకూలంగా ఉంటాయని వేసుకోవడము కాదు... వేడుకల కోసమూ ప్రత్యేకంగా డిజైన్ చేసినవి ఎక్కువే ఈ ఫ్యాషన్ కొత్తగా మనకోసం పుట్టుక రాలేదు. పూర్వం... కొన్ని శతాబ్దాల క్రితం మహిళలూ లుంగీలను ధరించినవారే. ఈశాన్య రాష్ట్రాల్లోనే కాదు, ఆసియా, ఆఫ్రికా, మధ్య ప్రాచ్య దేశాల్లో మహిళల ఫ్యాషన్‌లో ఇప్పటికీ భాగమే. సరంగ్, ముందు, థామి... ఇలా బోలెడు పేర్లతో పిలుస్తారు. అసలు ఈ సంస్కృతి మొదలైందీ మన దేశంలోనే అని చెబుతారు. ఇప్పుడు పర్యావరణహితం, సస్టెయినబిలిటీ, ఎథికల్ ఫ్యాషన్ అంటూ మరోసారి తెరమీదకి వచ్చాయంతే! లుంగీ అంటున్నారు కదా అని అబ్బాయిల్లా చుట్టుకోవాలేమో అన్న కంకరొద్దు. చూడ్డానికే అలా కనిపిస్తుంది కానీ... చాలావరకూ స్కర్టే ఉంటాయి. క్రాప్, త్రీ ఫోర్త్, షార్ట్ టాప్లు అంతెందుకు కొట్టో కూడా వేసుకునేలా భిన్నరకాలెన్నో దొరుకుతున్నాయి! ఏ వాతావరణంలో అయినా సౌకర్యాలను అందించడం ఈ లుంగీ స్టైల్ ప్రత్యేకత. అందుకే నా సులువుగా మన మనసు దోచేస్తున్నాయి. ఆసక్తి కలిగిందా... అయితే వీటినోసారి చూసేయండి. నచ్చిన స్టైల్ని ప్రయత్నించు.



**ఫ్యాషన్ ఫ్యాషన్**





# ఫేస్‌ప్యాక్ ఎందుకిక?

చూడచక్కని రంగే కాదు... అమోఘమైన పోషకాలూ కమలాల సొంతం. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటే ఇవి వ్యాధి నిరోధక శక్తిని పెంచడంలో ముందుంటాయి.. గాయాలు త్వరగా మానేట్టు చేయడంతోపాటు చర్మానికి సాగే గుణాన్ని అందించి ముడతలు రాకుండా చేస్తుంది. యాభై తర్వాతా యవ్వనంతో మెరిసిపోవడానికి సహకరిస్తాయి.




**పాపాయికోసం:** గర్భిణులకు తొలినాళ్లలో ఫొలెట్ కీలకమైన పోషకం. ఇది గర్భస్థ శిశువు మానసిక ఎదుగుదలకు సహకరిస్తుంది. కమలాలని సరైన మోతాదులో తినడం వల్ల తల్లీబిడ్డలకు ఫొలెట్‌తోపాటు, కావాల్సినంత బి విటమిన్ కూడా అందుతుంది. గుండెజబ్బు ఎంత ప్రమాదకారో తెలుసు కదా! కమలాల్లోని హెస్పిరిడిన్ అనే ఫ్లవనాయిడ్ గుండెజబ్బుల నుంచి రక్షణగా ఉంటుంది. వారంలో నాలుగుసార్లయినా ఆరెంజ్ జ్యూస్ రూపంలో కానీ నేరుగా తీసుకోవడంవల్ల రక్తం గడ్డకట్టకుండా ఉండి రక్తపోటుపై ఒత్తిడి ఉండదు.

**ఈ కాలంలో నిరోధక శక్తి తగ్గి...** జలుబు, దగ్గు స్థిర దాడిచేస్తాయి. కమలాలు వాటిని రక్షిస్తాయి. చెవి ఇన్ఫెక్షన్ల నుంచీ ఉపశమనం కలిగిస్తాయి.

**నొప్పులు దూరం:** కమలాలు క్యాల్షియాకి పెట్టింది పేరు. కండరాలను ఆరోగ్యంగా ఉంచి... ఎముకలు గుల్ల బారిపోకుండా చూస్తాయి. □

**ఆరోగ్య భాగ్యం**

# అవిసె ఆకు ప్రయోజనం -2



**డాక్టర్ కె.ఉమాదేవి**
**తిరుపతి**

**స్థూలకాయం :** అధిక బరువుతో బాధపడేవారికి శరీరంలో పేరుకుపోయిన క్రొవ్వు కిరిగి చాలా సులభంగా బరువు తగ్గుతారు. పొట్ట, నడుం దగ్గరున్న క్రొవ్వు తగ్గి సన్నగా అవుతారు.

**శ్వాసకోశ సమస్యలు :** జలుబు, దగ్గు, క్షయ, న్యూమోనియా వంటి శ్వాసకోశ సమస్యలున్నప్పుడు, వేడిచేసి కళ్ళు ఎరుపెక్కి బాధపడుతున్న, గవద బిళ్ళలవాపు, నాలుకపై పుండ్లు, నోటిపుండ్లు గొంతునొప్పి, సైనసైటిస్, గవదబిళ్ళలవాపు, స్కార్లెట్‌ఫీవర్‌లకిది మంచి మందు. **కేన్సర్:** అవిసెలోని ఆంటికార్సినోజిక్ గుణం వల్ల (ఫ్లేవనాయిడ్స్, ఫైటోన్యూట్రియెంట్స్, ఆంటి ఆక్సిడెంట్స్) ట్యూమర్ కణాల ఉత్పత్తిని తగ్గించి కోలన్, లంగ్, పెద్దప్రేగు, ప్రోస్టేట్ కేన్సర్స్‌ని తగ్గిస్తుంది. **గుండె:** ఒమెగా 3 ఫ్యాటీ ఆసిడ్స్ వల్ల చెడుకొలెస్ట్రాల్‌ని తగ్గించి గుండె సమస్యలు రాకుండా చేస్తాయి. ఇది అధిక రక్తపోటుని తగ్గిస్తుంది. స్త్రీలు ఇది ఈస్ట్రోజెన్, హార్మోన్‌ని స్టిములేట్ చేయడం వల్ల పీరియడ్స్‌ని ప్రేరేపించగలవు. అధిక రక్తస్రావం తెల్లమైల, గనేరియా వంటి సెగరోగాల్ని తగ్గించగలవు దీన్ని గర్భిణీలు వాడరాదు వాడితే అకాల ప్రసవం అవుతుంది. దీన్ని బాలింతలు వాడడం వల్ల పాలు పడతాయి. మెనోపాజ్ వారికిది మంచిది. ఇది హార్మోన్ల ఇంబాలెన్స్‌ని సమతుల్యం చేస్తాయి. **మెదడు :** తలనొప్పి, మైగ్రేన్ కంటి దృష్టిలోపాల్ని, సైనస్ ఇన్ఫెక్షన్స్, తలతిరగడం, సరిగా నిలబడలేకపోవడం, జ్ఞాపకశక్తికి, ఏకాగ్రతకి, మెదడు చురుకుదనానికి, అపస్మారకంకిది మంచి ఆహారం. **చర్మం :** దురదలు దద్దుర్లు, గాయాల నివారణకి, సెగ్గడ్డలు, దెబ్బలు తగిలినప్పుడు కలిగే అవయవాల వాపులకి, గాయాల్ని త్వరగా నయం చేయడానికి, రేడియేషన్ ప్రభావానికి గురికాకుండా చర్మానికి రక్షణగా పనిచేస్తుంది. **జాగ్రత్తలు :..** అవిసాకుని సంవత్సరానికికొకసారైనా తినాలి. దీన్ని తరుచుగా లినరాదు. నెలకు ఒకసారి లేదా రెండు నెలలకి మూడుసార్లు తినాలి. వీటిని ఎక్కువగా తింటే విరేచనాలవుతాయి. అవిసెపూలు చేదుగా ఉంటాయి. పువ్వుల కషాయాన్ని 21 రోజులు త్రాగిన, లేదా ఆకురసం 10-20మి.తేనెతో కలిపి తీసుకుని రేచీకటి తగ్గుతుంది. అలాగే కొందరికి అవిసె లేతకాయలు, పూవుల కూరతింటే విరేచనాలవుతాయి. అయితే కాయలు, పూలు బలాన్ని, ఆకలిని కల్గిస్తాయి. అవిసాకుని అదే పనిగా తినరాదు. అవిసాకులోని చేదు తగ్గడానికి, విరుగుడుగా వెల్లుల్ని, కొబ్బరి జతచేయడం అన్ని విధాలా మంచిది. దీన్ని వేపుడుగా, పులుసుగా వాడవచ్చు. అవిసాకుని మద్యం త్రాగేవారు, చేపలు పడనివారు గుండె, కిడ్నీ జబ్బులున్నవారు, మందులు వాడేవారు, స్టీరాయిడ్స్, ఆంటి బయాటిక్స్ వాడేవారు తీసుకోరాదు దీన్ని మానివేయడం మంచిది. అవిసాకుని పరగడుపున ఉదయం లేదా సాయంత్రం తీసుకోవాలి. దీన్ని త్రాగిన ఒక గంటవరకు ఏమి తీసుకోరాదు. అవిసాకుని ఎక్కువగా తిన్నా, లేదా తరుచుగా తిన్నప్పుడు వికారం, వాంతులు, డిజ్జీనెస్, ఎసిడిటీ, విరేచనాలు, కడుపుబ్బరం, నీరసం, చర్మం పొడిబారడం వంటి సైడ్‌ఎఫెక్ట్స్ వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి దీన్ని మితంగా తీసుకోవడం అన్ని విధాలా మంచిది. బరువు తగ్గాలనుకునేవారు 1 స్పూన్ అవిసె గింజల్ని నాబెట్టిన నీటిని రోజుకి 1-2 సార్లు త్రాగడం మంచిది. అవిసెగింజల్ని పచ్చిగా లేదా ఉడికించి తినరాదు, ఇవి జీర్ణం కావు. వేయించి తినాలి. వేయించిన అవిసె గింజల్ని పొడిని కండె చక్కరతో కలిపి భోజనానికి గంటముందు రోజుకి రెండు పూటలా తినడం వల్ల మూత్రపిండ సమస్యలకి మంచిది. అవిసె గింజల్ని తీసుకున్నప్పుడు కడుపునొప్పి వసేనత ఉడికించి తినాలి. లేకపోతే అజీర్తి చేసునతంది. వీటిని నమిలి మెల్లగా తినాలి. ఇది ఉపవాసాల వల్ల వచ్చే నీరసానికి చాలా మంచిది. □

# ఫోను వదలాలంటే భయం..



సెలవు పెట్టమని ప్రశాంతిని తన ఫ్రెండ్స్ ఎప్పట్నుంచో పోరాడుతున్నారు. ఇంకెప్పటికీ నీతో మాట్లాడమనే స్థాయికి వచ్చేసరికి సర్లెమ్మని పెట్టింది. చక్కగా టూర్ ప్లాన్ చేసుకున్నారు. అంతా ఎంజాయ్ చేస్తున్నారు. పేరుకే ప్రశాంతి ఉంటుంది. ధ్యాస మాత్రం అస్తమానూ ఫోన్‌మీదే మెసేజ్‌లు, ఈమెయిల్స్ చెక్ చేసుకోవడం లేదంటే తన కాలీగికి ఫోన్ చేసి ఆఫీసులో పనంతా సజావుగా సాగు తోందా అని కనుక్కోవడం. విసిగిపోయిన స్నేహితులు కొద్దిసేపు ఫోన్ పక్కన పెట్టమంటారు. తనేమో కష్టమంటుంది. ఇల్లంతా బంధువులతో సందడిగా ఉంది. అంతా ఆటలు ఆడుతున్నారు. పాటలు, డ్యాన్స్‌లతో ఉత్సాహంగా ఉంది. కానీ హారిణి చూపు మాత్రం బెడ్రూమ్ వైపే బాత్రూమ్ అని ఓసారి, వాటర్, స్నాక్స్ తోచడం లేదు... ఇలా ఒక్కో కారణం చెప్పడం, నెమ్మదిగా గదిలోకి ఫోన్ చెక్ చేసుకోవడం. అమ్మ చూస్తుందేమో అని భయంతో మళ్లీ తిరిగి రావడం. 'ఫోన్ పిచ్చి' అని చాలాసార్లు అనేస్తాం కానీ... అది భయం. దాన్నే ఫోసో... ఫియర్ ఆఫ్ స్విచింగ్ ఆఫ్ఫ్ (ఎస్ఓఎస్టి) అంటారు నిపుణులు. ఇటీవల దీని బారిన పడు తున్నవారి సంఖ్య పెరుగుతోంది. ఆఫీసులో తన స్థానానికి ఏమైనా ఇబ్బంది అవుతుందేమో... ముఖ్యమైన విషయం మిస్ అవుతున్నామేమో.. స్నేహితులు, క్లయింట్ల నుంచి మెసేజ్‌లు వచ్చాయేమో. వాళ్ల జీవితాల్లో ముఖ్యమైన సంఘటనలు తెలుసుకోవడంలో వెనకబడతామేమో.... చెప్పుకొంటూపోతే దీనికి బోలెడు కారణాలు. అందుకే కాసేపు ఫోన్, కంప్యూటర్ వదలాలంటే భయపడిపోతారు. అందుకే పదే పదే మెసేజ్ లు, ఈమెయిల్స్, సోషల్ మీడియా చూస్తూ గడిపేస్తుంటారు. సిగ్నల్ లేకపోయినా, ఇంటర్నెట్ పనిచేయకపోయినా ప్రపంచమే మునిగిపోతోందా అన్నట్లు కంగారుపడిపోతారు. సెలవు తీసుకోండి కానీ... ఫోన్‌లో ఉండండి అన్న పైవాళ్ల సూచన ఇందుకు కారణమవొచ్చు. అయితే కెరియర్, స్నేహం, ముందు జాగ్రత్త... ఇలా ఎన్ని సమాధానాలు ఇచ్చినా దీర్ఘకాలంలో ఈ భయం సమస్యగా మారుతుందని తెలుసా! □

# తల్లిదండ్రుల సేవ

**ఆధ్యాత్మికం**

కంసుడి **చెరసాల** నుంచి దేవకీ వసుదేవులను విడిపించిన తరవాత బలరామకృష్ణులు వారికి పాదభివందనం చేసి, మేము ఇన్నాళ్లు మీ ప్రేమ, ఆప్యాయతలను పొందే అదృష్టం లేదు. ధర్మార్థకామ మోక్షాలంటే పురుషార్థాలను సాధించడానికి అవసరమైన ఈ దేహాన్ని కాదించినవారు మీరు. అలాంటి దుర్లభమైన మానవదేహాన్ని ఇచ్చిన మీ రుణం తీర్చుకోవడానికి నూరేళ్లయినా సరిపోవు అని కృతజ్ఞతలు చెప్పారు. శ్రీకృష్ణుడు రేపల్లెలో తనను పెంచి పెద్ద చేసిన నందుడు, యశోదలపైనా అపారమైన ప్రేమాభిమానాలను చాటుకొన్నాడు. వారిని వదిలి ఆస్తినకు పయనమైనప్పుడు యశోద, నందుడు ఏకధాటిగా రోదించారు. స్థితప్రజ్ఞతకు మారుపేరైన కృష్ణుడు సైతం ఆ పెంచిన ప్రేమకు, వారి పరివేదనకు కదిలిపోయాడు. అదే భావనను తన ఐదు ఉద్వుడితో పంచుకుంటూ ఉద్ధవా! నా కన్నయ్య భోజనం చేస్తేగానీ నేను పచ్చి చినీళ్లయినా ముట్టను అని మొండి పట్టుదలతో కూర్చొనే నా తల్లి యశోదమ్మను అలాగే భుజాలపై మోసిన నా తండ్రి నందుడిని మరవలేకపోతున్నాను అని మధనపడిపోయాడు. అవతార పురుషులు సైతం తల్లిదండ్రులకు మహోన్నతమైనవారు. కన్నవారిని బిస్తే ఆ భగవంతుణ్ణి ఆరాధించి నట్లేనని నిరూపించారు. శ్రవణుడు ఆదర్శం.. కన్నవారిని సేవించి కైవల్యాన్ని పొందిన శ్రవణుడి లాంటి పాత్రను ప్రపంచ ఆధ్యాత్మిక సారస్వతంలో ఎక్కడా దర్శించలేం. అంధులైన తల్లిదండ్రులను కావడిలో మోసుకొని అతడు తీర్థయాత్రలు చేయించాడు. తను జీవితంలో ఎలాంటి ఆసక్తికరమైన ఆధ్యాత్మిక సాధనలు చేయకున్నా, కేవలం ఈ 'ఒక్క సేవ అతడి జన్మను ధన్యం చేసింది. శ్రవణుడి అడుగుజాడల్లో నడుస్తూ కన్నవారిని కంటికిరెప్పలా కాపాడుకొంటున్న బిడ్డల గురించి సామాజిక మాధ్యమాల్లో తరచుగా చూస్తుంటాం. అలాంటి వారు ప్రతిఒక్కరికీ స్ఫూర్తిప్రదాతలు. మన పురాణకథల్లో సాక్షాత్తు వినాయకుడు తల్లిదండ్రులైన శివపార్వతులకు ప్రదక్షిణం చేసి, జన్మనిచ్చినవారిని సేవించుకోవడాన్ని మించిన తీర్థయాత్ర మరొకటి లేదని చెప్పకనే చెప్పాడు. □

# పచ్చళ్ళు ఎక్కువ రోజులు ఉండాలంటే..

నిల్వ పచ్చళ్లు ఎక్కువ రోజులు పాడవ్వకుండా ఉండాలంటే కొన్ని చిట్కాలు. ✦ ఇప్పుడు కూరగాయలతో, పండ్లతోనూ పచ్చళ్లు పెడుతున్నాం కదా.. కానీ ఏం ఉపయోగించాలి. మరకలు ఉన్నవి, బాగా పండిన వాటితో పచ్చడి పెడితే త్వరగా పాడైపోతుంది.



✦ పచ్చళ్లలో ఉప్పు, కారం, మసాలాలు సరైన మోతాదులో వేసుకోవాలి. ఉప్పు, జెన్ తక్కువైనా పచ్చడి తొందరగా పాడవుతుంది. అలానే మసాలాపొడి మిక్సీ పట్టా వెంటనే వేసేయకూడదు. కొద్దిసేపు మూతతీసి దానిలోని తేమ ఆరేదాకా ఉండనివ్వాలి. అప్పుడే పచ్చడి నిల్వ ఉంటుంది.

✦ పచ్చళ్లలో చాలారకాల నూనెలు వాడుతుంటాం. కదా.. కానీ ఆవాల నూనె వాడటం వల్ల రుచికి రుచే కాదు, ఎక్కువ నిల్వ కూడా ఉంటుంది. □

# మహిళల వరల్డ్ కప్.. భారత్, సౌతాఫ్రికా ఫైట్




## 2న తుది సమరం

**న్యూఢిల్లీ:** ఐసిసి ఉమెన్స్ వరల్డ్ కప్-2025 చివరి దశకు చేరుకుంది. మొత్తం 30 రోజుల పాటు ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లు, కొన్ని షాకింగ్ ఫలితాల తర్వాత ఫైనలిస్ట్‌లు ఎవరనేది తేలింది. నవంబర్ 2న నవీ ముంబైలో జరగనున్న ఫైనల్‌లో భారత్, సౌతాఫ్రికామధ్య టైటిల్‌కోసంతుది సమరం జరగనుంది. డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియాపై టీమిండియా చారిత్రక, ప్రపంచ రికార్డు విజయం సాధించడంతో ఈ ఫైనల్ ఖరారైంది. దీంతో 25 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత మహిళా క్రికెట్‌కు ఒక కొత్త ఛాంపియన్ లభించడం ఖాయమైంది. వరల్డ్ కప్ సెప్టెంబర్ 30న గౌహతిలో భారత్, శ్రీలంక మ్యాచ్‌తో ప్రారంభమైంది. అక్టోబర్ 30న డీవై పాటిల్ స్టేడియంలో టోర్నమెంట్ రెండో సెమీ ఫైనల్ జరిగింది. ఈమ్యాచ్‌లో ఆస్ట్రేలియా మొదట బ్యాటింగ్ చేసి 338 పరుగుల భారీ స్కోరు సాధించింది. అయితే జెమిమా రోడ్రిగ్జ్ రికార్డు సెంచరీ, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌అద్భుత ఇన్నింగ్స్ సహాయంతో టీమిండియా 5వికెట్ల తేడాతో ఈ మ్యాచ్ గెలిచి ఫైనల్‌లో స్థానం సంపాదించింది. అలాగే సౌతాఫ్రికా మొదటి సెమీఫైనల్‌లో ఇంగ్లాండ్‌ను ఓడించింది. ఇక టీమిండియా వరల్డ్ కప్ ఫైనల్‌కు చేరుకోవడం ఇది మూడోసారి. ఇంతకు ముందు 2017లో చివరిసారి ఫైనల్‌ఆడింది. అయితే మొట్ట మొదట 2005లో భారతజట్టు వరల్డ్ కప్ గెలుచుకునే అవకాశం దగ్గర వరకు వచ్చింది. గత రెండు ఫైనల్స్‌లోనూ భారత జట్టు ఓటమిని ఎదుర్కొంది. 2005లో ఆస్ట్రేలియా చేతిలో, 2017లో విజయం అంచున ఇంగ్లాండ్ చేతిలో ఓడిపోయింది. కాగా, సౌతాఫ్రికా తొలిసారిగా వరల్డ్‌కప్ ఫైనల్‌కు చేరుకుంది. అంతకుముందు, 2017, 2022లో రెండు సార్లు ఇంగ్లాండ్ చేతిలోఓడిపోయింది. కానీ ఈసారి లారా వోల్వార్ట్ కెప్టెన్సీలో ఆఫ్రికా జట్టు దూసుకొచ్చింది. మరోపక్క మహిళా క్రికెట్‌కు కొత్త ఛాంపియన్ లభించబోతోంది. సరిగ్గా 25 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత మహిళా వరల్డ్ కప్ ఫైనల్‌లో కొత్త ఛాంపియన్‌ను నిర్ణయించనున్నారు. ఇంతకు ముందు 2000లో ఇలా జరిగింది. అప్పుడు న్యూజిలాండ్ ఫైనల్‌లో ఆస్ట్రేలియాను ఓడించి తొలిసారిగా, ఏకైకసారి టైటిల్‌ను గెలుచుకుంది. అంతకు ముందు, ఆతర్వాత కూడా కేవలం ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మాత్రమే అన్ని టైటిళ్లను గెలుచుకున్నాయి. ఈ విధంగా ప్రపంచ క్రికెట్‌కు నాల్గవ ఛాంపియన్ జట్టు లభించనుంది.





### డబ్ల్యూటిఎ చెన్నై ఓపెన్-2025

## ముగిసిన భారత్ పోరు

### సహజ, శ్రీవల్లి ఔట్

**న్యూఢిల్లీ:** డబ్ల్యూటిఎ చెన్నై ఓపెన్-2025లో భారత యువ టెన్నిస్ స్టార్లు సహజ, శ్రీవల్లి నిష్క్రమణతో భారత సింగిల్స్ ప్రచారం ముగిసింది. యమలపల్లి సహజ మరియు భమిడిపాటి శ్రీవల్లి ఇద్దరూ ప్రిక్వార్టర్ ఫైనల్స్ రెండవ రౌండ్‌లో వరుస సెట్లలో ఓడిపోయారు. సహజను క్రొయేషియాకు చెందిన ప్రపంచ 78వ ర్యాంకర్ డోనా వెకిక్ 2-6, 2-6 తేడాతో ఓడించింది. అదే సమయంలో, శ్రీవల్లిని ఆస్ట్రేలియాకు చెందిన 7వ సీడ్ కింబర్లీ బిరెల్ 5-7, 6-7 చేతిలో చిత్తుగా ఓడిపోయింది. శ్రీవల్లి తొలి సెట్‌లో 1-5 వద్ద రెండు బ్రేక్‌లు డౌన్ తర్వాత అద్భుతమైన పునరాగమనం చేసి, బిర్రెల్‌పై వరుస బ్రేక్‌లు గెలుచుకోవడం ద్వారా స్కోరును 5-5తో సమం చేసింది. కానీ తర్వాత బిర్రెల్ 11వ గేమ్‌లో మరో బ్రేక్ సాధించి, తొలి సెట్‌ను 7-5తో ముగించింది. రెండవ సెట్‌లో ఇద్దరు ఆటగాళ్లకు చెరో నాలుగు బ్రేక్‌లు వచ్చాయి. దీని ఫలితంగా 6-6 సెట్ తో టై అయింది. విజేతను నిర్ణయించడానికి టైబ్రేక్ వచ్చింది. ఇందులో అనుభవజ్ఞురైన ఆస్ట్రేలియన్ శ్రీవల్లిని 6-2 తేడాతో ఓడించింది. దీంతో మూడేళ్లలో భారత్ యొక్క మొదటి ఇబ్ల్యూటిఎ ఈవెంట్ అయిన 2025 చెన్నై ఓపెన్ సింగిల్స్ విభాగంలో భారత్ యొక్క ప్రచారం కూడా ముగిసింది. మరోవైపు, సహజ మరో నిరాశను ఎదుర్కొంది. ఆమె జర్మనీకి చెందిన కరోలిన్ వెర్నర్‌తో కలిసి తన డబుల్స్ మ్యాచ్‌ను 6-3, 3-6, 7-10తో మూడు సెట్లలో ఓడిపోయింది.

### రెండో టీ20లో..

## టీమిండియా ఘోర ఓటమి

### ఆస్ట్రేలియా ఘనవిజయం



**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా పర్యటనలో టీ20 సిరీస్‌ను కూడా టీమ్ఇండియా ఓటమితో ఆరంభించింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా శుక్రవారం అడిలైడ్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో భారత్ నిర్దేశించిన 126 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఆసీస్ ఆరు వికెట్లు కోల్పోయి 13.2 ఓవర్లలోనే ఛేదించింది. స్వల్ప లక్ష్య ఛేదనను ఆసీస్ ఘనంగా ఆరంభించి 4 ఓవర్లకే 49 స్కోర్ చేయగా, ఐదో ఓవర్లో వరుణ్ ట్రావిస్ హెడ్‌ను పెవిలియన్ పంపాడు. ఆ తర్వాత మిచెల్ మార్ష్ జోరందుకున్నాడు. కుల్దీప్ వేసిన ఓవర్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 20 పరుగులు బాదాడు. అదే ఓవర్ ఆఖరి బంతికి క్యాచ్ ఔట్ అయ్యాడు. టిమ్ డేవిడ్ (1)ను కూడా వరుణ్ పెవిలియన్‌కు పంపాడు. ఆ తర్వాత జోష్ ఇంగ్లిష్‌ను (20 రన్స్) కుల్దీప్ ఔట్ చేశాడు. 13వ ఓవర్లో ఆసీస్ విజయానికి 5 పరుగులు అవసరం కాగా, తొలి 3 బంతులకు 3 పరుగులు వచ్చాయి. 4, 5 బంతులకు బుమ్రా వరుసగా 2 వికెట్లు పడగొట్టాడు. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్ 18.4 ఓవర్లలోనే 125 పరుగులకు ఆలౌట్ అయ్యింది. ఒకవైపు టపటపా వికెట్లు పడుతున్నా మరోవైపు ఓపెనర్ అభిషేక్ శర్మ (23 బంతుల్లో 68) బౌండరీలతో స్కోర్‌ను పెంచాడు. అతడితోపాటు హర్షిత్ రాణా (33 బంతుల్లో 35) రాణించాడు. 125 రన్స్‌లో ఈ ఇద్దరివే 103 ఉన్నాయి. మిగిలిన తొమ్మిది మంది సింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యారు. శుభ్‌మన్ గిల్ (5), సంజు శాంసన్ (2), సూర్యకుమార్ యాదవ్ (1), తిలక్ వర్మ (0), అక్షర్ పటేల్ (7), శివమ్ దూబె (4), కుల్దీప్ యాదవ్ (0), జస్ప్రీత్ బుమ్రా (0) ఎవరూ ఆకట్టుకోలేదు. ముగ్గురు బ్యాటర్లు పరుగుల ఖాతా తెరవకముందే డకౌట్ అయ్యారు. దీంతో 125 పరుగులకే భారత్ ఇన్నింగ్స్ ముగిసింది.




### హైలో ఓపెన్-2025లో

## కిరణ్ సంచలనం

### క్వార్టర్ ఫైనల్స్‌కు లక్ష్య, రక్షిత, ఆయుష్

**న్యూఢిల్లీ:** హైలో ఓపెన్-2025లో భారత క్రీడాకారుడు కిరణ్ జార్జ్ ప్రపంచ 13వ ర్యాంక్ పోపోవ్‌ని ఓడించి సంచలనంసృష్టించాడు. అలాగే లక్ష్యసేన్, రక్షిత, ఆయుష్ శెట్టి క్వార్టర్ ఫైనల్స్‌లోకి ప్రవేశించారు. హైలో ఓపెన్ సూపర్ 500 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో 25 యేళ్ల కిరణ్ జార్జ్ అద్భుతమైన పునరాగమనం చేసి పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్స్‌లో చోటు దక్కించుకున్నాడు. 69 నిమిషాల పాటు జరిగిన ఈ హోరాహోరీ పోరులో ప్రపంచ 38వ ర్యాంకర్ కిరణ్ 18-21, 21-18, 21-19 తేడాతో విజయం సాధించాడు. ఒడిశా ఓపెన్ (2022), ఇండోనేషియా మాస్టర్స్ (2023) లను కైవసం చేసుకుని రెండుసార్లు సూపర్ 100 విజేత అయిన కిరణ్ తదుపరి ఇండోనేషియాకు చెందిన జోనాటన్ క్రిస్టీ లేదా చైనీస్ తైపీకి చెందిన చి యు జెన్‌తో తలపడతాడు. ఇక లక్ష్యసేన్, రక్షిత రమేష్ కూడా అద్భుతమైన విజయాలతో క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు. 2021 ప్రపంచ ఛాంపియన్‌షిప్ కాంస్య పతక విజేత లక్ష్య, ఎస్. సుబ్రమణియన్‌ను 21-14, 21-11 తేడాతో ఓడించగా, రక్షిత 58 నిమిషాల ఆల్ ఇండియన్ పోటీలో 19-21, 21-8, 21-13 తేడాతో శ్రీయాన్షి వాలిశెట్టిని ఓడించింది. లక్ష్య తదుపరి మ్యాచ్‌లో ఫ్రాన్స్‌కు చెందిన నాల్గవ సీడ్ అలెక్స్ లానియర్‌తో తలపడనుండగా, రక్షిత డెన్మార్క్‌కు చెందిన లైన్ క్రిస్టోఫర్‌సెన్‌తో తలపడనుంది. అలాగే ఆయుష్ శెట్టి 21-11, 21-11 తేడాతో సింగపూర్‌కు చెందిన మాజీ ప్రపంచ ఛాంపియన్ లోహ్ కీన్ యూను ఓడించి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నాడు.

### పారిస్ ఓపెన్ ఎటిపి మాస్టర్స్-1000 సిరీస్


## భారత్ డబుల్స్ స్టార్ యూకీ ఓటమి



**న్యూఢిల్లీ:** పారిస్ ఓపెన్ ఎటిపి మాస్టర్స్-1000 సిరీస్ టోర్న మెంట్‌లో భారత్ డబుల్స్ టెన్నిస్ నంబర్ వన్ యూకీ బాంబ్రీ కథ ముగి సింది. పురుషుల డబుల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో యూకీ బాంబ్రీ (భారత్)- అడమ్ పావ్లాసెక్ (చెక్ రిపబ్లిక్) ద్వయం 4-6, 7-6 (7/5), 7-10తో సూపర్ టైబ్రేక్‌లో రెండో సీడ్ జూలి యన్ క్యాష్-లాయిడ్ గ్లాస్‌పూల్ (బ్రిటన్) జోడీ చేతిలో ఓడిపోయింది. 1 గంటా 42 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో యూకీ-పావ్లాసెక్ మూడు ఏస్‌లు సంధించి, మూడు డబుల్ ఫాల్ట్‌లు చేశారు. తొలి సర్వీస్‌లో 49 పాయింట్లకు గాను 36 పాయింట్లు, రెండో సర్వీస్‌లో 27 పాయింట్లకు గాను 14 పాయింట్లు సాధించారు. తమ సర్వీస్‌ను రెండు సార్లు కోల్పోయి, ప్రత్యర్థి సర్వీస్‌ను ఒకసారి బ్రేక్ చేశాడరు. ప్రిక్వార్టర్ ఫైనల్లో ఓడిన యూకీ-పావ్లాసెక్‌లకు 26,275 యూరోలు (రూ.26 లక్షల 94 వేలు) ప్రైజ్ మనీతో పాటు, 90 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

# మోస్తరు నష్టాల్లో ముగిసిన మార్కెట్లు

## వారాంతంలో సెన్సెక్స్, నిఫ్టీల్లో అనిశ్చితి




**ముంబయి, అక్టోబరు 31:** గ్లోబల్ అనిశ్చితులు, ట్రేడ్ వార్, ట్రంప్ సుంకాలు వంటి వాటితో దేశీయ స్టాక్ మార్కెట్లు వారాంతంలో ఒకమోస్తరు నష్టాలతో ముగిసాయి. శుక్రవారం బిఎస్ఇ సెన్సెక్స్ 237.17 పాయింట్లు క్షీణించి 83,938.71 పాయింట్ల వద్ద ట్రేడింగ్‌ముగిస్తే నిఫ్టీ 50 సూచీ 73.05 పాయింట్లు క్షీణించి 25,722.10 పాయింట్లవద్దట్రే డింగ్ నిలిపి వేసింది. బిఎస్ఇ మిడ్‌క్యాప్‌సూచీ 0.96శాతం పెరిగింది. స్మాల్‌క్యాప్ సూచీ కూడా .0.67శాతం మేర పెరిగినట్లు తేలింది. వివిధ సూచీల పరంగా ప్రైవేటు బ్యాంకుల్లో కోటక్ మహీంద్ర 3.79 శాతం క్షీణించింది. నికరలాభాలు తగ్గడమే ఇం దుకుకారణం. 3343.72 కోట్లనుంచి 3253 కోట్లకు పడిపోయింది. కోఫోర్జ్ 1.50 శాతంపెరిగింది. కంపెనీ లాభాలు మద్దతు పలికాయి. వరుణ్‌బేవరేజెస్ 1.89శాతం పెరిగి లాభాలు 18.5శాతం వృద్ధిని నమో దుచేసాయి. టాటాక్యాపిటల్ ఒకటిశాతం పెరిగింది. సూరాజ్ ఎస్టేట్ డెవలపర్స్ 5.49శాతం ర్యాలీ తీసాయి. నికరలాభాలు నాలుగు శాతం పెరిగి 33.1 కోట్లకు చేరింది. శ్రీసిమెంట్ 1.29శాతం క్షీణించింది. అదే దారిలో వేదాంత కూడా నడిచింది. 0.42శాతం షేరు విలువలు దిగజారాయి. ఇక గ్లోబల్ మార్కెట్లపర రంగా యూరోపియన్ సెంట్రల్ బ్యాంకు తన రెపోరేట్‌ను రెండుశాం గానే ఉంచింది. దక్షిణ కొరియా మూడో త్రైమాసిక జిడిపి గణాంకాలు 1.7శాతంపెరిగి అక్కడి మార్కెట్లకు ఊతం ఇచ్చాయి. జపాన్ సెంట్రల్ బ్యాంకు కూడా తన రెపోరేట్లను 0.5శాతంవద్దనే స్థిరంగా కొనసాగించింది. అమెరికా ఫెడ్ రిజర్వు బుధవారం బెంచ్ మార్కు ఫెడ్ రిజర్వురేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 3.75శాతానికి చేర్చిన సంగతి తెలిసిందే. ఇక డాలరుతో రూపాయి మారకం విలువలు 88.69వద్ద నిలిచింది. ఇక నిఫ్టీలో ప్రభుత్వరంగ బ్యాంకులసూచీ 1.56శాతం పెరిగింది. యూనియన్ బ్యాంకు 4.46శాతం, కెనరా బ్యాంకు 3.09శాతం, పంజాబ్‌నేషనల్ బ్యాంకు 2.33 శాతం చొప్పున పెరిగాయి. గడచిన ఏడాది కాలంగా నిఫ్టీ ప్రభుత్వ బ్యాంకుల సూచీ 22శాతం వరకూ పెరిగింది. అదే నిఫ్టీ 50సూచీ 6.27శాతంమాత్రమే పెరి గింది. ఇక నిఫ్టీలో మీడియా సూచీ 1.32శాతం, మెటల్‌సూచీ 1.09శాతం చొప్పున పెరిగాయి.

## రూ.10వేల కోట్లు సాయం చేయండి

**ముంబయి, అక్టోబరు 31:** అహ్మదాబాద్ ఎయి రిండియా విమాన ప్రమాదం తర్వాత ఎయి రిండియాకు అనేక షాకులు తగులుతు నష్టాలు చవిచూస్తోంది. వీటినుంచి బయటపడేందుకు రూ.10వేల కోట్లు ఆర్థిక సాయం అందించాలని టాటాసన్స్,సింగపూర్ ఎయిర్‌లైన్స్‌లను ఎయిరిండియా కోరినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఎయిరిండియాలో టాటాగ్రూప్‌నకు 74.9శాతం వాటా ఉంది. మిగిలిన వాటా సింగపూర్ ఎయిర్‌లైన్స్‌కే ఉంది. విమాన భద్రత, ఇంజినీరింగ్, నిర్వహణ వ్యవస్థలను సరిచేయడంతోపాటు సేవలను మెరుగు పరుచుకునేందుకు ఈనిధులు కావాలని అభ్య ర్థించినట్లు తెలుస్తోంది. అయితే ఈ ప్రతిపా దన చర్చలరూపంలోనే ఉంది.సింగపూర్ ఎయిర్‌లైన్స్ మాత్రం ఎయిరిండియా పునర్ వ్యవస్థీకరణకు టాటాగ్రూప్‌తో కలిసి పనిచే స్తామని ప్రకటించిందన్న వార్తలు వెలువడ్డాయి.

# ఫోర్డ్ ప్లాంట్‌లో 'పవర్‌ట్రైన్స్' ఉత్పత్తి

## రూ.3250 కోట్ల పెట్టుబడితో 2029కల్లా తయారీ షురూ




**చెన్నై, అక్టోబరు 31:**అమెరికా ఆటోమొబైల్‌కంపెనీ ఫోర్డ్ తన చెన్నై ప్లాంట్‌లో పవర్‌ట్రైన్స్ ఉత్పత్తికోసం రూ.3250 కోట్లు పెట్టుబడులు పెడుతున్నట్లు తేలింది. కంపెనీ ఇందుకోసం తన మరైమలైనగర్ ఫ్యాక్టరీని వినియోగిస్తోంది. నగరశివార్లలో ఉన్న ఎగుమతుల హబ్‌లో ఈ ప్లాంట్ ఉంది. 2.35 లక్షలయూనిట్లు సామర్థ్యంతో ఏర్పాటుచేస్తోంది. 2029 నుంచి ఉత్పత్తిని ప్రారంభించాలన్న లక్ష్యం నిర్దేశించుకుంది. తమిళనాడు ప్రభుత్వంతో కంపెనీ ప్రతినిధులు గత ఏడాది సెప్టెంబరులోనే ఒక అవగాహన ఒప్పందంపై సంతకాలుచేసారు. సీనియర్ కంపెనీ ఎగ్జిక్యూటివ్‌లు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్‌ను కలిసారు. ప్రస్తుత యంత్రసామగ్రిని ఎగుమతులకు వీలైన ఇంజిన్లను తయారీకి అనుగుణంగా మారుస్తుందని తెలుస్తోంది. తమిళనాడు ప్రభుత్వం తమకు అన్నివిధాలా సహకరిస్తోందని కంపెనీ ప్రతినిధులు వెల్లడించారు. తమ భవిష్యత్తు ఉత్పత్తులు మరింత వృద్ధిని సాధించేదిశగా తమిళనాడు ప్రభుత్వ సహకారం ఉందని వారు హర్షం ప్రకటించారు. చెన్నై ప్లాంట్‌లో తయారయ్యే ఇంజిన్లు ఎగుమతి మార్కెట్లకు నిర్దేశించినవేనని, దేశీయ అవసరాలకు సైతం ఉపయోగపడేవిధంగా ఉంటాయని కంపెనీ చెపుతోంది. ఈప్లాంట్ కార్యకలాపాలు ప్రారంభిస్తే చెన్నైలో ఆటోమొబైల్‌హబ్‌గా రూపొందే అవకాశం ఉందని, నిపుణులైన వర్కర్లు, ఇన్వెస్టర్లకు సానుకూల వాతావరణం ఉంటుందని అందువల్లనే తమిళనాడు పారిశ్రామిక హబ్‌గా మారేందుకు ఎంతో అవకాశం ఉందని పరిశ్రమల మంత్రి టిఆర్‌బి రాజా అన్నారు. చెన్నై పోర్టుకు 50 కిలోమీటర్ల దూరంలోను, ఎన్నూరు పోర్టుకు 74 కిలోమీటర్ల దూరంలో మరైమలైనగర్ ఫ్యాక్టరీ ఉంది. అందుకోసమే ఫోర్డ్ ఈ యూనిట్‌ను ఎంచుకుంది. అలాగే బెంగళూరుకు కూడా రోడ్డుమార్గంలో కూడా పోవచ్చు. ఫోర్ట్ కంపెనీ భారత్‌లో పదిలక్షలమందికిపైగా కస్టమర్లు ఉన్నారు. సర్వీస్, ఆఫ్టర్ మార్కెట్ పార్టులు, వారంటీ సపోర్టు వంటివి అందిస్తోంది. ఇపుడున్న పెట్టుబడితో 600మందికి ఉపాధి కల్పిస్తుందని, తమిళనాడు యూనిట్‌లో సుమారు 12 వేల మందిని నియమించుకున్నట్లు అంచనా.

### ఎసిసి నికరలాభం


## రూ. 119.26 కోట్లు

**చెన్నై, అక్టోబరు 31:** చెన్నై కేంద్రంగా పనిచేస్తున్న సిమెంట్ తయారీ కంపెనీ ఎసిసి తన రెండోత్రైమాసికంలో ఐదు రెట్లు నికరలాభం ఆర్జించింది. 1119.26 కోట్లు వచ్చిందని కంపెనీ స్టాక్ ఎక్చేంజిలకు నివేదిక ఇచ్చింది. కంపెనీ సమిష్టిగా నికరలాభం గత ఏడాది ఇదే త్రైమాసికంలో కేవలం 199.7 కోట్లుమాత్రమే రాగా ఈ ఏడాది ఐదురెట్లు అధికంగా లాభాలు ఆర్జించింది. రాబడులపరంగా చూస్తే గత ఏడాది 4542.23 కోట్లు వస్తే ఈ ఏడాది 5896.16కోట్లు ఆర్జించింది. ఇక ఈ త్రైమాసికంలో మొత్తం వ్యయాలు చూస్తే గత ఏడాదికంటే పెరిగాయి. గత ఏడాది 4473.67 కోట్లు రూపాయలుకాగా ఈ ఏడాది రూ.5393.42 కోట్లుగా వెల్లడించారు. ఇక సిమెంట్ ఇతర అనుబంధ సేవలరంగంలో రాబడులు 5519.18 కోట్లువరకూ రాబట్టింది.

# జీఎస్టీ తొలగింపుతో పెరుగుతున్న ఆరోగ్యబీమా పాలసీలు

**ముంబయి, అక్టోబరు 31:** ఆరోగ్య బీమా పథకాలపై కేంద్ర ప్రభుత్వం ఇటీవల జీఎస్టీని తొలగించడంతో ప్రజల్లో హెల్త్ ఇన్సూరెన్స్ పట్ల ఆసక్తి గణనీయంగా పెరిగింది. ఫలితంగా, కొత్తగా ఆరోగ్య బీమా పాలసీలు తీసుకునే వారి సంఖ్య ఏకంగా 38 శాతం మేర వృద్ధి చెందినట్లు ప్రముఖ ఆన్‌లైన్ ఇన్సూరెన్స్‌సంస్థ పాలసీ బజార్ తన వెల్లడించింది. జీఎస్టీ ఎత్తివేత సామాన్యులకు ఊరటనివ్వడమే కాకుండా, బీమా ప్రాముఖ్యతను కూడా పెంచిందని తెలిపింది. పాలసీలు తీసుకునే వారి సంఖ్య పెరగడంతో పాటు, వారు ఎంచుకునే బీమా కవరేజీ మొత్తం కూడా భారీగా పెరిగింది. గతంలో సగటున రూ.13 లక్షల కవరేజీతో పాలసీలు తీసుకునేవారు, ఇప్పుడు దానిని రూ.18 లక్షలకు పెంచుకున్నారు. కొత్తగా బీమా తీసుకుంటున్న వారిలో దాదాపు 45 శాతం మంది రూ.15 లక్షల నుంచి రూ.25 లక్షల మధ్య కవరేజీ ఉన్న పాలసీలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. మరో 24 శాతం మంది రూ.10లేదా 15 లక్షల కవరేజీని, 18 శాతం మంది రూ.10 లక్షల లోపు కవరేజీని ఎంచుకుంటున్నారు. ఇప్పటికే ఆరోగ్య బీమా కలిగిన వారు కూడా జీఎస్టీ తొలగింపు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు.తమ పాత పాలసీలకు అదనపు సదుపాయాలను జోడించుకుంటూ కవరేజీని పెంచుకుంటున్నారు.

ముఖ్యంగా, 61ఏళ్లు పైబడిన వృద్ధుల్లో అధికకవరేజీ ఉన్న పాలసీలపై ఆసక్తి 11.5శాతం పెరిగింది. కేవలం నగరాల్లోనే కాకుం డా, చిన్నపట్టణాల్లోనూ ఆరోగ్య బీమాపై అవగాహన, ఆసక్తి పెరుగుతున్నాయని పాలసీ బజార్ నివేదిక తెలిపింది. దేశవ్యాప్తంగా ఆరోగ్య బీమాకు ఆదరణ పెరగడానికి కేంద్రం తీసుకున్న జీఎస్టీ మినహాయింపు నిర్ణయమే ప్రధాన కారణమని నివేదిక తేల్చిచెప్పింది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.